ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

*బుధవారము, ఫిబ్రవరి 22, 2006*

*12 వ శా. స. VI స. వాల్యూం -- I నంబరు --6*

శక సంవత్సరము – 1927, ఫాల్గుణం – 3

## WEDNESDAY, THE 22nd FEBRUARY, 2006

**12 L.A. VI S. VOL-- I No. - 6**

**3 - Phalgun , 1927 - S.E.**

#

*శాసనసభ సచివాలయము*

*పబ్లిక్ గార్డెన్స్*

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా.(శ్రీమతి) కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి. నరేంద్ర కుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము : ఆరవరోజు )
**బుధవారము, ఫిబ్రవరి 22, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. ప్రకటన

   శాసనసభ్యులు శ్రీ  అసదుద్దీన్ ఒవైసీ మరియు శ్రీ అహ్మద్ పాషాల అరెస్ట్ మరియు విడుదల గురించి

2. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

3. నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
4. స్వల్పవ్యవధి ప్రశ్నలు
5. జీరో అవర్
6. ప్రకటన
7. ప్రభుత్వ బిల్లు

   **2006,** ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ, ఆంధ్రప్రదేశ్ (స్వదేశీ మద్యం, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ)   ఆంధ్రప్రదేశ్  మద్య నిషేధ చట్టముల (సవరణ) బిల్లు

   (ప్రతిపాదించబడినది)

8. జీరో అవర్ (కొనసాగింపు)
9. అధికార తీర్మానము

   తెలుగును ప్రాచీన భాషగా గుర్తించుట గురించి

10. **2006-07** సం.పు  ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ (మొదటిరోజు)

&&&

MR. SPEAKER : I have an announcement.

## ప్రకటన

## శాసనసభ్యులు శ్రీ  అసదుద్దీన్ ఒవైసీ మరియు శ్రీ అహ్మద్ పాషాల అరెస్ట్ మరియు విడుదల గురించి

" I am to announce to the House that Sri Akbaruddin Owaisi, MLA and Sri Ahmed Pasha Quadri, MLA, who were arrested on the afternoon of 19.02.2006 and remanded to judicial custody in Cherlapally in Crime No.27/2006 under Sections 147, 148, 295, 427, 109, 114 r/w 149 I.P.C. and Section 3 and 4 of P.D.P.P. Act and Section 7(1)(a) of Criminal Law Amendment Act 1932 of Hussainialam Police Station were released on personal bond on the afternoon of 20.02.2006."

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

Adjournment Motions have been received.

1. Adjournment Motion given notice of by Sri Nara Chandrababu Naidu Garu and others regarding the need to adopt a Resolution requesting the Central Government to declare Telugu, which is having ancient history and spoken by large number of people in various States as the classical language is disallowed.
2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding the need to take steps for integrated development through common nodal agency by mobilising funds for S.C. component in tribal sub-plan in each department is disallowed.
3. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding non-filling up of vacant posts in all departments of the Government, resulting in unrest among the unemployed youth is disallowed.
4. The Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding filling up of all village tanks for irrigation and drinking water purposes by Kakatiya Canal and making permanent arrangements for the same through flood flow canal of S.R.S.P. is disallowed.

ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్ సబ్జక్ట్ పైన గవర్నమెంట్ అఫీషియల్ రిజల్యూషన్ మూవ్ చేస్తున్నది.  అట్లాగే విజయరామారావు గారు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్‌కు సంబంధించి బడ్జెట్ డిస్కషన్‌లో మాట్లాడవచ్చు and the same thing  for Kishan Reddy Garu. We will go to the Question Hour.

శ్రీ జి.కిషన్ రెడ్డి  (హిమాయత్‌నగర్): సర్, ఇది నిరుద్యోగ సమస్యకు సంబంధించిన ఇష్యూ.

*( తెలుగుదేశం, టి.ఆర్.ఎస్., బి.జె.పి. సభ్యులు తమ ఎడ్జర్నమెంట్ మోషన్స్‌పై చర్చకు అనుమతించవలసిందిగా కోరుతూ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు )*

MR. SPEAKER : Already Official Resolution has been received. ఎడ్జర్నమెంట్ మోషన్ ఏమైతే ఇచ్చారో, అదే సబ్జక్ట్ పైన రిజల్యూషన్ మూవ్ చేస్తామని the Government has taken a decision. I have also received. We will take it up.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అఫిషియల్ రిజల్యూషన్ మూవ్ చేస్తున్నారు. వారు రిజల్యూషన్‌ను ఎప్పుడు మూవ్ చేయబోతున్నారో, ఆ విషయం మీకు చెబుతాను. Kindly cooperate.

( తిరిగి అంతరాయం )

వారు రిజల్యూషన్ మూవ్ చేస్తానని చెప్పాం . అందులో టెక్నికల్ ఇబ్బందులేమీ లేవు, బేదాభిప్రాయమేమీ లేదు. ఆల్‌రెడీ గవర్నమెంట్ నుంచి I have got a letter seeking permission. We will move it. I will inform you.

( తిరిగి అంతరాయం )

On the Official Resolution, you can definitely speak. ఇందులో వేరే అభిప్రాయం లేదు, తప్పనిసరిగా టేకప్ చేద్దాము.

శ్రీ పి.కేశవ్ (హిమాయత్‌నగర్) ః సర్, సమస్యను సానుకూలంగా చర్చించుకోవడానికి మీరు సమయం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ ః మీరు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు, అంతకు ముందే గవర్నమెంట్ నుంచి లెటర్ వచ్చింది. Kindly cooperate. Immediately after the Question Hour, we will take it up.

( తిరిగి అంతరాయం )

ఇందులో ఇబ్బందేమీ లేదు, అన్ని పార్టీల వారి అభిప్రాయాలనూ లెక్కలోకి తీసుకుంటాము, kindly cooperate with the Chair. After the Question Hour, I will look into it. I will finish the Question Hour and take it up. Immediately after the Question Hour, we will take it up.

( అంతరాయం )

ఇందులో యాంబిగ్యువిటీ ఏ మీ లేదు, రిజల్యూషన్ మూవ్ అయిన తరువాత, at the time of Resolution, you can talk. Kindly understand. After Question Hour, we will take it up.

( అంతరాయం )

మీరు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు, ప్రభుత్వం ఆల్‌రెడీ, they have sent a letter to me seeking permission to move the Resolution. రిజల్యూషన్ మూవ్ చేసేటపుడు అందులో మార్పులూ, చేర్పులూ ఏమైనా అవసరమైతే మీరు అప్పుడు అడగవచ్చు. ఇంకేమి కావాలి ? దయచేసి సహకరించండి.

( అంతరాయం )

శ్రీ పి.కేశవ్ : సర్, దయచేసి తెలుగు భాషను చిన్న చూపు చూడకండి

మిస్టర్ స్పీకర్ : తెలుగు భాషపైన అఫిషియల్ రిజల్యూషన్ మూవ్ చేసే విషయం పైన మీరందరూ దయచేసి సహకరించండని అంటున్నాను. అందులో మీ అభిప్రాయాలు కాని, ఇంకా ఏమైనా జత పరచడాలు కాని వున్నట్లయితే, రిజల్యూషన్ మూవ్ చేసిన తరువాత మీ అభిప్రాయాలను వ్యక్తం చేయండి. నేను మళ్లీ మళ్లీ అదే క్లారిటీతో చెబుతున్నాను. It will be taken up. Please take your seats.

( తిరిగి అంతరాయం )

చంద్రబాబు నాయుడు గారూ, you have to kindly bear in mind. మీరు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు, నేను చదివాను. ప్రభుత్వం కూడా అఫిషియల్ రిజల్యూషన్‌ను మూవ్ చేసేందుకు ఒక లెటర్ ఇచ్చింది. ఎడ్జర్నమెంట్ మోషన్ డిజలౌ చేసిన తరువాత అదే మేటర్ అఫిషియల్ రిజల్యూషన్‌లో వస్తుంది. There is no dispute on that. After Question Hour, Official Resolution will be moved. On the Official Resolution, yes, you can speak. Please cooperate. There is no second opinion on this. The Whole House is unanimous.

శ్రీ పి.కేశవ్ : సర్, మేము ఎందుకు ఇట్లా పట్టుబడుతున్నామో తెలుసుకోవలసిన అవసరం వుంది.

ఉ.8.40

శ్రీ కె. కళా వెంకట్రావు (ఉణుకూరు): అధ్యక్షా, అధ్యక్షా,......

మిస్టర్ స్పీకర్: కళా వెంకట్రావుగారూ, మీరు సీనియర్ మెంబర్ ఇందులో వేరే ఒపినియన్ లేదు. ఎప్పుడయితే రెజల్యూషన్ మూవ్ చేయబడిందో అప్పుడు మీ పాయింట్ ఆఫ్ వ్యూ ఎక్స్‌ప్రెస్ చేయడానికి అవకాశం ఉంటుంది. అది ఏ రూపంలో వచ్చినా, దాని మీద ఎక్స్‌ప్రెస్ చేయవచ్చు. ప్రభుత్వం అఫీషియల్ రెజల్యూషన్ మూవ్ చేసిన తరువాత మీకు మాట్లాడడానికి అవకాశం వస్తుంది.

శ్రీ కె. రోశయ్య: వివాదం లేని విషయం మీద మనం వివాదం పెట్టుకోవలసిన అవసరం లేదు. అందరి అభిప్రాయం ఒకటే. తమకు ప్రభుత్వం దగ్గర నుండి ఉత్తర్వు వచ్చింది. మేము రెజల్యూషన్ మూవ్ చేయడానికి తయారుగా ఉన్నామని సత్యనారాయణరావుగారి అధ్యక్షతన టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు అయిందని

తమరికి తెలుసు. వారు కూడా తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించడం కోసం బయట, లోపల ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో అభిప్రాయ బేధం లేదు. వారు తక్కువ ప్రయత్నం చేస్తున్నారని ఎక్కడా తక్కువ చేసి చెప్పింది లేదు. ప్రభుత్వం నుండి ఒక నోటీస్ వచ్చిన తరువాత, మాకు సమయం ఇవ్వండి, మూవ్ చేస్తామని అడిగిన తరువాత అదే విషయం మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ వేస్తే సాధ్యం కాదని, ఏది ముందు వచ్చిందో అనేది నిర్ణయం చేయాలి. మనందరం పదే పదే నేర్చుకున్నదీ, అంగీకరించిన సత్యం. ఆ విషయంలో అడ్జర్న్‌మెంట్ మోషన్ వేస్తే దానిని స్పీకర్‌గారు అనుమతించడం, లేదా అనేది వారికి పూర్తి అధికారం ఉంటుంది. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజ్ అలౌ చేశారు. రెజల్యూషన్‌ని మూవ్ చేయడానికి కారణం చెప్పారు. ప్రభుత్వం వైపు నుండి నేను మాట్లాడినా, వారు చేస్తున్న కృషి కూడా అభినందిస్తున్నాను. వారు గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు. గత 9 సంవత్సరాలు ఆ ప్రయత్నం చేయకపోయినా, ఇప్పుడు చాలా బాగా ప్రయత్నం చేస్తున్నారు. ఆ విధంగా చెప్పడానికి హెజిటేషన్ లేదు. దయచేసి సమయం వృధా చేయకుండా ఆ తీర్మానాన్ని త్వరగా చేద్దాము. మిగిలిన బిజినెస్ అజెండా ప్రకారంగా నడిపించే ప్రయత్నం చేద్దాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం ): ఇప్పుడు ఈసమస్య మీద రాజకీయాలకు అతీతంగా మాట్లాడాలి. నేను రాజకీయం చేయడం లేదు. రోశయ్యగారు మాటల్లోనే దీనిని కాంట్రావర్సీ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది చాలా దురదృష్టకరం. ఈ రాష్ట్రాన్ని ఎన్నెన్ని సంవత్సరాలు ఎవరెవరు పరిపాలించారో అన్నీ ఉన్నాయి. ఎవరెవరు ఈ భాషను ప్రోత్సహించారనేది మాట్లాడడం లేదు. ఇటీవల తమిళం ప్రాచీన భాషగా గుర్తించడం జరిగింది. తెలుగును ఆ విధంగా గుర్తించకపోవడం మన రాష్ట్రం, తెలుగువారందరూ ఆందోళన చేయడం జరుగుతోంది. నిన్న పార్లమెంట్‌లో అంబికాసోనిగారు మాట్లాడుతూ తెలుగు భాషను ఆ విధంగా గుర్తించే పరిస్థితి లేదన్నారు. ఆ విధంగా వారు చెప్పడం జరిగింది. మేమంతా ఎందుకు రిక్వెస్ట్ చేస్తున్నామంటే, ఇది ఒక పార్టీకో, వ్యక్తికో సంబంధించింది కాదు. తెలుగువారందరికి సంబంధించిన విషయం.

ఇక్కడ రాజకీయాల్లోకి పోవద్దు. మనం పోరాడేవి చాలా ఉన్నాయి. కాబట్టి మనం ఈ విషయంలో ఐక్యమత్యంగా ఉన్నామనే మెసేజ్ పోవాలి. ఇది కేంద్ర ప్రభుత్వం వెంటనే ఒప్పుకుంటుందని అనడానికి లేదు. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్కస్ చేయడం, తీర్మానం అనేది కాకుండా మనందరం సంఘటితంగా పోయి కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావాలి. ఈ రోజు, ఇప్పుడే చర్చించండి. ఆ విధంగా అనుమతిని ఇవ్వండి. భాషను కాపాడుకోవలసిన అవసరం ఉంది. కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ః ఇందులో వేరే వేరే అభిప్రాయబేధాలు లేవు. వారు అఫీషియల్ రెజల్యూషన్‌ని మూవ్‌చేయడానికి, వీరు బలపరచడానికి సిద్ధంగా ఉన్నారు. దానికి కావాలంటే ఇంకా మార్పులు చేయడానికి సూచనలు ఇవ్వాలన్నా కూడా ఇవ్వవచ్చు. దానికిగాను క్వశ్చన్ అవర్ తరువాత సమయం కేటాయిస్తాను. అందరి తరఫున ఈ విషయం చెబుతున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## హైదరాబాదులో హార్డ్‌వేర్ పార్కు స్థాపన

ప్రశ్న నెంః41 (4652)

సర్వశ్రీ నాదెండ్ల మనోహర్ (తెనాలి), బి. వేదవ్యాస్ (మల్లేశ్వరం), డి. శ్రీధర్ బాబు (మంథని), ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు), ఆర్. సూర్య ప్రకాశరావు (రాజమండ్రి)– గౌ.న భూగర్బ గనుల మరియు సమాచార సాంకేతిక పరిజ్ఞానం మరియు కమ్యూనికేషన్ల శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. ప్రభుత్వం హైదరాబాదులో హార్డ్‌వేర్ పార్క్ స్థాపన చేసే యోచన వాస్తవమా?

ఆ. అయినచో, దానిపై తీసుకున్న మార్గదర్శకాలు ఏవి? మరియు

ఇ. అది ఎప్పటిలోగా పూర్తిగును?

**సమాచార సాంకేతిక పరిజ్ఞానం మరియు కమ్యూనికేషన్ల శాఖామంత్రి (శ్రీమతి బి. సబితా ఇంద్రారెడ్డి )ః**

అ. అవునండి

ఆ. హార్డ్‌వేర్ కంపెనీల అభ్య ర్థన మేరకు భూమలను ఏపిఐఐసి మార్గదర్శక సూత్రాలను అనుసరించి కేటాయించడం జరుగుతుంది.

ఇ. హార్డ్‌వేర్ కంపెనీలు వారి స్వంత భవనములు నిర్మించవలసి ఉంటుంది మరియు భూముల కేటాయింపు నిరంతరం సాగే పద్ధతి కావున పూర్తి చేయు సమయం నిర్ధారింప బడలేదు.

శ్రీ నాదెండ్ల మనోహర్ః ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి అంటే, కేవలం సాఫ్ట్‌వేర్ కాదు. హార్డ్‌వేర్‌కి చాలా ముఖ్యమైన రోల్ ఉందని గుర్తించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి, మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎంతో కాలం నుండి హార్డ్‌వేర్ పార్క్‌ని ఎస్టాబ్లిష్ చేస్తున్నామని వింటూనే ఉన్నాము. ఈ మధ్యనే ఫ్యాబ్ సిటి రావడం మనందరికి ఎంతో గర్వంగా ఉంది. దీనిని గౌరవంగా ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని హర్షించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమైన విషయం తమ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదేమంటే, షుమారు మూడు మిలియన్ డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌లో వస్తుంది. దీనికిగాను ఏ విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేస్తున్నాము. మన రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఇన్స్‌టిట్యూట్స్ ఉన్నాయి.

హార్డ్‌వేర్ ఇన్‌స్టిట్యూట్స్ కోసం రాష్ట్రం ప్రభుత్వం ఏమైనా శ్రద్ధ వహించి ఫెసిలిటీస్ క్రియేట్ చేస్తున్నదా? 1960లో బి.హెచ్.ఇ.ఎల్., ఇ.సి.ఐ.ఎల్ ఇండస్ట్రీస్ వచ్చినప్పుడు యాక్సిలరీ యూనిట్స్ వచ్చాయి. అటువంటి పాజిబిలిటి ఈ హార్డ్‌వేర్ పార్క్ వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యని గుర్తించి సాఫ్ట్ వేర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ ఉన్నాయి కాబట్టి, ఆ విధంగానే హార్డ్‌వేర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌ని పెడితే బాగుంటుంది. మన రాష్ట్ర యువతకు తప్పకుండా మంచి ఉపాధి అవకాశాలు ఈ విధంగా కల్పిస్తారని ఆశిస్తున్నాను. ఇటువంటి హార్డ్‌వేర్ పార్క్‌లు అన్ని ప్రాంతాలలో రాయలసీమ, ఆంధ్రలలో నిర్మించడానికి ఏమైనా ప్రయత్నాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందాఅని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. సూర్యప్రకాశ రావుః అధ్యక్షా, గౌరవ మంత్రిగారిని ఈ స్థలాలు కేటాయించే విషయంలో అడగదలచాను. విలువైన స్థలాలను పొందిన తరువాత ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ లేకుంటే ఆ స్థలాలు అలాగే ఉండిపోయే పరిస్థితి ఉంది. తప్పకుండా ఎప్పటిలో పూర్తి చేస్తారో చెప్పమనండి. ఒక స్పష్టమైన సమయాన్ని నిర్ధారించకపోవడం వల్ల విలువైన స్థలాలు ఈ హార్డ్‌వేర్ పార్క్‌కి సంబంధించిన వారి చేతుల్లోకి పోతాయి. కాబట్టి టైమ్ బౌండ్ ఫిక్స్ చేస్తే బాగుంటుందని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, సాఫ్ట్‌వేర్‌తోబాటు హార్డ్‌వేర్‌ని ఎంకరేజ్ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం హార్డ్‌వేర్ ఇండస్ట్రీ ప్రాధాన్యతను గుర్తించి ఐ.సి.టి., సెక్టార్‌ని ముందుకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఉంది. హార్డ్‌వేర్ రంగాన్ని ప్రోత్సహించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉంది. అందుకు సంబంధించి 2005-2010 ఐ.సి.టి. పాలసిని జి.ఓ.యం.యస్. నెంః11, తేదిః21.3.2005న విడుదల చేయడం జరిగింది. హార్డ్‌వేర్ ఉత్పత్తుల ప్రాధాన్యతను గుర్తించి ఈ ప్రభుత్వం ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి దృష్టి సారించింది. 1000 ఎకరాలలో హార్డ్‌వేర్ పార్క్ హైదరాబాదులో ఏర్పాటుచేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ఇందులో భాగంగా, నానో టెక్నాలజి, బ్రాడ్‌నెట్ ఇంటర్‌నెట్, రోబోటిక్ రంగాలలో ప్రోత్సాహకాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. హార్డ్‌వేర్ పార్క్ ప్రక్కన నానోటెక్నాలజి పార్క్‌ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సెమి కండక్టర్ ఉత్పత్తి రంగాలకు, ఇందుకు అనుబంధమైన అణు పరిశోధనా అభివృద్ధి రంగాల్లో ప్రైవేట్ భాగస్వామ్యులను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. రాజీవ్ గాంధి అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రక్కన హార్డ్‌వేర్ పార్క్‌ని ఏర్పాటు చేయాలని భావించి ఇప్పటికి ఇక్కడ ఎస్.ఇ.జెడ్., ను ప్రతిపాదించడం జరిగింది. ఇందులో దాదాపు 300 ఎకారాలలో హార్డ్‌వేర్ మ్యానుఫాక్చరింగ్ క్లస్టర్‌ని ఏర్పాటు చేయాలని యోచన చేస్తోంది. ప్రధానంగా ఈ మధ్య మన రాష్ట్రానికి ఫ్యాబ్ సిటి రావడం నిజంగా మన రాష్ట్ర ప్రజలందరూ గర్వించదగ్గ విషయం. దక్షిణ ఆసియా మొత్తం మీద ఈ ఫ్యాబ్ సిటి మన రాష్ట్రానికి రావడం మన అందరి అదృష్టం. మన రాష్ట్రంతోబాటు తమిళనాడు, కర్ణాటక పోటీ పడినా గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రత్యేక చొరవ వల్ల దీనిని మనం ఏర్పాటు చేసుకోగలుగుతున్నాము. దీని కోసం ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేసినా డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు మౌలిక సదుపాయాల కల్పనలో, శాంతిభద్రతల విషయంలో చాలా చర్యలు తీసుకోవడం వల్ల ఇది సాధ్యమయిందని తెలియచేస్తున్నాను. పెట్టుబడులను

ఆకర్షించడంలో  గౌరవ ముఖ్యమంత్రిగారు అనుసరిస్తున్న విధానాలు, పెట్టుబడిదార్లలో కల్పిస్తున్న విశ్వాసం పట్ల ఇది సాధ్యమయిందని తెలియచేస్తున్నాను.
ఉ.8.50

ఈ ప్రాజెక్టు సాధించడానికి తమ వంతు సహకారం అందించిన ప్రధాని మన్మోహన్ సింగ్ గార్కి, యు.పి.ఎ. ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గార్కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.  ఈ ఫ్యాబ్ సిటీ మన రాష్ట్రానికి రావడం వల్ల  హార్డ్‌వేర్ రంగంలో ప్రపంచంలో అగ్రగామిగా ఉన్న చైనా, సింగపూర్ మరియు కొరియా వంటి దేశాలో సమానమైన అభివృద్ధిని మనం సాధించగల్గుతాము.  'మెకన్సే' నివేదిక ప్రకారం 2009వ సంవత్సరం నాటికి  ఐ.టి. హార్డ్‌వేర్ మరియు ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీస్‌లో భారతదేశం 47 మిలియన్ డాలర్స్ అంటే రెండు లక్షల 20వేల9వందల కోట్ల రూపాయలుఉండగా అందులో ఆంధ్ర ప్రదేశ్‌లో 12 బిలియన్ డాలర్లు అంటే 56వేల400కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని నివేదికలు తెలియజేయడం జరిగింది.  ఫ్యాబ్ సిటి వల్ల ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.  దాదాపు 1200 ఎకరాల భూమిని ప్రతిపాదించి అలాట్‌మెంట్ చేయడం జరిగింది.  రెండు దశల్లో దీనిని డెవలప్ చేస్తామని వారు చెప్పారు. మొదటి దశలో రెండు సంవత్సరాలు, రెండవ దశ 2009-10వ సంవత్సరాల్లో  పూర్తి చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది.  మొదటి దశను రూ.4500 కోట్ల పెట్టుబడితో పూర్తి చేస్తామని, రెండవ దశను దాదాపు 2 బిలియన్ డాలర్స్ అంటే రూ.9వేల కోట్లతో చేస్తామని చెప్పడం జరిగింది.  ఈ ప్రాజెక్టుల వల్ల 5వేల మందికి డైరెక్టు ఎంప్లాయిమెంట్, లక్షన్నర మందికి ఇన్‌డైరెక్ట్ ఎంప్లాయిమెంట్ లభిస్తుంది.  దీని ద్వారా 200 అనుబంధ పరిశ్రమలు రావడానికి కూడా అవకాశం ఉంది.  దీంట్లో 80శాతం పాలిటెక్నిక్ మరియు ఐ.ఐ.టి. ఇంజనీరింగ్ విద్యార్థులకు అవకాశం ఉంది. గౌరవ సభ్యులు శ్రీ సూర్య ప్రకాశరావు గారు చెప్పినట్లు, ఏదైనా కంపెనీకి ల్యాండ్ అలాట్‌మెంట్ చేసినప్పుడు టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టి పూర్తి చేయాలని చెప్పడం జరుగుతుందని చెప్పారు.  హార్డ్‌వేర్ డెవలప్‌మెంట్ చేయాలన్న ఆలోచనతో ఇన్ని కరాలు, ఇంత కాలం లోపు డెవలప్ చేయాలని కాకుండా,  పరిస్థితులను బట్టి ల్యాండ్ అలాట్‌మెంట్ చేసి టైమ్ బౌండ్ ఫిక్స్  చేయడం జరుగుతోంది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) :- అధ్యక్షా,  మంత్రి గారు ఈ ఫ్యాబ్‌సిటీ రావడం లో మా కృషి ఉందన్న విషయాన్ని మర్చేపోయారు. అంతర్జాతీయ విమానాశ్రయం పనులు జరుగుతున్నాయంటే, ఆ రోజు మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భూమిని సేకరించి అన్ని అంశాలను ఫైనలైజ్ చేసినందువల్లే అది అక్కడ రావడం జరిగింది.  సాఫ్ట్‌వేర్ రంగంలో మేము  హైదరాబాద్ కి మంచి గుర్తింపు తెచ్చాము.  కాబట్టే అందరూ హైదరాబాద్  వైపు చూస్తున్నారు.  దీనికి కావాల్సిన టెక్నికల్ మ్యాన్‌పవర్ మన రాష్ట్రంలో ఉన్నదని అన్ని టెక్నికల్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.  అది ప్రభుత్వం గుర్తుంచుకోవాలి.  ఫ్యాబ్ సిటి కోసం 1200 ఎకరాలు కేటాయించినట్లు చెప్పరు. ఎస్.సి.జడ్..లో వెయ్యి ఎకరాల్లో 300 ఎకరాల లోపు హార్డ్‌వేర్ పార్కులు ఏర్పాటు చేస్తామని మంత్రిగారు చెప్పారు.  మొత్తం ఎన్ని  హార్డ్‌వేర్ కంపెనీలవారు ల్యాండ్ కావాలని  అడిగారు.  ల్యాండ్ కేటాయింపుకు గాను అనుసరిస్తున్నవిధానం ఏమిటి?   ఈ కంపెనీలకు మీరు ఏమైనా రాయితీలు ఇస్తున్నారా?

మంత్రి గారు సమాధానం చెపుతూ, కంప్లీషన్ టైమ్ ఇంతవరకు అనుకోలేదని చెప్పారు. ఒక ప్రాజెక్టు పెట్టలని అనుకొన్నప్పుడు భూమి కావాలని వస్తారు. భూమి అలాట్‌మెంట్ చేస్తున్నప్పుడు ప్రాజెక్టులు క్లియర్ చేస్తారా. తీసుకొన్న తరువాత సకాలంలో వారు పూర్తి చేయలేకపోతేఎట్లా.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, 'ఫ్యాబ్‌సిటీ' రెండు దశల్లో పూర్తి చేసామని అన్నారు. వారికి టైమ్ బౌన్డ్ ప్రోగ్రామ్ పెట్టడం జరిగింది. మొత్తం హార్డ్‌వేర్ పార్కు పూర్తి చేయాలంటే టైమ్ బౌన్డ్ ఉండదు. ఎవరెవరికి అవకాశం ఉంటే వారికి అలాట్‌మెంట్ చేయడం జరుగుతుంది. ప్రత్యేకంగా ఫ్యాబ్‌సిటీ రెండు దశల్లో కంప్లీట్ చేసామని అన్నారు. టైమ్ బౌన్డ్ పెట్టుడం జరిగింది. మొదటి దశ రెండు సంవత్సరాల్లోనూ, రెండవ దశ 2009-10వ సంవత్సరంలో కంప్లీట్ చేస్తామని చెప్పడం జరిగింది. 18 సంస్థలకు 475 ఎకరాల వరకు అలాట్‌మెంట్ చేయడం జరిగింది. దీంట్లోనే మూడు వందల ఎకరాలు ఎస్.సి.జడ్. ప్రతిపాదన కూడా పంపించాము. ఫ్యాబ్ సిటీకి సంబంధించి 1200 ఎకరాలు ఇది వేరు. అది వేరని తెలియజేస్తున్నాను.

శ్రీ నాదెండ్ల మనోహర్ :- అధ్యక్షా, మిత్రులు నరేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ, ఫ్యాబ్ సిటీ వారి వల్లే వచ్చిందని అన్నారు. 2002వ సంవత్సరంలొ జాయింట్ వెంచర్ కోసం 5000 ఎకరాలు హార్డ్‌వేర్‌కి కేటాయించామని అన్నారు. ఎల్ అండ్ టి మరియు జూమ్ డెవలపర్ కంపెనీలు మాత్రమే ముందుకు వచ్చాయి. ఆ పరిస్థితి ఎందుకు ఏర్పడిందని వార్ని అడుగుతున్నాను. మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తీసుకొంటున్న చొరవ వల్ల ఫ్యాబ్ సిటీ, సెమ్ ఇండియా మన రాష్ట్రానికి రావడం జరిగింది. ఈ ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని తెలియజేస్తున్నాను. మా వల్లే (తెలుగుదేశం) హార్డువేర్ పార్కు వచ్చిందని వారంట్లే ఎట్లా. ఆ రోజుల్లో వారు భూమి కేటాయించారు. కానీ ఇంట్రస్ట్ చూపించలేదు.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, అభివృద్ధి జరిగితే, ఈ రెండు సంవత్సరాల్లొ వీరు సాధించింది కాదు, మేము (తెలుగుదేశం) చేసిన పనులవల్లే జరిగిందని వారు చెప్పుకొంటున్నారు. రాష్ట్రంలో ఆత్మ హత్యలు జరిగాయని మేమంటే వారు ఒప్పుకోవడం లేదు. ఈ ప్రభుత్వం ఘనతే అంటున్నారు. ఫ్యాబ్ సిటీ రావడానికి ముఖ్యమంత్రి గారు ఎంతటి చొరవ తీసుకొన్నారో రాష్ట్ర ప్రజానీకానికి అంతా తెలుసు. కేవలం ఇక్కడ కూర్చొన్నాము, మా (తెలుగుదేశం) ముఖాలను చూసే వస్తున్నారని వారు అనుకోవడం సమంజసం కాదు. ఆ విధంగా ముఖాలను చూసి రారు. ప్రయత్నం చేస్తేనే వస్తుంది. మన గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేశారు. కాబట్టే అది రావడం జరిగింది. హార్డ్‌వేర్ పార్కు అనౌన్స్ చేసి వదిలేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఈ సెక్టర్‌ని డెవలప్ చేయాలని గ్రహించి ముఖ్యమంత్రిగారు చొరవతీసుకొని ప్రత్యేకంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకొన్నారు. హార్డ్‌వేర్ సంస్థలన్ని ఆంధ్ర రాష్ట్రం వైపు చూస్తున్నాయని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- అనుమతులపై వారు చెప్పారు. నేను మీకు అవకాశం ఇచ్చాను. There is bound to be some controversy. You want development or not? Let us not get into those details. Everything cannot be converted like this. Even though your name is not listed I

have given you opportunity. You have to co-operate with the Chair. It is also the convention that you have to listen to the Chair. It is also the practice. It is already 9.00 A.M. If anything more is required I would have allowed you. But the question has been answered adequately. You have to limit your answer to the question. We cannot stretch for long. I have already made the point clear. When I made the issue very clear you have to understand. That is the practice. I am sorry.

ఉ.9.00

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ రోజు ఫ్యాబ్‌సిటి రావడం మనందరికి ఆనందం . దీనివల్ల ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయి. హైద్రాబాదు డెవలప్‌మెంటుకు ఇంకా ఎక్కువ అవకాశాలు ఉంటాయి. ప్రభుత్వం జవాబు చెప్పేటప్పుడు ఒకసారి చూస్తే సోనియాగాంధీగారిని పొగిడారు, ప్రధాన మంత్రిగారిని పొగిడారు నాకు ఏమి అభ్యంతంరం లేదు. ఆరోజు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని ఏ విధంగా ఎగతాళి చేశారో అవి అన్ని చూశారు. ఆ రోజు ఎక్కడికి పోయినా సోనియాగాంధీగారు వచ్చినా ప్రస్తుత ముఖ్యమంత్రిగారు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలిజీవల్ల ఏమి లాభం వస్తుంది. ఇది కూడు పెడుతుందా? తిండి పెడుతుందా అని ఎగతాళి చేయడం జరిగింది. నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఆత్మహత్యలకు దీనికి లింక్ పెడుతున్నారు. ఆ రోజు ఆత్మహత్యలు జరిగాయో ఏమి చేశారో, దానిని మీరు ఎంక్వైరీ చేయించారు. నాకు ఏమి అభ్యంతరం లేదు. ఈ రోజు ఎన్ని ఆత్మహత్యలు జరిగాయో మీరు బాధ్యత తీసుకొంటే ఆ రోజు ఆత్మహత్యలకు మేము బాధ్యత తీసుకుంటాము. దానికి వెనక్కు పోవడం లేదు. ఈ రోజు ఫ్యాబ్‌సిటి రావడానికి ఏమేమి కారణాలు, ఎందుకు బెంగుళూరు కాని చెన్నై కాని రాలేదు. హైద్రాబాదుకు ఎందుకు వచ్చింది. ఏ కారణాలవల్ల ఫ్యాబ్‌సిటి వచ్చింది? ఏ ఏ కన్సిడరేషన్‌లో వచ్చింది ఇవి చెప్పగల్గితే బాగుంటుంది. ఫ్యాబ్‌సిటి రావడానికి ప్రధానమైన కారణాలు ఏమిటి? ఏమేమి కారణాలు ఉన్నాయి బెంగుళూరు కంటే చెన్నై కంటే మనకు మెరుగైన అవకాశాలు ఉన్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నదా? ఆ కారణాలు చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎం .అబ్దుల్‌గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, తెలుగు దేశం క్లయిమ్ చేసినా కాంగ్రేస్ పార్టీ క్లయిమ్ చేసినా, సాఫ్టువేర్ రంగం కాని హార్డువేర్ రంగం కాని డెవలప్‌మెంటు చేసేటప్పుడు ఎక్స్‌పీరియన్సు ఏమిటి ఎంప్లాయిమెంటు పెరగాల్సినంత పెంరగడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా అనుభవం ఏమిటి? మనకు జాబ్‌లెస్ గ్రోత్ పెరుగుతుంది. మీరు ఫ్యాబ్‌సిటీ తెచ్చినా ఇంకోటి తెచ్చినా అన్‌ఎంప్లాయిమెంటు పెరుగుతుంది. ప్రభుత్వానికి మా రిక్వెస్టు ఏమంటే హైద్రాబాదులో చదరపు గజం కొన్ని లక్షల రూపాయలకు చేరుకున్నది. అటువైపు మహబూబ్‌నగర్, కర్నూలు, నల్గొండ ఈ వైపు ఉన్నాయి. ప్రభుత్వం కృషి చేసి ఎంప్లాయిమెంటు పొటాన్షియాలిటీస్ పెంచడానికి యాన్సిలరీ ఇండస్ట్రీస్ అయినా సరౌండింగ్ జిల్లాలో పెట్టేటటువంటి ఆలోచన ప్రభుత్వానికి వున్నదా? హైద్రాబాదు సిటి కాన్‌సెంట్రేషన్ అనేది భూమి ధరలు అందనంత పెరిగిపోయాయి, ఇతర జిల్లాలో చూడండి, ఎంప్లాయిమెంటు పెరుగుతుంది.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, గౌరవనీయులు ప్రతిపక్షనాయకులు చంద్రబాబునాయుడుగారి క్వొశ్చన్‌కు ఆన్సర్ చేసే అవకాశం కల్గినందుకు థ్యాక్స్ సర్. రాష్ట్రంలో మెరుగైన శాంతిభద్రతలు, మౌలిక సదుపాయలు కల్పించడంలో ముఖ్యమంత్రిగారు విశ్వాసం కల్పించడం ఒకటి. అయితే పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రిగారు అమసరిస్తున్న విధానం ఈ ప్రభుత్వం పెట్టుబడిదారులల్ో కనిపిస్తున్న విశ్వాసం వల్ల ఫ్యాబ్‌సిటి రాగల్గిందని ముందు చెప్పడం జరిగింది. ఇండస్ట్రీస్ ఎట్రాక్టు చేయాలంటే వాళ్లకి అనుకూలమైన పాలసీ విధానం ఇది అంతా అనుసరించడం వల్ల ఇది సాధ్యమైనది మీద్వారా గౌరవ ప్రతిపక్షనాయుకులకు తెలియచేస్తున్నాను. ఇంతవరకు హైద్రాబాదు సరౌండింగ్స్‌లో ఈ ప్రభుత్వం ఇక్కడే దృష్టి సారించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా చొరవ తీసుకొని టు టైప్ సిటిస్‌లో ఐ.టి. డెవలప్‌మెంటు ఆలోచనతో ఆ విధంగా జిల్లా హెడ్ క్వార్టర్సులో ఐ.టి. డెవలప్ చేయడానికి విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి, వరంగల్, కాకినాడు ఈ విధంగా ల్యాండ్ ఐడింటిఫై చేసి అక్కడ చర్యలు తీసుకోవడం కూడా జరుగుతుంది. జిల్లా కలక్టర్సు కూడా మేము చెప్పడం జరిగింది. ఎక్కడైనా ల్యాండ్ వుంటే అదే విధంగా ఐ.టి. డెవలప్‌మెంటుకు స్కోప్ వుంటే మాకు ఇన్‌ఫర్మేషన్ ఇస్తే తప్పకుండా దృష్టి సారిస్తుందని కూడా చెప్పడం జరిగింది. ప్రత్యేకంగా ఫ్యాబ్‌సిటి ఉన్నది లోకల్ పీపుల్ నిజంగానే ఇక్కడి స్టూడెంట్సు యూజ్ చేసుకోవాలని ఆలోచనతోనే జహర్ కాలేజి సెంటర్సులో కూడా సాఫ్టువేర్ మరియు హార్డ్‌వేర్‌లో ట్రై నింగ్ ఇస్తున్నాము. ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో వచ్చే విద్యా సంవత్సరంలో హార్డ్‌వేర్ ట్రైనింగ్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

## సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలకు నిధుల కొరత

ప్రశ్న నెం .42(4390 )

సర్వశ్రీ ఎల్.రాజారావు (పాడేరు), సున్నం రాజయ్య (భద్రాచలం) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) గిరిజనుల సమగ్రాభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడిన ఐటిడిఎలకు నిధులు లేనందువల్ల గిరిజన ప్రాంతాభివృద్ధి కుంటు పడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోదలచిన చర్యల వివరాలు ఏమిటి?

**సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమం శాఖ మంత్రి ( శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్)ః**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎల్.రాజారావు: అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు మంత్రిగారు ఇచ్చినటువంటి జవాబు స్పష్టతలేదు. సమాధానం వారు ప్రక్కదోవ పట్టించే విధంగా ఉన్నది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 10 ఐటిడిఎల పరిధిలో ఉన్న

లక్షలాధి మంది గిరిజనుల అభివృద్ధికి సంబంధించి ఐటిడిఎలలో నిధుల కొరతవల్ల సామాన్య ప్రజలు విద్యార్థులు, వసతి గృహాలలో దినసరి కూలీలుగా పనిచేస్తున్న వర్కర్సు ఆకలి కేకలు వేస్తున్నారు. రహదారుల సదుపాయాలు లేవు, స్కాలర్షిప్ మొదలగు సమస్యలు చాలా వున్నాయి. కాని మంత్రిగారు ఇచ్చిన జవాబు సమస్య ఉత్పన్నం కాదు అని జవాబు ఇచ్చారు. నేను కొన్ని ప్రశ్నలు మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. పాడేరు ఐటిడిఎ పరిధిలో కమ్యునిటి హెల్త్వర్కర్సుకి 10 నెలలుగా గౌరవ వేతనం ఎందుకు చెల్లించలేదు. వసతి గృహాల్లో పనిచేస్తున్న క్యాజువల్ వర్కర్సు వారి దినసరి కూలి వేతనం నేటివరకు ఎందుకు చెల్లించలేదు. విద్యార్థుల స్కాలర్షిప్ మంజూరు ఎందుకు జాప్యం జరుగుతుంది, వసతి గృహాల్లో వార్డెన్లకు డైట్ బిల్సు ఎందుకు చెల్లించడం లేదు. 2005-06 కొత్త చెక్ డ్యామ్లు తగ్గించడం, పాత చెక్ డ్యామ్లు మరమత్తులు ఎందుకు ఇంతవరకు చేయలేకపోయారు. గిరిజనులు రోగాలకు ఉపయోగపడుతున్న వంటి అంబులెన్సులు మరమత్తులకు గురైనపుడు వాటిని మరమత్తులు ఎందుకు చేయలేకపోతున్నారు. వీటి ఇందనం కొరకు నిధులు మంజూరు చేస్తున్నారా? లేదా? పిహెచ్సిలలో రోగులతో తోడుగా వుండే అటెండెంటుకు బోజన సదుపాయానికి ఐటిడిఎ నిధులు ఎందుకు మంజూరు చేయలేకపోతున్నది. రైతులకు కాని నిరుద్యోగ యువకులకు ఐటిడిఎ రుణ సదుపాయం ఎందుకు కల్పించలేకపోతున్నది. 50 వేల రూపాయల విలువగల రోడ్డు రిపేర్సు కాని భవనాలు మరమత్తులకు కాని చెక్డ్యామ్ మరమత్తులకు కనీసం త్రా గునీటి అవసరాలు తీర్చడానికి లక్ష రూపాయలు నిధులు కేటాయించలేని పరిస్థితిలలో ఐటిడిఎ ఎందుకు ఉన్నది. ఐటిడిఎలో నిధులు లేవని ప్రాజెక్టు ఆఫీసర్ అంటున్నారు. 1000 రూపాయలు ఆర్థిక సహాయం కావాలన్నా నిధులు లేవని చెబుతున్నారు. లోపం ప్రాజెక్టు ఆఫీసర్దా లేదా ప్రభుత్వానిదా? ఈ విషయాలు చెప్పాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, గిరిజనుల అభివృద్ధికి 1975లో ఐటిడిఎ ఏర్పాటు చేయబడినది. ఆప్పటి నుంచి ఇప్పటివరకు చూస్తే మారు మూల ప్రాంతాలలో గిరిజన ప్రాంతాలలో కొండరెడ్డి ప్రాంతాలలో ఎటువంటి అభివృద్ధి చెందలేదని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.9.10

అధ్యక్షా, గతంలో గిరిజన ప్రాంతాలలో గిరిజన విద్యార్థులుగాని లేక ఇతర గిరిజనులుగాని జబ్బునపడితే అంబులెన్స్లో తీసుకువచ్చి హైదరాబాద్లోని ఉస్మానియా, నిమ్స్లలో మెడికల్ ఎయిడ్ అందించటానికి అవకాశం ఉండేది. ఇప్పుడు కనీసం వైద్య ఖర్చులు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. అనేకమంది గిరిజనులు మూఢనమ్మకాల ఫలితంగా జబ్బునపడి చనిపోయే పరిస్థితి ఉన్నది. భద్రాచలంనుండి నిమ్స్కు రావాలంటే గతంలో అంబులెన్స్ సౌకర్యం ఉండేది. తద్వారా మెడికల్ ఎయిడ్ అందేది. రెండు, మూడు సంవత్సరాలనుండి అంబులెన్స్ సౌకర్యం లేదు. దీనిని తిరిగి పునరుద్ధరిస్తారా? మరొక విషయం ఏమంటే మారుమూల గిరిజన ప్రాంతాలకు ఎర్రబస్సు కూడా నడవని పరిస్థితి ఇంకా ఉన్నది. స్వాతంత్ర్యంవచ్చి 50 సంవత్సరాలు దాటిపోయినా గిరిజన గ్రామాలకు ఎర్రబస్సు కూడా ఇంకా నడవటంలేదు. మా నియోజకవర్గంలోని గూడూరు, కనుసులూరు, అదేవిధంగా భద్రాచలం ఐ.టి.డి.ఎ.కు 10 నుండి 5 కిలోమీటర్ల దూరంలో ఉండేటువంటి

గిరిజన గ్రామాలైన కంటేపల్లి, గోళ్లగట్ట, పుష్కరపల్లి, అచ్యుతాపురం, బొమ్మనపల్లి, వెంకటాపురం, సీతారామపురంవంటి గిరిజన గ్రామాలకు ఇంతవరకు రోడ్డు సౌకర్యం కూడా లేదు. అధికారులు, ప్రభుత్వం చేతులు ఎత్తేసింది. ఈనాడు హాస్పటల్స్ పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నది. గిరిజన ప్రాంతమైన వెంకటాపురం తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో హాస్పటల్ ఉన్నది. అది శిథిలావస్థకు చేరి కుప్పకూలిపోయే పరిస్థితిలో ఉన్నది. నిధులు లేనందున మరమ్మత్తులు చేయించనందున కూనవరం హాస్పటల్ భవనం కూడా కూలిపోయే పరిస్థితిలో ఉన్నది. ఆరోగ్య కార్యకర్తలు భద్రాచలం ఐ.టి.డి.ఎ. పరిధిలో పనిచేస్తున్నారు. 8 నెలలనుండి ఒక్క రూపాయి కూడా వారికి ఇవ్వలేదు. డెయిలీ వేజ్ వర్కర్స్, కంటింజెంట్ వర్కర్స్‌గా హాస్పటల్స్‌లో పనిచేస్తున్న సుమారు 800 మంది గిరిజన యువతీ యువకులకు 8 నెలలనుండి ఈనాటివరకు జీతాలు ఇవ్వలేదు. దినసరి వేతనం ప్రకారం వారికి వచ్చేది రూ.500 లేక రూ.1000 మాత్రమే. గిరిజన ప్రాంతాలకు ప్రత్యేకమైన ప్యాకేజ్, ప్రత్యేకమైన నిధులు ఇస్తున్నారా, లేదా? 1975లో ఐ.టి.డి.ఎ.లు ఏర్పాటుచేసినప్పుడు రాష్ట్రంలో 60 లక్షలమంది జనాభా ఉన్నారు. ఏ జిల్లాకు చూసినా, ఏ ప్రాంతానికి చూసినా రహదార్లు, కరెంట్, విద్య, వైద్య సౌకర్యాలు లేవు. ఆయా సౌకర్యాలు కల్పించటానికి నిధులు ఇస్తారా, లేదా? రానురాను గిరిజనులకు కేటాయించే బడ్జెట్‌లో కోత విధిస్తున్నారు తప్ప నిధులు పెంచటంలేదు. దయచేసి ప్రతి ఐ.టి.డి.ఎ.కు సంవత్సరానికి రూ.200 కోట్లకు తక్కువకాని బడ్జెట్ కేటాయించాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, ఐ.టి.డి.ఎ.లకు నిధులు ఇవ్వటంలేదు, అక్కడ హాస్టల్ పిల్లలకు సరిగా భోజనం పెట్టటంలేదు, వర్కర్స్‌కు జీతాలు ఇవ్వటంలేదు, కమ్యూనిటి హెల్త్ వర్కర్స్‌కు జీతాలు ఇవ్వటంలేదు అనే చాలా విషయాలు రాజారావుగారు, చెప్పారు. ఇది వాస్తవం కాదు, వాస్తవ విరుద్ధం, సత్యదూరం. డీటెయిల్డ్‌గా చెబుతాను. రాష్ట్రం మొత్తంలో 504 ఆశ్రమ పాఠశాలలు ఉంటే 460 ఆశ్రమపాఠశాలలు ఐ.టి.డి.ఎ. ఏరియాస్‌లోనే పనిచేస్తున్నాయి. హాస్టల్స్ 506 ఉంటే 239 హాస్టల్స్ ఐ.టి.డి.ఎ. ఉన్న ఏరియాలోనే ఉన్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన విద్యార్థులు మొత్తం 2,28,184 మంది ఉండగా అందులో 1,75,275 మంది ఐ.టి.డి.ఎ. ఏరియా వారే ఉన్నారు. రాష్ట్రం మొత్తంలో గురుకుల పాఠశాలలు 74 ఉండగా అందులో 61 ఐ.టి.డి.ఎ. ఏరియాల్లోనే ఉన్నాయి. గురుకుల జూనియర్ కాలేజెస్ 46 కాగా అందులో 41 ఐ.టి.డి.ఎ. ఏరియాల్లోనే ఉన్నాయి. మిని గురుకులాలు 41 ఉండగా అందులో 25 ఐ.టి.డి.ఎ. ఏరియాల్లోనే ఉన్నాయి. మొత్తం చదువుతున్నటువంటి విద్యార్థులు 4,80,006 మంది ఉండగా అందులో 4,00,287 మంది విద్యార్థులు ఐ.టి.డి.ఎ. ఏరియాల్లో చదువుతున్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ మొత్తం 59,242 మందికి ఇస్తుండగా అందులో 32,088 ఐ.టి.డి.ఎ. ఏరియాలోని వారికే ఇస్తున్నాము. బెస్ట్ విలేజ్ స్కూల్ స్కీమ్‌క్రింద చదువుతున్న విద్యార్థులు 5,922 మంది రాష్ట్రంలో ఉండగా అందులో 3,507 మంది ఐ.టి.డి.ఎ. ఏరియాల్లో ఉన్నారు. అదేవిధంగా ఎస్.సి.ఎ. క్రింద రూ.20 కోట్లు రాష్ట్రం మొత్తంలో ఇస్తూ ఉంటే అందులో రూ.11.52 కోట్లు ఐ.టి.డి.ఎ. ఏరియాల్లో ఇస్తున్నాము. గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.27 కోట్లు రాష్ట్రంలో ఇస్తూ ఉంటే అందులో రూ.15.75 కోట్లు ఐ.టి.డి.ఎ. ఏరియాల్లో ఇస్తున్నాము. కాఫీ తోటల పెంపకానికి ప్రత్యేకంగా రూ.183 లక్షలు ఐ.టి.డి.ఎ. ఏరియాల్లో ఇస్తున్నాము. చెంచుల అభివృద్ధి కోసం రూ.130 లక్షలు ఇస్తున్నాము. అదేవిధంగా ఆర్టికల్ 275 క్రింద రూ.35 కోట్లు టోటల్ ఐ.టి.డి.ఎ. ఏరియాల్లో ఇచ్చాము.

మొత్తం రాష్ట్రంలో పి.ఎస్.పి. క్రింద రూ.18.45 కోట్లు ఇస్తూండగా అందులో రూ.11.65 కోట్లు ఐ.టి.డి.ఎ. ఏరియాల్లో ఇస్తున్నాము. ఆశ్రమ పాఠశాలలకు రూ.760 లక్షలు ఇస్తున్నాము. ఇది మొత్తం ఐ.టి.డి.ఎ. ఏరియాల్లో ఇస్తున్నాము. ఆశ్రమ స్కూల్స్ నిర్మాణానికి రూ.7.60 కోట్లు ఐ.టి.డి.ఎ. ఏరియాల్లో ఇస్తున్నాము. అదేవిధంగా తారు రోడ్లుకు కూడా ఇస్తున్నాము. నాబార్డ్ క్రింద త్రాగునీటి కోసం మన రాష్ట్రంలో ఇచ్చే డబ్బంతా, సుమారు రూ.17.96 కోట్లు ఐ.టి.డి.ఎ. ఏరియాల్లో ఇస్తున్నాము. నాబార్డ్ రోడ్లక్రింద రూ.40,44,90,000 ఐ.టి.డి.ఎ. ఏరియాల్లో ఇస్తున్నాము. ఈవిధంగా టోటల్‌గా ఐ.టి.డి.ఎ. ఏరియాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించి అక్కడ అభివృద్ధిచేస్తున్నాము. రాజారావుగారు మాట్లాడుతూ కమ్యూనిటి హెల్త్ వర్కర్స్‌కు జీతాలు ఇవ్వటంలేదని అన్నారు. అక్టోబర్ వరకు ఇచ్చాము. మిగతాది ఇప్పుడు ఇస్తున్నాము. తొందరలో వారికి జీతాలు చెల్లిస్తాము. అంబులెన్స్‌ల మరమ్మత్తు కోసం నిధులు ఎప్పటికప్పుడు ఇస్తున్నాము. గౌరవసభ్యులకు ఏమైనా సమస్యలు ఉంటే చెబితే పరిష్కరిస్తాము. కంటింజెంట్ వర్క్స్ ఒక్కొక్క పద్దుక్రింద ఎంత ఖర్చయినదీ ఇమ్మంటే వేరే ఫామ్‌లో వస్తే తప్పనిసరిగా జవాబు చెబుతాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, మన ప్రక్క రాష్ట్రాలనుండి …………..

మిస్టర్ స్పీకర్: రాజయ్యగారు, ఒక్క నిమిషం. మీరు చాలా వివరంగా ప్రశ్నలు అడిగారు. మంత్రిగారు సమాధానం చెప్పారు. స్పెసిఫిక్‌గా ఏదైనా ఇన్సిడెంట్ ఉంటే ఫలానాచోట ఈవిధంగా రాలేదని స్పెసిఫిక్‌గా అడిగితే I will elicit reply from the government. జనరలైజ్ చేయవద్దు, ఇది చర్చ కాదు.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, సూటిగా నాలుగు ప్రశ్నలు అడుగుతాను. మంత్రిగారు మొత్తం సభను తప్పుదోవ పట్టించే పద్ధతిలో మాట్లాడుతున్నారు. గిరిజనులు సభ్య సమాజానికి దూరంగా ఉండేవారు. ఈనాడు అక్కడ ఉన్నటువంటి సామాజిక కార్యకర్తలు డాక్టర్‌కన్నా, నర్సులకన్నా, ఎ.ఎన్.ఎమ్.లకన్నా ఎక్కువగా 24 గంటలూ అరవచాకిరీ చేస్తున్నారు. 8 నెలలనుండి ఈనాటివరకు వారికి ఒక్క రూపాయి జీతం కూడా ఇవ్వలేదు. అటువంటివారు ఒక్క భద్రాచలం ఏరియాలోనే సుమారు 800 మందివరకు ఉన్నారు. 15, 20 సంవత్సరాలనుండి అరవచాకిరీ చేస్తున్నా వారికి సక్రమంగా జీతాలు ఇవ్వటంలేదు. అదేవిధంగా హాస్పటల్స్ పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నది. నా నియోజకవర్గంలో ఏడుగురాళ్లపల్లి అనే గ్రామం ఉన్నది. అది పూర్తిగా ట్రైబల్ ఏరియా. అక్కడ ఉన్న హాస్పటల్‌లో అంబులెన్స్ తీసివేశారు. పి.ఓ.గారికి, ఇతర అధికారులకు చెప్పాను. అయినప్పటికీ ఇంతవరకు అంబులెన్స్ ఇవ్వలేదు. అంబులెన్స్ ఇస్తారా, లేదా? మహారాష్ట్రలో నోడల్ ఏజన్సీద్వారా 15% ట్రైబల్స్‌కొరకు ఎలొకేట్ చేస్తున్నారు. అదేవిధంగా ఇక్కడ కూడా 15% ట్రైబల్ ఏరియాస్‌కు కేటాయించి ఇరిగేషన్ వసతి, రోడ్లు కల్పిస్తారా?

ఉ.9.20

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌కు 2005 అక్టోబర్ వరకు జీతాలిచ్చాము. మిగతా జీతాలు ఇప్పుడు రిలీజ్ చేస్తున్నాము. త్వరలోనే వారికి జీతాలిస్తాము. అలాగే డెయిలీ

వేజ్ వర్కర్స్ కొరకు కోటిన్నర రూపాయలు విడుదల చేశాము. అదే విధంగా రాజయ్య గారు అంబులెన్స్ గురించి చెప్పారు. దాని గురించి తప్పకుండా తెలుసుకొంటాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ సమస్యంతా ఎందుకొస్తుందంటే...... ఇప్పుడు గిరిజనులపైన మాట్లాడుతున్నాము. గిరిజనులు పేద వారు. వారు అడవుల్లో వుండేవారు. వారు చాలా ఇబ్బందుల్లో వున్నారు. అయితే మంత్రి గారు వారి జనాభా మేరకు బాగా ఖర్చు పెడుతున్నామని మాట్లాడుతున్నారు. చాలా డీటెయిల్స్ చెబుతున్నారు. అయితే అందరికీ అనుమానాలున్నాయి. మీరు ఏదో ఒక ఐ టి డి ఎ ప్రాజెక్ట్ సెలెక్ట్ చేయండి. మేమంతా రావడానికి సిద్ధంగా వున్నాము. అక్కడ ఏ విధంగా పనులు జరుగుతున్నాయో మీరు కూడా చూడవచ్చు. అదేవిధంగా మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. ఇటీవలి కాలంలో కేంద్రంలో వుండే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ముఖ్యమంత్రి గారికి ఒక లేఖ రాసిన మాట వాస్తవమా? ఏదైతే ట్రైబల్ సబ్ ప్లాన్ వుందో దాని క్రింద 6.5 శాతం కాని, ఏడు శాతం కాని కంపల్సరీగా అన్ని బడ్జెట్ డిమాండ్స్ నుండి పెట్టి ఇంప్లిమెంట్ చేయాల్సిన అవసరముంది. మీరు ఇంప్లిమెంట్ చేయడం లేదని ప్రధాన మంత్రి కూడా ఒక లెటర్ రాశారు. రాసిన మాట వాస్తవమా? ఆ విధంగా రాసినట్లయితే మీరు ఎంతవరకు అమలు చేస్తున్నారు. అమలు చేయలేకపోయినట్లయితే మీకుండే రెస్ట్రెయింట్స్ ఏమిటి? కనీసం ఈ సంవత్సరం నుండైనా అమలు చేస్తారా చేయరా? చేయకపోతే కారణాలేమిటో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, గతంలో ఎస్ టి పాపులేషన్ ప్రకారం ఆరు శాతం బడ్జెట్ కేటాయించిన మాట వాస్తవం. అందుకోసమనే 2001 జనాభా లెక్కల ప్రకారం దానిని 6.6 శాతానికి పెంచడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికనుగుణంగానే నిధులు కేటాయిస్తున్నాము. ప్రతి డిపార్ట్‌మెంట్‌లోనూ ట్రైబల్ వెల్ఫేర్ కాని, లేకపోతే సోషల్ వెల్ఫేర్ కాని వారి పర్సెంటేజి ప్రకారం అబ్జర్వ్ చేస్తున్నారు. అది ఇప్పుడు అమలవుతున్నది. .........

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్)ః అధ్యక్షా, నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే మేము ఎవరినో కొందర్ని నిందించడానికి సిద్ధంగా లేము. గిరిజనులకు సంబంధించి అన్ని రంగాలలో సమగ్రాభివృద్ధి గురించి అడిగితే మంత్రిగారు అంకెలు చదివారు సర్. మేము వివరాలు అడిగితే ఆ వివరాలకు సంబంధించి అంకెలు సరిపోలేదనే కదా సార్ ఈ పంచాయతీ అంతా? గిరిజనుల సమగ్రాభివృద్ధికి సంబంధించి మీరిచ్చిన నిధులు, అంకెలు సరిపోలేదు. ఏదైనా అభివృద్ధి చెందని ప్రాంతానికి వెళ్దామా? వెళ్లి మనం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నిజాలు తెలుసుకోవడంలో తప్పు లేదు కదా? నిజాలు తెలుసుకుంటే ప్రభుత్వానికి ఆలోచనా వస్తుంది. గిరిజనులకు లాభం కలుగుతుంది. సమగ్రమైన అభివృద్ధి అంటే ఏమిటో వారి సలహాలు తీసుకోవడానికీ వీలుంటుంది. దాని వల్ల ప్రభుత్వానికి ఏమి ఇబ్బందిసార్ ? మంత్రి గారిని రమ్మనండి లేకపోతే ఒక కమిటీని వేయమనండి.

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్య గారూ, We have already Committees on the Welfare of SCs and STs. The Committees can visit and give a report. This is only a suggestion.

శ్రీ నోముల నర్సింహయ్యః సార్, తమరు చెప్పింది నేను కాదనడం లేదు. ఎస్ టి లకు సంబంధించిన కమిటీ వల్ల ఏదీ పూర్తిగా జరగడం లేదు. తమరు ఒకసారి మంత్రి గారిని ఆ రకంగా డైరెక్ట్ చేయండి. ఐ టి డి ఎ పరిధిలో వున్న వాటిలో అతి వెనుకబడి వున్న దానిని గుర్తించి దానికున్న ఇబ్బందులేమిటో చూడమనండి. అలా చూడడానికి ఏమిటి సార్ ఇబ్బంది? నోరు లేని గిరిజనులు సార్ వాళ్లు . మిగతా వర్గాల వారికి కొద్దోగొప్పో నోరుంది. వారికి సమాజం తెలియదు. నాగరికత తెలియదు. అడవుల్లోని చెట్లలోనూ , చెట్టు తొర్రల్లోనూ నివసించే వారు సార్. అందుకనే మంత్రి గారు దానిపై ఒక మాట చెప్పమనండి. బాగా వెనుకబడిన ఒక ఐ టి డి ఎ ప్రాంతాన్ని తీసుకొని సమగ్రమైన అభివృది కోసం ఆలోచన చేస్తే వారికి కూడా గవర్నమెంట్ యొక్క మూవ్‌మెంట్ తెలుస్తుంది సార్.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, ఇంతకుముందు తమరు సూచించినవిధంగా ట్రైబల్ వెల్ఫేర్, ఎస్‌సి వెల్ఫేర్ అండ్ బి సి వెల్ఫేర్‌కు సంబంధించి లెజిస్లేచర్‌కమిటీలున్నాయి. అందులో గౌరవ సభ్యులే చైర్మన్లు, సభ్యులుగా వున్నారు. వారుఏ ఐ టి డిఏకైనా, ఏ జిల్లాకైనా పోయి అక్కడ జరిగే అభివృద్ధి సమీక్షించి పరిస్థితులు తెలుసుకోవచ్చు. కాబట్టి ప్రత్యేకంగా మళ్లీ అక్కడికి వెళ్లి చూసే అవసరంలేదని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా ఏదైనా ప్రాబ్లం వుంటే రాసి ఇవ్వమనండి. దానిని ఎగ్జామిన్ చేసి సరిచేసే ప్రయత్నం చేస్తాము. కాని వారు అన్నీ జనరలైజ్ చేసి మాట్లాడితే ఏమి చెప్పగలను? 2003-04లో రు. 433 కోట్లున్న బడ్జెన్ మేము వచ్చిన తరువాత ఐ టి డి ఎ లకు కానివ్వండి, ట్రైబల్ వెల్ఫేర్‌కు కానివ్వండి రు. 200 కోట్లు అదనంగా పెట్టి సమగ్రమైన అభివృద్ధి చేయడం కోసం చర్యలు తీసుకొని ఈ 21 నెలల కాలంలో అభివృద్ధి చేస్తున్నాము. అంతే కాకుండాఇంకొక రు. 60 కోట్లతో రోడ్లు వేయడానికి నాబార్డుకు ప్రతిపాదనలు పంపిస్తున్నాము. వీటిని ఐటి డి ఎ మరియు ట్రైబల్ ఏరియాస్‌లో వేయడానికి ప్రతిపాదిస్తున్నాము. అదేవిధంగా ఐటి డి ఎ ఏరియాస్‌లో ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ కొరకు రు. 27 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాము. అదేవిధంగా ఐ టి డి ఎ లోనూ ఏజెన్సీ ప్రాంతాల్లోనూ ఇప్పటికే 90 మంది డాక్టర్ పోస్టులను నింపగా అందులో ఇప్పటికే 52 మంది పని చేస్తున్నారు. అదేవిధంగా ప్యారా మెడికల్ స్టాఫ్ కాని, స్టాఫ్ నర్సులు కాని, ఎ ఎన్ ఎమ్‌లు, ఫార్మాసిస్టు మొదలైన వివిధ పోస్టులను నింపడానికి చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగింది. అదేవిధంగా గతంలో 162 పి హెచ్ సి లుండగా మా ప్రభుత్వం వచ్చిన తరువాతకొత్తగా 82 కొత్త పి హెచ్ సిలు ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం 244 పి హెచ్‌సిలు పని చేస్తున్నాయి. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ విధంగా కార్యక్రమాలు చేస్తున్నాము. మేము ఎంత పని చేస్తున్నప్పటికీ గౌరవసభ్యులకు ఎక్కడ ఏ విధమైన ప్రాబ్లం వుందో దానిని మాకు రాసిస్తే దానిపై మేము తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మేము వివరంగా అన్ని విషయాలు చెప్పినప్పటికీ కూడా మంత్రి గారికి అవి ఎక్కినట్లు లేదు సార్? ఏ రాయి అయితేనేమి తల పగలగొట్టుకోవడానికి అనే పరిస్థితి వుంది గిరిజనుల విషయంలో. గిరిజన ప్రాంతాలలో విష జ్వరాలు ఆగడం లేదు. చావులు ఆగడం లేదు. అతిసారం ఆగడం లేదు. త్రాగడానికి నీరు లేదు. పోవడానికి రోడ్లు లేవు. వ్యవసాయానికి కనీసమైన నీటి పారుదల వసతి

లేదు. ఇవి చెప్పి సమగ్రాభివృద్ధి చేయమంటే అది చేశాం, ఇది చేశాం, అంత చేశాం, ఇంత చేశాం, అంతకంటే ఎక్కువ చేశామని చెప్పినా ఉపయోగం కనపడడం లేదు. సమగ్రమైన అభివృద్ధి అంటే ప్రభుత్వానికి అర్థం కావడం లేదు. సంక్షేమ కమిటీ వుంటే మరి మంత్రి గారు ఎందుకు సార్? సమగ్రాభివృద్ధి జరగడం లేదు. మంత్రి గారు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరముందని మేము చెబుతున్నాము. అనేకమంది గిరిజనులు ఒకవైపు మునిగిపోతున్నారు. మరోవైపు రోగాలతో అల్లాడుతున్నారు.ఆరిపోతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వానికి పట్టనట్లుంది. రాజ్యాంగ వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. అందుకనే సి పి ఎమ్ పార్టీ ఈ రకమైన ప్రభుత్వ నిర్ణయాలకు, గిరిజన వ్యతిరేక చర్యలను నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( సి పి ఎమ్ పార్టీ సభ్యులు సభ నుంచినిష్క్రమించారు)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మంత్రి గారిని చాలా స్పష్టంగా నేను ఒక క్వశ్చన్ అడిగాను. కేంద్రమంత్రి మీకు ఒక లెటర్ వ్రాశారు. మామూలుగా అధ్యక్షా, ట్రైబల్ సబ్ ప్లాన్ తయారు చేసుకోవాలి. ఆ ట్రైబల్ సబ్ ప్లాన్ ప్రకారం అన్ని బడ్జెట్ డిమాండ్స్‌లో కూడా ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద నిధులు కేటాయించాలి. ఇప్పుడు ఇరిగేషన్ క్రింద పదివేల కోట్ల రూపాయలు కేటాయిస్తే అందులో 6.6 శాతం అంటే రు. 660 కోట్లు కంపల్సరీగా ట్రైబల్ ఏరియాలో ఖర్చు పెట్టాలి. ఆ విధంగా ఎడ్యుకేషన్ ఇలా మిగతావన్నీ వున్నాయి. నేను అడిగింది ఆ క్వశ్చన్ అయితే వారుదానిని తప్పించేసిరు. 600 కోట్లు ఖర్చు పెట్టాము. చాలా ఎక్కువ ఖర్చు పెట్టాము అంటూ వేరే విషయాలు మాట్లాడుతున్నారు.
ఉ.9.30

రెండవ విషయమేమంటే, ఈరోజు రాష్ట్రంలో చూస్తే ఎక్కడ చూసినా గిరిజనులు చాలా కష్టాలు పడు తున్నారు. ఏజన్సీ ఏరియాలో సరైన వైద్యం అందక, డాక్టర్లు వెళ్లక, మందులు లేకుండా నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మొన్ననే చూశారు, 2200 మంది మలేరియాకు గురై చనిపోయారు. ఏ రోగాలు వచ్చినా అక్కడి నుంచే వస్తున్నాయి. కనీసం అది గుర్తు పెట్టుకోకుండా సమర్థించుకునే పరిస్థితికి వస్తున్నారు. మాతో బాటు అందరూ అడిగారు, మీరు రండి, ఒక ట్రైబల్ ఏరియాకు పోదాం, ఒక ఐటిడిఏ ను స్టడీ చేద్దాం, ఆ తర్వాత పరిస్థితి చూడండి, ఆవిధంగా అభివృద్ధి చేయండంటే దాన్ని వద్దనే పరిస్థితికి వచ్చారు. ఏదో లెజిస్లేచర్ కమిటీ ఉందనో, మరొకటి వుందనో చెబుతున్నారు. కేంద్రమంత్రి ముఖ్యమంత్రికి లెటర్ వ్రాసిన తర్వాత కూడా , ఆర్థిక శాఖామంత్రిగారు ఇక్కడే వున్నారు, వారు అడ్డుపడుతున్నారనే వార్తలు పేపర్లలో వస్తున్నాయి. 6.6శాతం టిఎస్‌పి ఏదైతే వుందో మీరు దాన్ని అమలు చేయండి, దాన్ని అమలు చేయకుంటే ఈ డబ్బులు చాలవు. పేద గిరిజనులు అడవుల్లో నివశిస్తున్నారు. చాలా వరకు వారికి రోడ్లు లేవు, వారి ఆరోగ్య, ఆర్థిక పరి స్థితులు సరిగా లేవు, విద్యలో కూడా వెనకబడ్డారు. ఉపాధి అవకాశాలు లేవు, మేము ఈ సమస్యలను లేవనె త్తితే మీరు రాజకీయాలు చేస్తున్నారే తప్ప మానవతా దృక్పథంతో చూడడం లేదు. అధ్యక్షా, మీద్వారా గిరిజ నులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకరావడానికి ప్రయత్నం చేశాం, కాని ప్రభుత్వం వాటి మీద ఏమాత్రం సానుకూలంగా స్పందించకపోవడానికి నిరసనగా మేము కూడా ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, గిరిజనుల సమగ్రాభివృద్ధికి సంబంధించి, ఐటిడిఏ లకు సంబంధించి , ప్రధానంగా త్రాగునీరు, వైద్యం, రోడ్లు తదితర కనీస మౌలిక సదుపాయాలకు సంబంధించి నిధులు సమకూర్చడంలో కొన్ని పెంచామని చెప్పినా గతానికి ఇప్పటికీ ఏమీ మార్పులు లేవు. గత బడ్జెటు కేటాయింపులకు , ఇప్పటి కేటాయింపులకు తేడా వున్నా గిరిజనుల జీవన పరిస్థితులు మెరుగుపడలేదు. నోటిఫైడ్ ఏరియాస్‌ను 1975లో చేశారు, ఈ మధ్య కాలంలో ఎన్ని విజ్ఞప్తులు చేసినా నోటిఫైడ్ ఏరియాస్ సంఖ్య పెంచడం లేదు. గిరిజనులు సమీకృతంగా లేని పరిస్థితుల్లో, తండాలు తండాలుగా వున్న వారి బతుకులు బజారు పాలవుతున్నాయి. వారి జీవితాల్లో నిరాశానిస్పృహలు అలుముకుంటున్నాయి. అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. గిరిజనుల సంక్షేమం నిరాశానిస్పృహలలో కొట్టుమిట్టాడుతోంది. ఈ దశలో గిరిజనుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. మంత్రిగారు గిరిజన ఎంఎల్ఏలతో ఒక అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేసి, గిరిజనాభివృద్ధిని సమీక్షించడానికి ఎందుకు వెనక్కిపోతున్నారు నాకు అర్థం కావడం లేదు. శాసనసభ కమిటీ వుందని చెప్పారు, నిజమే, అదేదో పరిశీలన చేస్తోంది. మంత్రిగారు ఆ కమిటీలో సభ్యులుగా ఉండరు. మంత్రిగారి ఆధ్వర్యంలో ఒక అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేసి ఒక గిరిజన ప్రాంతానికి వెళ్లి సమీక్ష చేయడానికి ముందుకు వస్తే బాగుంటుంది. అక్కడి సమస్యలను స్పెసిఫిక్‌గా చెబితే పరిష్కారం చేస్తామనే మాటన్నారు మంత్రిగారు. సమస్యలు ఎక్కడ వున్నాయో అక్కడికి వెళ్లి పరిశీలన చేయడానికి మంత్రిగారు ముందుకు రానందుకు నిరసనగా మా సిపిఐ పార్టీ తరపున ప్రొటెస్ట్ చేస్తున్నాం .

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, గిరిజన సమస్యల మీద ప్రతిపక్షాలు చాలా క్లియర్‌గా చెప్పాయి. అఖిలపక్ష శాసనసభ్యుల బృందం బాగా వెనుకబడిన ప్రాంతానికి, సమస్యలున్న ప్రాంతానికి లేదా ఒక ఐటిడిఏ ప్రాంతాన్ని విజిట్ చేస్తే అక్కడున్న సమస్యలపై అవగాహన వస్తుంది, అది ప్రభుత్వానికి కూడా మంచిది. ఏదైనా చేయాలనుకున్నపుడు క్రింది స్థాయి అధికారులు వాటిని అమలు చేయలేకపోతున్నారు. ఉద్యోగస్తులకు కూడా అనేక రకమైన సమస్యలుంటాయి. గిరిజనుల సమస్యలను తెలుసుకోవడానికి మంత్రిగారు తన నాయకత్వంలో అఖిలపక్ష శాసనసభ్యుల బృందాన్ని తీసుకెళ్లడానికి ఎందుకు నిరాకరిస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు. ఇది గిరిజనుల సమస్య . దీనికి సంబంధించి రాజకీయాలకు పోకుండా, ప్రభుత్వం పట్టుదలకు పోకుండా సానుకూలంగా స్పందిస్తుందని నేను ఆశించాను . కాని మంత్రిగారు ఈవిధంగా మొండిగా వ్యవహరించడం పట్ల, 58 సంవత్సరాలైనా గిరిజనుల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం కనీస సదుపాయాలు కూడా కల్పించనందుకు నిరసనగా మేము ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

(భారతీయ జనతా పార్టీ సభ్యులు ఈ సందర్భంగా సభ నుంచి వాకౌట్ చేశారు.)

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్)ః స్పీకర్ సార్, గిరిజన సంక్షేమానికి సంబంధించి అడిగిన ప్రశ్న ఇది. గతంలో గిరిజన కోఆపరేటివ్ కార్పోరేషన్ మీద ఒక సభాసంఘాన్ని నియమించడం జరిగింది. దాదాపు రూ. 25కోట్లు దుర్వినియోగం అయ్యాయని, గిరిజనులకు చెందవలసిన నిధులను సక్రమంగా ఖర్చు చేయలేదని, ఆ నిధులన్నీ కొంతమంది మధ్యవర్తులు, కొంతమంది అధికారులు, రాజకీయ పార్టీల వల్ల దుర్వినియోగం అయ్యాయని సభాసంఘం నిర్ధారించింది. ప్రభుత్వానికి అనేక సిఫారసులు చేయడం జరిగింది. ఆనాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో వుంది, సభాసంఘం ఇచ్చిన నివేదికను తొక్కిపెట్టారు. ఆ సభాసంఘం ఇచ్చిన నివేదికను ఏమాత్రం పట్టించుకోని తెలుగుదేశం పార్టీ కూడా ఈరోజు సభ నుంచి వాకౌట్ చేయడం విడ్డూరంగా వుంది. అధికారంలోకి వచ్చే ముందు అనేక సందర్భాలలో గిరిజనులకు, దళితులకు అనేక హామీలను ఇస్తూ వారిలో ఆశలను రేకెత్తించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ . గతంలో జరిగిన తప్పొప్పులను సరిచేయకుండా, ఇప్పటికీ కూడా సక్రమంగా నిధులను గిరిజనులకోసం ఖర్చు పెట్టకపోయినందుకు, వారిని సరిగా అభివృద్ధి చేయనందుకు నిరసనగా మా టిఆర్ఎస్ పార్టీ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

(టిఆర్ఎస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ ఎల్. రాజారావు : అధ్యక్షా, మంత్రిగారేమో నిధుల సమస్య లేదని చెబుతున్నారు, నిధుల సమస్య ఉన్నదని మేమంటున్నాం . అధ్యక్షా, మేము కూడా హాస్టళ్లలో చదువుకున్నాం, అప్పుడు ఏ హాస్టళ్లలోనైతే చదువుకున్నామో, ఆ బిల్డింగులు ఏవైతే వున్నాయో, వాటికి ఇప్పటి వరకు కూడా మరమ్మత్తులు లేవు. నా నియోజకవర్గంలో ముంజిమూరు మండలంలో లబ్బూరు ఆశ్రమ పాఠశాలను చూసినట్లయితే మేము చెబుతున్న విషయం వాస్తవమా కాదా అనే విషయం వెల్లడవుతుంది. కనీసం రిపేర్లు చేయడానికి రూ. 20వేలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ఐటిడిఏలు వుంటే ఇక గిరిజనులకు ఏవిధంగా న్యాయం జరుగుతుంది అధ్యక్షా? అన్ని పార్టీల నాయకులు అడిగినట్లుగా నేను కూడా అఖిలపక్ష కమిటీని కోరుతున్నాను. అఖిలపక్ష కమిటీ తరపున ఆ ప్రాంతానికి వెళ్లి చూస్తే ప్రభుత్వం తరపున మంత్రిగారు చెప్పింది వాస్తవమా? లేక మావైపు నుంచి చెప్పింది వాస్తవమా? నిజానిజాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. దీని మూలంగా గిరిజనులకు న్యాయం జరగడానికి, వారు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. చాలా మంది విద్యార్థులు హాస్టళ్లలో చనిపోతున్నారు, దరిదాపుగా 130 మంది విద్యార్థులు ఈవిధంగా చనిపోయారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇస్తోంది గాని గిరిజన విద్యార్థులు చనిపోతే మాత్రం సీరియస్‌నెస్ లేదు, దర్యాప్తు లేదు, అందుకు బాధ్యులైన, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రాజెక్టు ఆఫీసర్ల మీద యాక్షన్ లేదు. గిరిజనుల అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నందుకు, అఖిలపక్ష కమిటీని వేయడానికి నిరాకరిస్తున్నందుకు నిరసనగా బహుజన సమాజ్‌వాదీ పార్టీ తరపున హౌస్ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

(బహుజన సమాజ్ వాదీ పార్టీ సభ్యులు సభ నుంచి నిష్క్రమించారు.)

جناب سید احمد پاشاہ قادری ۔ گریجن طبقہ کیساتھ تلگو دیشم پارٹی نے بھی کوئی انصاف نہیں کیا ۔ اب کانگریس پارٹی وہی
طرز پر کام کررہی ہے ۔ ہماری پارٹی مجلس اتحادالمسلمین حکومت کے اس رویہ پر احتجاج کرتی ہے ۔

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) ః అధ్యక్షా, గిరిజనుల సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం కంటె బాగానే పని చేస్తోందని నేను భావిస్తున్నాను. దీని మీద వాకౌట్ చేయడం మంచిది కాదు. కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి చెప్పిన సజెషన్స్ బాగానే వున్నాయి. ప్రతి విషయంలో కూడా మంత్రిగారు బాగనే స్పందిస్తున్నారు. ఎక్కడైతే ట్రైబల్స్‌కు అన్యాయం జరుగుతోందో అక్కడికి వెళ్లి న్యాయం చేస్తున్నారు, మొన్న విద్యార్థులు చనిపోయిన సంఘటనపై మంత్రిగారు వెంటనే స్పందించి ఇక ముందు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంకా కొంత ఇంప్రూవ్ చేయవలసి వుంది. ఈ ప్రభుత్వం గిరిజనుల విషయంలో బాగానే పని చేస్తోందని నేను భావిస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ ః అధ్యక్షా, ఇంతకు ముందు ప్రతిపక్ష నాయకులు మాట్లాడింది , మిగతా పార్టీ నాయకులు చెప్పింది సత్యదూరం . గత ప్రభుత్వం పోల్చుకుంటే, డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారి నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం ఏవిధంగా బడ్జెటు కేటాయింపులు చేసిందో చదివి వినిపిస్తాను. 2003-04 ఎన్నికల సంవత్సరం . అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం రూ. 433.590 కోట్లు కేటాయించి, ఎన్నికల సంవత్సరమైనప్పటికీ కూడా ఖర్చు పెట్టింది రూ. 330 కోట్లు మాత్రమే . వంద కోట్లు ఖర్చు పెట్టలేదు. 2004-05 సంవత్సరంలో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజన సంక్షేమం కోసం, వాళ్లు రూ. 330 కోట్లు ఖర్చుపెడితే, మేము రూ. 554.50 కోట్లు బడ్జెటులో కేటాయించి ఖర్చు చేయడం జరిగింది. దీన్నిబట్టి చూస్తే ఈ ప్రభుత్వానికి గిరిజన సంక్షేమం పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

ఉ.9.40

2005-6లో రు.634.84 కోట్లు బడ్జెట్‌లో పెట్టి, ఇప్పటి వరకు 3/4వ వంతు డబ్బులు ఖర్చు పెట్టాము. ఫోర్త్ క్వార్టర్ రిలీజ్ అవుతుంది. ఆ విధంగా మొత్తం డబ్బులు ఖర్చు పెడతాము. 2006-7వ సంవత్సరంలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు రు.656 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉంది. ఐటిడిఎ ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియచేస్తున్నాను. ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించి శాసనసభలో ఒక కమిటీ ఉంది. అందులో టిడిపి, టిఆర్ఎస్, కమ్యూనిస్ట్ అన్ని పార్టీల శాసనసభ్యులు అందులో 15 మంది సభ్యులుగా ఉన్నారు. కమిటీ వారు ఏ జిల్లాకు, ఏప్రాంతానికి అయినా వెళ్లి సమీక్షించి సలహా ఇచ్చే అవకాశం, ప్రభుత్వానికి సూచనలు ఇచ్చే అవకాశం ఉంది. ఇంతకుముందు మాట్లాడిన పెద్దలు మరల అఖిల పక్ష సమావేశం అడగడం అంటే లెజిస్లేచర్ కమిటీని, ఆ సభ్యులను అవమానపరిచినట్టు, అగౌరవ పరిచినట్లు అవుతుంది అధ్యక్షా. రాష్ట్రంలో 504 ఆశ్రమ పాఠశాలలు, 506 హాస్టల్సు ఉంటే 460 ఆశ్రమ పాఠశాలలు, 239 హాస్టల్సు గిరిజన ప్రాంతాల్లోనే ఉన్నాయి. రాష్ట్రం మొత్తం మీద 22070 విద్యార్థులుండగా వీటిలో 175275 మంది విద్యార్థులు ఐటిడిఎ ఏరియాలలో ఉన్నారు. గురుకుల

పాఠశాలలు 74 ఉంటే వాటిలో 61 ఐటిడిఎలలోనే ఉన్నాయి. గురుకుల జూనియర్ కళాశాలలు మొత్తం 46 ఉంటే 41 ఐటిడిఎలలోనే ఉన్నాయి. గిరిజన బాలికల కోసం నడుస్తున్న 41 మినీ గురుకులాల్లో కూడా 25 ఐటిడిఏ జిల్లాల్లోనే పని చేస్తున్నాయి. ఆశ్రమ, రెసిడెన్షియల్ స్కూల్సులో చదువుతున్న మొత్తం విద్యార్థులు 48006 మంది పిల్లలలో నాలుగు లక్షల మంది హాస్టల్సు, రెసిడెన్షియల్ స్కూల్సులో ఉండి చదువుతున్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ 59242 మందికి ఇచ్చాము. వాటిలో 32088 మంది ఐటిడిఎ వారున్నారు. 5922 మంది బెస్ట్ ఎవైలబుల్ స్కూల్సులో చదువుతున్నారు. వారిలో 3507 మంది ఐటిడిఎ ఏరియాలో వారున్నారు. గిరిజన విద్యార్థులకు మేలైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలు, కళాశాలలు మొత్తం మొత్తం 82 ఉంటే వాటిలో 71 విద్యాలయాలు గిరిజన ప్రాంతాల్లోనే పని చేస్తున్నాయి. మొత్తం గురుకుల పాఠశాలల్లో 47995 మంది విద్యార్థులుండగా వాటిలో 36556 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఆ విధంగా ఈ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇచ్చి ఈ కార్యక్రమం చేస్తుందో గుర్తించాలని కోరుతున్నాను. ఆర్టికల్ 275 క్రింద డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ చేస్తున్నాము. దీని క్రింద రు.15.35 కోట్లు ఐటిడిఎలకు కేటాయించాము. టిఎస్‌పి క్రింద రు.18.45 కోట్లు ఇస్తే రు.11.65 కోట్లు ఐటిడిఏలకు కేటాయించడం జరిగింది. ఆశ్రమ పాఠశాలల బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించి పనులు జరగడం లేదని అంటున్నారు. ఆశ్రమ పాఠశాలల నిర్మాణానికి సంబంధించి రు.7.60 కోట్లు ఇచ్చాము. మొత్తం ఐటిడిఎలకు కేటాయించాము. ఈ సంవత్సరం ముఖ్యమంత్రిగారు సమీక్షించినప్పుడు 6 శాతం ఉన్న నిధులను 6.6 శాతం నిధులను జనాభా ఆధారంగా అన్ని డిపార్ట్‌మెంట్సులో ప్రత్యేకంగా నిధులు ట్రైబల్సు కొరకు ఖర్చు పెట్టడానికి ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు. ఆ విధంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. హాస్టల్సు ఆశ్రమ స్కూల్సులో ఏ ఒక్క ఎస్‌టి పిల్లవాడు అడ్మిషన్ కోసం వచ్చినా అందరికీ అడ్మిషన్ ఇస్తున్నాము. ఆ విధంగా ఈ కార్యక్రమం తీసుకొచ్చాము. బెస్ట్ అవైలబుల్ స్కీమ్స్ క్రింద ఈ స్కీమ్‌ను ఇంతకుముందు బంద్ పెట్టారు. దానిని పునరుద్ధరించి 586 స్కూల్సు పెట్టి ఆ విధంగా కేటాయింపులు చేయడం జరిగింది. గిరిజన బాలబాలికల కొరకు ఐఐటిలలో దీర్ఘకాలిక ప్రణాళిక పెట్టి ప్రత్యేకమైన స్కూల్సు అవసరమని స్కూల్ ఆ ఫ్ ఎక్సలెన్స్ అని మూడు స్కూల్సు ప్రారంభం చేయడం జరిగింది. ఆ విధంగా కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సును ప్రారంభించడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సంవత్సరం బాగా చదివే పిల్లలకు ప్రత్యేకంగా కాలేజి , హాస్టల్సు 33 మంజూరు చేసి ప్రారంభం చేయడం జరిగింది. డాక్టరు పోస్టులు మొత్తం రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం వాళ్లున్నప్పుడు 162 పిహెచ్‌సిలు న్నాయి. ఈ ప్రభుత్వం 82 పిహెచ్‌సిలను కొత్తగా పెంచడం వల్ల 244కు పెరిగింది. డాక్టరు పోస్టులు 90 ఖాళీలుంటే 52 మంది డాక్టర్సు జాయిన్ కావడం జరిగింది. మిగతావారిని నింపడానికి ప్రయత్నం చేయడం జరిగింది. అలాగే ల్యాబ్ టెక్నీషియన్లు, ఎఎన్‌ఎమ్ పోస్టులకు సంబంధించి పోస్టులు ఫిలప్ చేయమని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆర్టికల్ 275 క్రింద భవనాలు మంజూరు చేయాలని చూస్తున్నాము. మినీ గురుకుల్లాల్లో భవన వసతి , ఎమినిటీస్ కొరకు 2005-6లో రు.27కోట్లు అదనంగా మంజూరు చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. 2005-6లో రు.50 కోట్లు నాబార్డు నుండి ప్రత్యేకంగా ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఐటిడిఎ ప్రాంతాలలో ఉన్న గురుకులాల వారికి సమగ్రాభివృద్ధి జరగాలని ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఈ ప్రభుత్వం వచ్చిన 21 నెలల్లో చేయలేదనడం బాగాలేదు. ఒక ఫార్మాసిస్టు, ఒక ల్యాబ్

టెక్నిషియన్ పోస్టులు ఫిలప్ చేయకుండా అంబులెన్సు రిపెయిర్సు మొదలైనవి ఏవి చేయకుండా ఈ ప్రభుత్వం మీద నింద వేయడం మంచిది కాదు. మలేరియా ద్వారా డెత్స్ జరుగుతుందటే పోయిన ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్లనే జరుగుతున్నాయి. అందుకోసం వాటికి సంబంధించి ఏమైనా ఉంటే గౌరవసభ్యులు చెప్పాలి.

## బస్సుల హైజాకింగ్, ప్రయాణీకుల దోపిడీ

ప్రశ్న నెం. 43(4559)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో దోపిడి దొంగలు అనేక బస్సులను హైజాక్ చేసి ప్రయాణికులను దోచుకుంటున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, అట్టి ఎన్ని సంఘటనలను గుర్తించారు, ఎన్ని కేసులను నమోదు చేశారు?

ఇ. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి(శ్రీ కె. జానారెడ్డి):**

అ. అవునండీ, కొన్ని కేసులను నివేదించడం జరిగింది.

ఆ. 2005 సంవత్సరంలో దోపిడీ దొంగలు బస్సులను హైజాక్ చేసి, ప్రయాణీకులను దోచుకున్న 11 కేసులను రిపోర్ట్ చేశారు. ఆ కేసులను రిజిస్టరు చేయడమయింది. బస్సులను హైజాక్ చేసిన 11 కేసులలో, 7 కేసులను పరిశీధించడమయింది.

ఇ. బస్సుల హైజాకింగ్, బస్సు దొంగతనాలు/దోపిడీలను నివారించడం కోసం, ఎప్పటికప్పుడు హైదారాబాదులోని సి.ఐ.డి, బందిపోట్ల నిరోధక విభాగం సంబంధిత జిల్లాల రేంజి డి.ఐ.జిలకు ఎస్.పిలకు తగిన నివారక చర్యలను చేపట్టవలసిందిగా సర్క్యులర్ మెమోలను ఇచ్చింది. పేరు మోసిన క్రిమినల్ గ్యాంగ్‌లు/ నేరగాళ్లను పట్టుకోవడం కోసం సంబంధిత జిల్లాల ఎస్.పిల/డి.ఎస్.పిలు/సి.ఐలకు ఉపయోగకరమైన సలహా మెమోలను జారీ చేయడమయింది. బస్సు దొంగతనాలు/దోపిడీ కేసులను నివారించడానికి ఈ క్రింద పేర్కొన్న ప్రత్యేక ఆదేశాలను జారీ చేయడమైనది.

1. సాయుధ పోలీసు రక్షణలతో కాన్వాయిగా రాత్రి సర్వీసు బస్సులను ఇతర వాహనాలను నడపడం.

2. కీలక, దాడికి అవకాశం ఉన్న ప్రదేశాల వద్ద చెక్ పోస్టులన/పికెట్‌లను ఏర్పాటు చేయడం, అనుమానాస్పద వ్యక్తుల కోసం వాహనాలను తనిఖీ చేయడం.

3. రహదార్ల పై రాత్రి గస్తీలను ఏర్పాటు చేయడం.

4. బస్సు స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో అనుమానితులను పట్టుకోవడానికై ఆకస్మిక తనిఖీలు చేసేందుకు ప్రత్యేక బృందాలను నియమించడమయింది.

మిస్టర్ స్పీకర్ః హోం మినిస్టర్ గారూ ఒక నిమిషం ఆగండి .....

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు 11 కేసులు రిజిస్టర్ చేశామని చెప్పారు. ఈ కేసులలో పోయినటువంటి సొమ్ము ఎంత? ఇప్పటి వరకు రికవరీ చేసిన సొమ్ము ఎంత? రికవరీ చేసిన సొమ్మును ఎంతమందికి ఇవ్వగలిగారు? ఎంతమంది దొంగలను పట్టుకోగలిగారు. దొంగతనాలను నివారించలేక పోవడానికి గల కారణాలేమిటి? 2002లో జరిగిన రాజీవ్ రహదారిలో అదే ప్లేస్‌లో జరిగిన సందర్భాలున్నాయి. మంత్రిగారు దొంగతనాల నివారణకు చర్యలు చేపట్టామని చెప్పారు.
ఉ. 9.50

ఇప్పటివరకూ ఎన్ని ప్రాంతాలలో కాన్వాయ్‌గా రాత్రి బస్సులను నడుపుతున్నారు? దాడి జరిగే ప్రాంతాలలో చెక్‌పోస్టులు, పికెటింగ్ పెట్టామని అంటున్నారు. అలాంటి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు, ఏ ఏ ప్రాంతాలలో చెక్‌పోస్టులను, పికెట్‌లు ఏర్పాటు చేసారో ఆ వివరాలు ఇవ్వమని మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా రాత్రి గస్తీలను ఏర్పాటు చేసామని అంటున్నారు. రంగారెడ్డి పరిసర ప్రాంతాలలో విపరీతంగా రోజు రోజుకు కాలనీలు పెరుగుతున్నాయి. ఆ కాలనీలలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. పోలీసు అధికారులను అడిగితే మాకు స్టాఫ్ తక్కువ ఉన్నారు, వెహికల్స్ ప్రాబ్లమ్ వల్ల మేము చేయలేకపోతున్నామని చెబుతున్నారు. ఎల్.బి. నగర్, కూకట్‌పల్లి, కాప్రా మున్సిపాలిటీలలోని జనాభాకు పోలీసు రక్షణ లేకుండా పోతుంది. రోజూ దొంగతనాలు, దోపిడీలు విపరీతంగా జరుగుతున్నాయి. స్టాఫ్ సమస్య, వెహికల్ సమస్య ఉందని మాకు సమాధానం వస్తుంది. దీనికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, 2005లో డెకాయిట్ 8, రాబరీలు 18 మొత్తం 24 రిపోర్ట్ అయ్యాయి. దాంట్లో ఇప్పటి వరకూ 20 కేసులలో హైదరాబాద్, సైబరాబాద్‌లలో 6 ఉన్నాయి. సైబరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, అదిలాబాద్, కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూరు, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, ఈస్ట్ గోదావరి ప్రాంతాలలో ప్రాపర్టీని కొంత భాగం రికవరీ చేయడం జరిగింది. ఆ పర్సెంటేజ్ ఆయా జిల్లాల వారీగా సభ్యులకి పంపించే ఏర్పాటు చేస్తాము. క్రిమినల్స్ విషయం వచ్చేసరికి, సైబరాబాద్‌లో ఆరుగురిని, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లో 5 మందిని, నిజామాబాద్‌లో 9, మెదక్‌లో 14, ఖమ్మంలో 5, అదిలాబాద్‌లో 5, కర్నూల్‌లో 18, అనంతపురంలో 34, చిత్తూరులో 13, గుంటూరులో 30, నెల్లూరులో 25, ఈస్ట్ గోదావరిలో 15 మొత్తం 216 క్రిమినల్స్‌ను అరెస్ట్ చేయడం జరిగింది. సుమారు 75 శాతం ప్రాపర్టీ రికవరీ చేయడం జరిగింది. ఇరవై కేసులలో ఇన్వెస్టిగేషన్ కొనసాగుతుంది.

## ంటనగరాలు, వాటి పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూమి దురాక్రమణ

ప్రశ్న నెం. 44(4936)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసి (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకత్‌పురా), మహ్మద్ ముక్తద ఖాన్ (కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి (చార్మినార్), మహ్మద్ మొజాం ఖాన్ (ఆసిఫ్‌నగర్), టి. వెంకటరావు (గుంటూరు 2)– గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. జంటనగరాలు, ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలలో ప్రభుత్వానికి చెందిన అనేక ఎకరాల భూమిని భూ ఆక్రమణదార్లు ఆక్రమించుకున్న విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, ఎంత భూమి ఆక్రమణకు గురయింది, ప్రాంతం వారీగా వివరాలు ఏమిటి,

ఇ. ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనపరచుకోవడానికి, ఇక ముందు ఆక్రమణలు జరగకుండా చూడడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)**

అ. హైదరాబాదు జిల్లాలో 1266 ఎకరాల 20 గుంటల భూమి ఆక్రమణకు గురయింది.

ఆ. రంగారెడ్డి జిల్లా (చుట్టుప్రక్కల ప్రాంతాలు) లోని 11 మండలాలలో 3091 ఎకరాల 10 గుంటల భూమి ఆక్రమణకు గురయింది.

ఇ. క్రింద పేర్కొన చర్యను తీసుకోవడమయింది.

హైదరాబాదు జిల్లా :

1. 44,09,337 చ.మి (1089 ఎకరాల 32 గుంటలు) భూమికి సంబంధించి భూ ఆక్రమణదార్ల పై 425 భూ ఆక్రమణ కేసులను దాఖలు చేయడమయింది.

2. 8,50,711 చ.మి (210 తకరాలు 10 గుంటలు) భూమికి సంబంధించి క్రమబద్ధీకరణ కోసం 2793 కేసులు అందాయి. 20-10-1995 తేదీగల రెవెన్యూ (అసైన్.1) శాఖ ఎం.ఎస్.నెం. 508 జి.ఒ, 19-4-2003 తేదీగల రెవెన్యూ (అసైన్.1) శాఖ ఎం.ఎస్.నెం. 515 జి.ఒల క్రింద ఈ కేసులలో నుండి 4,09,584 చ.మి (101 ఎకరాల 9 గుంటలు) భూమికి సంబంధించిన 1357 కేసులను పరిష్కరించడమయింది. 4,41,127 చ.మి (109 ఎకరాల 1 గుంట) భూమికి సంబంధించి పెండింగులో ఉన్న 1436 కేసులు 29.8.2005 తేదీగల రెవెన్యూ (అసైన్.1) శాఖ సవరించిన ఎం.ఎస్.నెం. 1601 జి.ఒ క్రింద ప్రాసెసులో ఉన్నాయి.

3. ప్రభుత్వ భూములలో అనధీకృత కట్టడాలు ఉన్న చోట వాటిని కూల్చి వేయడమవుతున్నది. 2001 నుండి 2005 వరకు ప్రభుత్వ భూములను సంరక్షించడానికి 16 మండలాలలో 6,58,227 చ.మి (162 ఎకరాలు 28 గుంటలు) విస్తీర్ణం గల భూమిలో అనధీకృత కట్టడాల కూల్చి వేతను చేపట్టడమయింది.

రంగారెడ్డి జిల్లా

1. 3091 ఎకరాల 10 గుంటల భూమికి సంబంధించి భూ ఆక్రమణదార్ల పై 323 భూ ఆక్రమణ కేసులను దాఖలు చేయడమయింది. ఈ భూవిస్తీర్ణంలో నుండి 217 కేసులకు సంబంధించిన 1798 ఎకరాల 22 గుంటల భూమిని ప్రభుత్వం భౌతికంగా స్వాధీనపరచుకున్నది.

2. భూ ఆక్రమణదార్ల పై 35 క్రిమినలు కేసులను కూడా దాఖలు చేయడమయింది.

3. ప్రభుత్వ భూములను సంరక్షించడానికి వీలుగా 1050 సిమెంటు పిల్లర్లను సరఫరా చేయడమయింది. విలువైన భూములలో 313 పిల్లర్లను పాతడమయింది. ఆక్రమణలను గుర్తించి ప్రభుత్వ భూములను సంరక్షించే పనిని డ్వాక్రా గ్రూపు, నైవాసిక సంక్షేమ కమిటీలకు అప్పగించడమయింది. ఖాళీగా ఉన్న ముఖ్యమైన ప్రభుత్వ భూములన్నింటి చుట్టూరా కంచెను ఏర్పాటు చెయ్యాలని కూడా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, the Hon'ble Minister for Revenue in his reply stated that the extent of Government land encroached in Hyderabad, Rangareddy Districts and the surrounding sixteen mandals is 4357.30 acres but in reality that is not the figure. The total land that has been encroached by the land grabbers in and around Hyderabad and Rangareddy Districts is 7125 acres. Through you, I would like to know from the Hon'ble Minister as to what is the value of the encroached land, total extent of parks and playgrounds, nalas and open land that has been encroached because the encroachment is there not only in open lands but the land grabbers have also encroached the land belonging to parks, playgrounds and nalas. The Hon'ble Minister has given the list of cases, which have been pending and the cases that have been cleared duly giving reference to G.O.Ms.No.508 and G.O.Ms.No.515. The first government order was issued in the year 1995 and the second government order was issued in the year 2003. I would like to know as to how many government orders were issued and how many lands were released after 2004. I would like to know from the Government as to what was the amount collected in the previous government order

when the lands were released and I would also like to know whether any land was leased out or sold and what was the lease period.

Speaker sir, I am having mandal wise details with me and I would like to read out the same.

| Name of the Mandal | Encroached Land (in acres) |
|---|---|
| Tirumalgiri | 400 |
| Saidabad | 425 |
| Khairtabad | 550 |
| Shaikpet | 600 |
| Secunderabad | 300 |
| Bandlaguda | 300 |
| Musheerabad | 325 |
| Asifnagar | 270 |
| Marredpally | 225 |
| Malkajgiri | 280 |
| Saroornagar | 625 |
| Kukatpally | 725 |
| Sherilingampally | 580 |
| Kuthubullahpur | 1520 |
| | 7125 Acres |
| Approximate cost of land | Rs.25,000 crores |

Sir, this is a very serious issue and the Government has to look into the whole issue. In respect of cases that have been booked, it is so surprising and I am shocked to

see the answer that in Rangareddy district 323 land grabbing cases have been booked for 3091 acres of government land. This shows that a single individual is holding 100 acres of government land. When 3000 acres of government land is encroached there should be atleast two thousand cases booked and action should have been taken on those people, who have grabbed the government land. In Rangareddy district, the Hon'ble Minister has replied that thirty-five criminal cases have also been filed against the land grabbers. Sir, is this right to book criminal cases only against 35 individuals when three thousand acres of government land is encroached? I request the government to take serious action against the land grabbers.

Sir, through you, I would like to bring to the notice of the Hon'ble Minister about the encroachments of nalas. If I am wrong, I may be corrected when the Hon'ble Minister gives his reply to me.

| Name of the Lakes / Nalas | No. of encroachments |
|---|---|
| Hasmathpeta Lake - Hussain Sagar Picket Nala | 353 |
| Fox Sagar - Jeedimetla Lake - Fathenagar Bridge | 513 |
| Misamma Lake - Moosapeta - Kukatpally Nala | 532 |
| Begumpet Flyover - Hussain Sagar | 302 |
| Durgam Lake - Malakam Lake - Ibrahimbagh lake - Musi | 16 |
| R.K. Puram Lake - Musi | 994 |
| Saroornagar Lake to Musi | 1000 |
| Banjara Nala - Balkapur Channel Nala | 43 |
| Minar Lake - 15 Minars Lake | 274 |

MR. SPEAKER: Owaisi Saheb, you can just pass on the information to the Hon'ble Minister.

SRI AKBARUDDIN OWAISI: Sir, the total encroachment on the various nalas is 5876. In the last monsoon we had a heavy downpour and the strom water drain had collapsed and many poor people living localities went under water. This has happened only due to the land grabbing on the nalas and they in turn sold it to the poor people. This should be taken serious note. According to the M.C.H., records nearly 200 acres of parkland are encroached in Hyderabad City itself. What action did the government take against those land grabbers? I want to go on record that the people working in Revenue Department are hand-in-glove in all these land-grabbing cases. What action did the Government take against those officials, who were involved in the land grabbing?

ఉ 10.00

శ్రీ ధర్మాన ప్రసాద రావు:- స్పీకర్ సర్ ఈ క్వశ్చన్ ల్యాండ్ గ్రాబింగ్‌కు సంబంధించినటువంటిది. మండల్‌వైజ్ డీటెయిల్స్ నా దగ్గర ఉన్నాయి. ఇప్పటి వరకు ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ కేసులో ఫైట్ చేసిన కేసుల వివరాలు ఉన్నాయి. గౌరవ సభ్యులు చెబుతున్నటువంటి extent చాలా ఎక్కువ ఉంది గ్రాబింగ్ చేసినటువంటిది అని చెబుతున్నారు. స్పెసిఫిక్ కేస్ ఏదైనా అడిగితే దానికి సంబంధించినడీటెయిల్స్ వారికి చెప్పగలను. అవసరం అయితే లీగల్ యాక్షన్ తీసుకోవడానికి డిపార్ట్‌మెంట్‌ను ఆదేశించగలను. నాలా స్థలాలు కొన్ని ఇతర పబ్లిక్ పర్పసెస్ కొన్ని ఆక్యుపై చేసిన మాట వాస్తవం. ఇప్పటికే డిపార్టుమెంట్ నాలాస్‌లో ఉన్న ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను ఖాళీ చేసే ప్రక్రియ జరుగుతోంది. డిస్‌మ్యాంటిల్ చేయడం జరిగింది. కొన్ని స్క్వాడ్స్ పెట్టి ఈ ఆపరేషన్ చాలా speedup చేశాము. కొన్ని ప్లేసెస్ ఏవైతే ప్రొటెక్ట్ చేయలేము అనుకున్నటువంటివి సేల్ చేసే కార్యక్రమం చేశాము. 11 కేసులు హైదరాబాదులో పబ్లిక్ ఆక్షన్ల ద్వారా అమ్మి ఆ ధనం ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరిగింది. సిమెంట్ పిల్లర్స్ ఏర్పాటు చేసి ఇంపార్టెంట్ ప్లేసెస్, వాల్యుబుల్ ల్యాండ్స్ ప్రొటెక్ట్ చేసే కార్యక్రమం జరిగింది. డెఫినెట్‌గా ప్రభుత్వ స్టాండ్ రెండు మూడు రకాలుగా ఉంది. 1. రక్షించలేని భూములు ఎక్కడైనా ఉంటే వాటిని అమ్మివేసి ప్రభుత్వానికి జమ చేసి ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలకు ఆ ధనాన్ని ఉపయోగించడం. 2. ప్రభుత్వ ధనంతో ఫెన్సింగ్ కట్టి రక్షించే కార్యక్రమం. 3. ఇప్పటికే ఆక్రమణ జరిగిన ల్యాండ్ గ్రాబింగ్‌ను కోర్టులో పెట్టి వెనుకకు తీసుకునే కార్యక్రమం చేయడం. ల్యాండ్ గ్రాబింగ్ కేసులను ఇంకా మనం సమర్థవంతంగా చేయవలసిన అవసరం ఉంది. అంతే కాకుండా ఇంకా అవసరం అయితే మనం డిస్‌మాంటిల్ చేసుకోవడం జరుగుతుంది. ఇవి కాకుండా కొంత ల్యాండ్ ఏదైతే ఉన్నదో సభ్యులు చెప్పిన కేసులు ఇంకా ప్రభుత్వ దృష్టికి రానివి ఉంటే వాటి పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా ఉండవలసిన అవసరం లేదు. ఇటువంటి కేసులలో తీవ్రమైన చర్య తీసుకోవడం జరుగుతుంది. అవసరమైన legal course of action తీసుకోవడానికి

ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నాలాస్‌కు సంబంధించి ఇప్పటికే కొంత ప్రయత్నం జరిగింది. ఇప్పటికే ఇతర నాలాలను వెకేట్ చేయడానికి ప్రభుత్వం నుంచి సీరియస్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

SRI AKABARUDDIN OWAISI: My question is that as to how much amount is collected when the land was sold or when it was released in favour of some body. The Hon'ble Minister has not given reply to this question.

Secondly, in Survey No.199 in Keesara Mandal of Kapra Munisipality the government has issued pattas fifteen years ago to 2400 individuals duly distributing 710 acres of land. But now the land grabbers prepared false pattas for 100 acres of government land adjoing to this site and sold to nearly four thousand persons. The most surprising fact is that the Revenue Department is also registering these government lands. This should be stopped forthwith.

Thirdly, the Government has allocated 800 acres of land to H.M.T. and the company is using only about 500 acres of land. But the land grabbers are trying to grab the remaining 300 acres of land. The sad state of affairs is that the government land is being registered in the name of individuals. Further, in Survey No. 124 of Masthanpur of Maheshwaram Mandal the land grabbers have encroached 8 acres of government land and similarly 6.3 acres in Survey Nos.118 and 119 has also been grabbed and registered in the name of some individuals. Lastly, in Survey No.84 of Bandlaguda about 4.5 acres of government land has been encroached by the land grabbers. This land is situated in my constituency. We want playgroudns, we want stadia for Old City and the government should evict people, who have grabbed such a big extent of government land and make use for the needs of old city people.

I would like to ask the Hon'ble Minister whether is there any proposal with the government to fix up accountability against the Revenue Department or those officers, who register the government lands? I read an article in the newspapers that the government is going to bring an enactment in this regard and make Rgistrations Department responsible for registering the government lands.

Finally, I would like to know from the Hon'ble Minister whether there is any proposal with the state government to finish the U.L.C. Act. Whether U.L.C. Act is

serving any purpose? The Central Government has scrapped the U.L.C. Act long ago but the state government is still continuing the provisions of the Act. Due to this, neither the people who are in possession of the land are getting ownership nor the government is able to distribute the land to the poor people. The Government should collect money from the people who are in possession of ceiling lands and use it for the purposes of poor people.

ఉ. 10.10

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ను సపరేట్ మినిస్ట్రి చూస్తుంది. వారు సపరేట్ క్వశ్చన్ వేస్తే సంబంధిత సమాచారం ఆ మంత్రి యిస్తారు. ఆక్యుపేషన్స్, గ్రాబింగ్స్‌కు సంబంధించి కాప్రా మునిసిపాలిటీలో వేరే వ్యక్తులకు పట్టాలు యిచ్చారని అన్నారు. స్పెసిఫిక్ కేసును ఎంక్వయిరీ చేయించి అటువంటివి వుంటే రెక్టిఫై చేయిస్తాము. అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మరొక ఏరియా గురించి కూడా వారు చెప్పారు. స్పెసిఫిక్ కేసు విషయంలో దర్యాప్తు జరిపిస్తాము. ప్లే గ్రౌండ్ ఆక్యుపేషన్ గురించి చెప్పారు. అది ప్లే గ్రౌండ్‌కు కేటాయించినట్లయితే ఆక్యుపేషన్స్ తొలగించే కార్యక్రమం జరుగుతుంది. టాస్క్ ఫోర్స్ ద్వారా క్లియర్ చేయించే కార్యక్రమం జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI: Sir, through you I would request the Hon'ble Minister to please call for City MLAs/MPs meeting so that we could give him all the details about the land encroachment. About Nala Encroachers - poor people have encroached. They should not be removed unless and until alternate sites are given to them.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: బిపియల్ పరిధిలోకి వచ్చే ఎంక్రోచర్స్‌కు హౌసింగ్ స్కీమ్ ద్వారా ఇళ్లు యివ్వడం జరుగుతుంది. రిచ్ పీపుల్ వుంటే, వారిని తొలగించే కార్యక్రమం జరుగుతుంది. ఎంఎల్ఏస్ స్పెసిఫిక్ కేసెస్ అందజేస్తామని అన్నారు.అది మంచి ప్రపోజల్. ఆఫీసర్స్ లెవెల్‌లో కాంటాక్ట్ చేశాక మినిస్టర్స్ లెవెల్‌లో యింటర్‌వీన్ కావడం జరుగుతుంది.

## ముషీరాబాద్‌లోని ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కార్యాలయ ప్రాంగణాన్ని లీజుకిచ్చుట

ప్రశ్న నెం . 45(4995)

శ్రీ టి. వెంకటరావు – గౌరవనీయులైన సహకార, రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) మల్టిప్లెక్స్, చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రయివేట్ బిల్డర్లకు పాత మేనేజింగ్ డైరెక్టర్ల కార్యాలయాన్ని కౌలుకు యివ్వాలని ఎపియస్ఆర్‌టిసి ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?

ఆ) ఎపియస్ఆర్‌టిసికి చెందిన 100 కోట్ల ఆస్థిని కౌలుకు యిచ్చేందుకు ప్రభుత్వం అనుమతి యిచ్చిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే ఆ వివరాలు ఏమిటి?

**సహకార, రవాణా శాఖ మంత్రి ( శ్రీ కన్నా లక్ష్మీనారాయణ): అధ్యక్షా,**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి. వెంకటరావు: అధ్యక్షా, ఈమధ్య ఆర్‌టిసి యాజమాన్యానికి ఉన్న స్థలాలను , ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు వారికి బదలాయించడం జరుగుతోంది. ప్రభుత్వానికి ఎక్కువ స్థలాలు వున్నా, ఆర్‌టిసికి ఎక్కువ స్థలాలు వున్నా వాటిని వినియోగించే శక్తి, పాత బిల్డింగ్స్‌ను రిపెయిర్స్ చేయించే శక్తి వున్నా లీజుకు యివ్వడం బిల్డ్ అండ్ ఆపరేట్ పద్ధతిలో యివ్వడం జరుగుతోంది. నిర్దిష్టమైన ప్రమాణాలు , గైడ్‌లైన్స్ లేకుండా ఆశ్రిత పక్షపాతం వహిస్తూ వారికి కావలసిన వారికి , వారికి దగ్గరి వారికి యిచ్చే ప్రమాదం వుంది. ఆ విధంగా జరగకుండా వుండడం కోసం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. దీన్నంతటినీ స్ట్రీమ్‌లైన్ చేసి సక్రమ పద్ధతులు అవలంబించి బిల్డ్ అండ్ ఆపరేట్ పద్ధతిలో లీజ్‌కు యివ్వాలనే ట్రాన్స్‌పరెంట్ మెథడ్ అవలంబించకపోతే ప్రజలకు ఎన్నో అనుమానాలు కలుగుతాయి. ఆయొక్క భూములను ప్రభుత్వం మెయిన్‌టెయిన్ చేయలేనప్పుడు ఇప్పుడున్న విధానాలను స్ట్రీమ్‌లైన్ చేసి, సక్రమ విధానాలను అవలంబించడం ద్వారా బయటి వారికి యివ్వవచ్చు. ఈ విధంగా చేయవలసిందిగా తమ ద్వారా గౌరవమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ప్రభుత్వానికి సంబంధం లేదు. ఆర్‌టిసి బోర్డు నిర్ణయం తీసుకుంటుంది. 07.03.2001 నాడు ఆర్‌టి సి బోర్డ్ ఒక రిజొల్యూషన్ చేసింది. ఆర్‌టిసి బస్ స్టాండులలో కానివ్వండి, ఆర్‌టిసి డిపోలలో కానీయండి ఉపయోగం లేని స్థలాలను రూరల్ ఏరియాస్, పట్టణాలు టౌన్స్‌లో అయితే డివొటి సిస్టం ద్వారా, అదేవిధంగా పెద్ద పెద్ద కార్పొరేషన్ ఏరియాస్‌లో, యింపార్టెంట్ ప్లేసెస్‌లో బివొటి అనే సిస్టం ద్వారా చేయాలని 2001లో రిజొల్యూషన్ చేశారు. ఏ పద్ధతిలో స్థలాలను కేటాయించాలనే విషయంలో ఆనాడు కొన్ని ప్రమాణాలను నిర్దేశించారు.బివొటి, డివొటి సిస్టమ్స్‌కి సంబంధించి కొన్ని గైడ్‌లైన్స్ పెట్టారు. డివొటి సిస్టం ద్వారా అయితే లోకల్ టెండర్స్, బివొటి సిస్టం ద్వారా అవుతే గ్లోబల్ టెండర్స్ పిలవడం జరుగుతుంది. ఎవరికి బడితే వారికి నామినేషన్ ద్వారా యివ్వడానికి ఈ విధానాలలో వీలు కాదు. ఆర్‌టిసి సంస్థకు లాభాలు తీసుకురావడానికి చేసిన నిర్ణయంలో భాగంగా నిరర్థకంగా వున్న స్థలాలను బిజినెస్ కాంప్లెక్స్ రూపంలో యిచ్చి వాటి ద్వారా వచ్చే అద్దెలు ఆర్‌టిసికి జమచేసి ఎస్టాబ్లిష్‌మెంట్ ఎక్స్‌పెండిచర్‌ను మీట్ కావడం కోసం చేయడం జరిగింది. అంతే తప్ప ఆశ్రిత పక్షపాతం వహించడానికి అవకాశం లేదు. డివొటి, బివొటి ,

రెండింటికి గైడ్‌లైన్స్ వున్నాయి. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం టెండర్స్ పిలిచి నిర్ధారించడం జరుగుతుంది తప్ప నామినేషన్ విధానంలో యివ్వడానికి వీలులేదు. దీనికి ఆల్‌రెడీ ఒక కమిటీ వుంది.

## దేవాదుల ప్రాజెక్టు రెండవ దశ పనులలో పంపులను ఉపయోగించుట

ప్రశ్న నెం . 46 (5182 )

సర్వశ్రీ యన్. జనార్దనరెడ్డి (నాగర్‌కర్నూలు), శ్రీ యస్. మారుతి (చొప్పదండి) –గౌరవనీయులైన భారీ సాగునీటి, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) దేవాదుల ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణం పనులకు సంబంధించిన టెండర్లలో నిర్దిష్టంగా పేర్కొన్న మార్కులు గల పంపులు, మోటార్లు కాక వేరే ఇతరమయిన వాటిని కాంట్రాక్టర్లు ఉపయోగించేందుకు అనుమతించినందున, కాంట్రాక్టర్లు లబ్ది పొందుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, కాంట్రాక్టర్లకు లబ్ది కల్పించిన అధికార్లపై చర్య తీసుకునే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్న విషయం వాస్తవమేనా?

**భారీ సాగునీటి శాఖా మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య): అధ్యక్షా,**

అ) జె. చొక్కారావు గోదావరి ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు రెండవ దశ పనులు చేపట్టేందుకు విజయవంతమైన బిడ్డర్స్ అయిన మెసర్స్ హెచ్.సి.సి. – ఎన్.సి.సి ( జె.వి ) వారు రెండవ దశ పనులకు సంబంధించిన ఎలక్ట్రో మెకానికల్ పరికరాలు, సబ్ స్టేషన్ సరఫరా చేసి , వాటిని స్థాపించి, టెస్టింగు చేయడం కోసం రు. 284.56 కోట్ల మొత్తాన్ని కోట్ చేశారు. పంపులు, మోటార్లు, తత్ సంబంధమైన పరికరాలను సరఫరా చేయడం కోసం మెసర్స్ జ్యోతి లిమిటెడ్ వారితో తాము అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని మెసర్స్ హెచ్.సి.సి. – ఎన్.సి.సి. (జె.వి. ) వారు సమర్పించిన బిడ్స్‌లో తెలియజేశారు. ఏజన్సీ ఎలక్ట్రో మెకానికల్ పరికరాలను సరఫరా చేసే దశకు ప్రస్థతం పనులు చేరుకోలేదు. చెల్లింపుల కోసం బిడ్ పత్రాలతో పంపిన ప్రమాణాల ప్రకారం ఎలక్ట్రో మెకానికల్ పరికరాలను మాత్రమే శాఖ ఆమోదిస్తుంది.

దేవాదుల ప్రాజెక్ట్ రెండవ దశ పనులకు సంబంధించి టెండర్‌లో నిర్దిష్టపరిచిన ప్రమాణాల ప్రకారం పంపులు, మోటార్లను ఉపయోగించేందుకు శాఖ ఏజన్సీని అనుమతిస్తుంది.

ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ యస్. మారుతి: అధ్యక్షా, గోదావరి లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్, ఫేజ్ – II , టెండర్స్‌కి సంబంధించి మెసర్స్ హెచ్‌సిసి – యన్‌సిసి ( జాయింట్ వెంచర్ ) సక్సెస్‌ఫుల్ బిడ్డర్స్ అని మంత్రిగారు జవాబులో చెప్పారు. నిజానికి ఈ కంపెనీకి ఈ వర్క్ యివ్వడంలో చాలా అవకతవకలు జరిగినట్లు పత్రికల్లో వచ్చింది. ప్రజలలో అనుమానాలు ఏర్పడ్డాయి. సాంకేతికంగా సరియగు ప్రమాణాలు లేవనేది సారాంశం . ముఖ్యంగా యిదే

జాయింట్ వెంచర్ ఎల్లంపల్లి ప్రాజెక్ట్ , యన్‌టిపిసిలో టెండర్స్ పెడితే వీరు యల్ – వన్ అయినప్పటికీ, వీరికి అర్హత లేదని రిజెక్ట్ చేయడం జరిగింది. ఇక్కడేమో వారు సక్సెస్‌ఫుల్ అయ్యారంటున్నారు. మంత్రిగారిని తమ ద్వారా కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాను. 1. జియల్‌ఐయస్ , స్టేజ్ – II లో ఎలాంటి పైపులు కావాలని మీరు టెండర్ డాక్యుమెంట్స్‌లో నిర్దేశించారు? 2 . అర్హులని పేర్కొన్నప్పుడు ఈయొక్క బిడ్డర్స్, కాంట్రాక్టర్స్ కావలసిన పైపులు యిదివరకే సప్లయ్ చేసే ఏర్పాటు చేసి , ఫంక్షన్ చేసినట్లు వారికి ఎక్స్‌పీరియన్స్ వున్నట్లు చూపించవలసింది. దీనిలో ఒక ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికేట్ కూడా యివ్వవలసి వుంటుంది. ఆ సర్టిఫికేట్ యిచ్చారా? ఎలక్ట్రో మెకానికల్ వర్క్స్ కొరకు కన్సల్టెంట్స్‌ను మీరు ఫిక్స్ చేశారు. ఆ కన్సల్టెంట్స్ వీరికి అర్హత లేదని చెప్పారా? 3. ఎఫిషియన్సీని బట్టి ఎనర్జీ లోడింగ్ మోటర్ వుంటుంది. ఆ విషయం మీరే నిబంధనల్లో పేర్కొన్నారు. ఎనర్జీ లోడింగ్ కొరకు రు. 56.6 కోట్లు అదనంగా టెండర్‌లో యాడ్ చేయాలని నిర్దేశించారా, లేదా? అటువంటప్పుడు వీరి టెండర్ కాస్ట్ ఎంత వుంటుంది? ఎలిజిబిలిటీ వుంటుందా, లేదా అనేది కూడా చూడవలసి వుంటుంది. ఇదే టెండర్‌లో ఐవిసిఆర్‌యల్ , నవయుగ వారు డేటా షీట్ నింపలేదని టెండర్ రిజెక్ట్ చేశారు. కల్వకుర్తి – స్టేజ్ – I I లో డేటా షీట్ నింపకుండా టెండర్ యాక్సెప్ట్ చేశారు. ఏ విధంగా సక్రమంగా చేయలేదనేది వివరంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఉ.10.20

SRI PONNALA LAKSHMAIAH: The questions are too technical, but I will try to answer to the best possible extent.

MR. SPEAKER: You try to simplify it.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, అవకతవకలు జరిగినట్లుగా పత్రికల్లో వార్తలు వచ్చాయని ప్రస్తావించారు. అవకతవకలు ఏమీ జరగలేదు సార్. జిఎల్‌ఐఎస్‌కు సంబంధించి ఎక్సిపీరియన్స్ సర్టిఫికేట్ ఇచ్చారా అని అడిగారు. Experience certificate ఇచ్చారు. తరువాత, ఐవిసిఆర్‌ఎల్, కెఎల్‌ఎస్ గురించి అడిగారు. ప్రస్తుతం నా దగ్గర సమాచారం లేదు. వారిని పిలిపించి, ఆ సమాచారం ఇస్తాను. అదే విధంగా హెచ్‌సిసి–ఎన్‌సిసి (జాయింట్ వెంచర్) వారు బిడ్‌లో సమర్పించిన విధంగా జ్యోతి పంప్స్ వారితో ఎంఓయు కుదుర్చుకున్నారు. దాని ప్రకారం, Jhyothi Pumps Limited is an engineering manufacturing company having experience in manufacture and erection of OM&F pumping system and is also in a position to undertake, supply and service of electro mechnical equipment under the said Project. తరువాత స్పెసిఫికేషన్స్ ఆధారంగానే, ఎంఓయు ప్రకారం వాళ్లు సప్లయ్ చేసే విధంగా ప్రభుత్వం చూస్తుంది. మొదట్లో ఎంఓయు పరిశీలించింది. ఆ తరువాత ప్రమాణాలకనుగుణంగా డిజైన్ ప్యారామీటర్స్ ఉన్నాయా లేదా చూస్తుంది. ఆ తరువాత, టెస్టింగు కోసం పంపిస్తారు. ఆ తరువాత ఒప్పందాల మేరకు పని పూర్తి చేయించబడుతుంది. ఎక్విప్‌మెంట్ సరఫరా చేయబడుతుంది. దీంట్లో design manufacturing, construction, short testing, erection, commissioning, PG testing of O&M electrical equipment under the said project, the afore-mentioned sub contract shall be executed as per the specifications mentioned in the bid/tender as per the requirement of the employer to the said project on the terms mutually agreed by the

parties. ఇందులో ఏ మాత్రం అవకతవకలకు అవకాశం లేదు. బిడ్ డాక్యుమెంట్‌లో ఉన్న స్పెసిఫికేషన్స్‌కు అనుగుణంగా పంపులను సరఫరా చేయడం జరుగుతుందని మాత్రం స్పష్టంగా చెప్పగల్గుతాను.

శ్రీ ఎస్. మారుతి : సార్, నేను అడిగిన ఒక్క సప్లిమెంటరీకి సమాధానం రాలేదు....

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఎస్.....మారుతిగారు అడగండి.

శ్రీ ఎస్. మారుతి : సార్, నా దగ్గర టెండరు డాక్యుమెంట్లు ఉన్నాయి. ఎటువంటి పంప్స్ కావాలని అడిగితే, వాల్యూడ్ పంప్స్ కావాలన్నారు. అయితే అందులో జ్యోతి పంప్స్ వారికి ఎక్స్‌పీరియన్స్ లేదు. వారు ఎన్నడూ ఇటువంటి పంప్స్‌ను తయారు చేయలేదు, ఎరక్టు చేయలేదు. అందుకే ఎన్‌టిపిసి వారు వీరి యొక్క టెండరును రిజక్టు చేశారు. అటువంటప్పుడు ఆ కంపెనీని ఇక్కడ ఎందుకు తీసుకున్నారు? రెండవది, ఎనర్జీ లోడింగ్ గురించి చెప్పనే లేదు మంత్రిగారు. మీరే డాక్యుమెంట్‌లో పెట్టుకున్నారు ఎనర్జీ లోడింగ్ గురించి. రెండు లక్షలు పర్ కిలోవాట్ అని. దాని ప్రకారం చేయాలి. మీరు అపాయింట్ చేసుకున్న కన్సల్టెంట్ కూడా ఖచ్చితంగా రూ.55.6 కోట్లు యాడ్ చేయాలని చెప్పారు. అది కనుక యాడ్ చేస్తే, 8 పర్సెంట్ వస్తుంది...

SRI PONNALA LAKSHMAIAH: As he said it is too technical in nature. I can't definitely answer because I don't have the information to that extent. But one thing I could tell him. Experience certificate was given by the contractor. So, ఆ ప్రశ్నకు సమాధానం వచిచంది. ఎం.ఓ.యు. ప్రకారం వారు ఏమి మ్యానుఫ్యాక్చర్ చేస్తారు అని కాకుండా, మన స్పెసిఫికేషన్స్‌కు అనుగుణంగా ఎక్విప్‌మెంట్ సరఫరా చేయడానికి మాత్రమే ఒప్పందాలున్నాయి. గతంలో దేవాదుల ఫేజ్ 1లో ఎవరు ఎవరితో ఒప్పందాలు చేసుకున్నారో, వారు పంపులను జపాన్‌లో, మోటార్లను బ్రెజిల్‌లో తయారుచేయించుకుని ఇస్తున్నారు. ఈ బాధ్యతలు ఇలా ఉంటే, వారు experience certificate ఇచ్చారా లేదా అంటే ఇచ్చారన్నాను. ఆ మేరకు వారు ఫీల్డ్‌లో ఉన్నారా లేదా అంటే, ఉన్నారని చెప్పాను. స్పెసిఫికేషన్స్ ప్రకారం ఎక్విప్‌మెంట్ సరఫరా చేయడానికి వారు ఒప్పుకున్నారు. దాని ప్రకారమే చేపట్టడం జరుగుతుంది. తరువాత, they need not manufacture. They can collaborate with any other Agency as I said earlier. Even for Energy Loading, because it is too technical, I am not aware of that particular point. But the information that I got from the department is that even for energy loading, the company became eligible. There is nothing hanky panky. It is very clear.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్ : 3 కోట్ల రూపాయల మేరకు .........

MR. SPEAKER: He says, as per the norms, they are eligible. The question you have raised is about eligibility of the company. The Minister says that it is eligible as per the Government report. If you have any grievance, you may come in another form.

## నిజామాబాదు జిల్లాలో అదనపు పోషకాహార కార్యక్రమం క్రింద చేసిన కొనుగోళ్లలో అవకతవకలు

ప్రశ్న నెం. 47 (4860)

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు) – గౌ. పాఠశాల విద్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ వికలాంగ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) నిజామాబాదు జిల్లాలో ఐసిడిఎస్ ప్రాజెక్టుకు చెందిన అంగన్‌వాడీ కేంద్రాలలో అదనపు పౌష్టికాహార కార్యక్రమం (ఎన్ఎన్‌పి)కోసం చేసిన కొనుగోళ్లలో అవకతవకలు చోటు చేసుకున్న విషయం వాస్తవమేనా?

(ఆ) గత ఆర్థిక సంవత్సరంలోని కొనుగోళ్ల కోసం విడుదల చేసిన నిధులను 2004-05 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొనుగోళ్లకు చూపించిన విషయం వాస్తవమేనా?

(ఇ) విజిలెన్స్ అధికారులు నిజామాబాదులోని ఐసిడిఎస్ కార్యాలయంపై దాడి చేసి, రికార్డులను స్వాధీనపర్చుకున్న విషయం కూడా వాస్తవమేనా? అయితే దానిపై తీసుకున్న చర్య ఏమిటి?

**పాఠశాల విద్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ వికలాంగ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎస్.రాజ్యలక్ష్మి ):**

(అ) లేదండీ

(ఆ) లేదండీ

(ఇ) లేదండీ

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బిల్లులు, ఓచర్లు లేకుండానే ఒక కంట్రాక్టరు కోసం 15 లక్షల రూ.లు పైగా విలువ గల సరుకుల్ని కొనుగోలు చేసినట్లుగా బిల్లులు సృష్టించారు. దాంతో విజిలెన్స్ వారు కూడా దాడి చేయడం జరిగింది. ఆ దాడిలో మీకు ఏమైనా దొరికాయా లేదా? ఈ విషయంపై మీరు ఒక సీనియర్ ఐఏఎస్ ఆఫీసరును వేసి విచారణ జరుపుతారా?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో 2004-05 సం.లో జీలకర్ర, ఆవాలు, ఎండుమిరపకాయలను అదనపు మోతాదులో కొనుగోలు చేసిన విషయం వాస్తవమే. అయితే ఈ కొనుగోళ్లు గత సంవత్సరం అంటే 2003-04 బడ్జెట్ నుండి కాక, 2004-05 సంవత్సరంలోనే అదనపు బడ్జెట్ నిధుల నుండి మాత్రమే కొనుగోలు చేయడం జరిగింది. ఈ విషయం మీద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం వారు విచారించి సంవత్సరంలో అవసరానికి మించి రూ.6,61,298 లకు ఎక్కువగా కొనుగోళ్లు జరిగాయని నిర్ధారించడం జరిగింది. దీనిపై సంబంధిత ప్రాజెక్టు డైరక్టర్ మీద ఛార్జెస్ ఫ్రేమ్ చేయడం జరిగింది. వారి

సంజాయిషీ వచ్చిన తరువాత దానిపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులైన వారి మీద తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

## డిగ్రీ, జూనియర్ కళాశాలలకు పక్కాభవనాలు

ప్రశ్న నెం. 48(5182)

సర్వశ్రీ/శ్రీమతి పి. కేశవ్ (ఉరవకొండ), ఎల్.లలిత కుమారి(పలమనేరు), వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), సిహెచ్.అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం), పి. అరుణ (గజపతినగరం), సిహెచ్.రమేష్ బాబు(ఎల్లవరం) – గౌ.ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) రాష్ట్రంలో అనేక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు, జూనియర్ కళాశాలలకు పక్కా భవనాలు లేని విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, కళాశాలలన్నింటికి అన్ని వసతులతో భవనాలను నిర్మించేందుకు అంచనా వేసిన నిధులు ఎంత?

(ఇ) ఇట్టి నిర్మాణాల కోసం నిధులను కేటాయించేందుకు ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

(ఈ) అయితే, ఎప్పటిలోగా అన్ని సౌకర్యాలు గల వసతిని కల్పించడమవుతుంది?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు):**

(అ) అవునండీ

(ఆ) పక్కా భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల కోసం గాను రూ. 185.00 కోట్ల మొత్తం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల కోసం గాను రూ.150.00 కోట్లు అవసరమవుతాయి.

(ఇ) అవునండీ

(ఈ) రాబోవు 5 సంవత్సరాలలో అవసరమయిన వసతిని కల్పించడమవుతుందని ఆశించడమయింది.

శ్రీ వి.నరేందర్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో సరైన వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక్కొక్క క్లాస్‌లో 180 మంది వరకు విద్యార్థులను చేర్చుకోవడం వల్ల చాలా ఇబ్బంది కల్గుతున్నది. రాష్ట్రంలో ఎన్ని డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఉన్నాయి? వాటిలో ఎన్నింటికి పక్కా భవనాలు ఉన్నాయి, ఎన్నింటికి లేవు ? గత సంవత్సరం బడ్జెట్‌లో 22 కోట్ల రూ.లు పెడితే, అందులో 11 కోట్ల రూ.లు మాత్రమే ఖర్చు అయ్యాయని చెపుతున్నారు. దాని గురించి చెప్పవలసిన అవసరం ఉంది. నాబార్డు నుండి కూడా నిధులు వచ్చాయని ఇంతకు ముందు మంత్రిగారు జవాబులో చెప్పారు. అయితే నాబార్డు నిధులను కూడా ఖర్చు పెట్టలేదని తెలుస్తోంది. నాబార్డు నుండి 30 కోట్ల రూ.లు వచ్చాయన్నారు. ప్లాన్ కింద 6 కోట్ల రూ.లు పెట్టారు. అందులో ఎంత ఖర్చు చేశారు? మూడవది, జూనియర్ కళాశాలలకు చాల వరకు

బిల్డింగులు లేక హైస్కూల్‌లో షిఫ్టు సిస్టమ్ పెట్టి నడిపిస్తున్నారు. అయితే వాటిలో కొన్ని రూమ్స్‌ను మాత్రమే జూ.కళాశాలలకు ఇవ్వడం వల్ల, కొన్ని సబ్జెక్ట్స్ హైస్కూల్‌లో ఉన్న రూమ్స్‌ల్లోనూ, మరి కొన్ని సబ్జెక్టులను ఊరికి రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కాలేజీల్లో చెపుతున్నారు. దాని వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు కేశవ్‌గారి నియోజకవర్గమైన ఉరవకొండలో మేజర్‌గా ఈ ప్రాబ్లమ్ ఉంది.
ఉ.10.30

ఇట్లాంటివి చాలా చోట్ల ఉన్నాయి. ఈవేళ పక్కా భవనాలు చాలా ఉన్నాయి.

రెండవది, డిగ్రీ కాలేజీలలో గాని, జూనియర్ కాలేజీలలో గాని టాయిలెట్స్, ల్యాబ్స్ వంటి సౌకర్యాలు లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారు. రెంటింటిలో కలిపి రూ.335 కోట్లు అవసరమని మంత్రి గారు జవాబు చెప్పారు. ఈ రూ.335 కోట్లతో వచ్చే 5 సంవత్సరాలలో చేస్తామని చెబుతున్నారు. దయచేసి, విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోంది కాబట్టి, ఇమీడియెట్‌గా టేకప్ చేసి, సౌకర్యాలు కల్పించాలి.

అలాగే మండలానికి ఒక డిగ్రీ కాలేజీ అంటున్నారు. దీని మీద క్లారిఫికేషను కావాలి. అవసరం ఉంది. ప్రతి చోట ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థుల సౌకర్యం కోసం మండలానికి ఒక డిగ్రీ కాలేజీ ఇవ్వాలి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : రాష్ట్రంలో 178 గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలు, 711 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. డిగ్రీ కాలేజీలకు సంబంధించి భవనాలు లేకుండా 6, పక్కా భవనాలు కచ్చా భవనాలు కలవి 3, పాక్షికంగా భవన వసతి కలవి 51, పక్కా బిల్డింగ్స్ ఉన్నా మౌలిక సదుపాయాలు లేనివి 118, మొత్తం 178 కాలేజీలు ఉన్నాయి. ఇందులో రూ.185 కోట్లు అవసరం అవుతాయని ప్రభుత్వం అంచనా వేసిందని చెప్పాను. 711 జూనియర్ కాలేజీలలో స్వంత భవనాలు గల జూనియర్ కాలేజీలు 404, జడ్‌పి హైస్కూలులో రన్ చేస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 273, డిగ్రీ కాలేజీలతో కలసి ఉన్నవి 34, తగిన వసతులు లేని ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 102. వీటికి గాను రూ.150 కోట్లు అవసరం అవుతాయని చెప్పాను. ఇదేదో ఈ సంవత్సరం కట్టిన బిల్డింగ్స్ కావు. గత 35 సంవత్సరాల నుంచి ఉన్నవి. ఇన్ని కాలేజీలు బిల్డింగ్స్ లేకుండా నడుస్తూ ఉంటే, దీని కోసం ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుని నాబార్డు వారికి రిప్రజెంట్ చేయించి అమౌంట్సు తీసుకువస్తే బాగుంటుందని గత సంవత్సరం అధికారంలోకి రాగానే నాబార్డుకి ప్రపోజల్సు పంపించారు. వాళ్లు దానికి అంగీకరించారు. అది గత 4 నెలల క్రితం రావడం వల్ల ఇమీడియెట్‌గా ఫైనాన్సులో పొజిషన్ కరెక్టుగా రాకపోవడం వల్ల ఈ సంవత్సరం మటుక్కి రూ.10.5 కోట్లు పెట్టారు. ఇంకో రూ.3 కోట్లు ఈ మార్చి నెల లోపున తీసుకురావడానికి ప్రయత్నం చే స్తాము. టోటల్‌గా రూ.13.5 కోట్లు జూనియర్ కాలేజీలకు ఈ సంవత్సరం కేటాయించడం జరుగుతుంది. బేలన్సు రూ.38 కోట్లు నాబార్డులో ఉంటుంది.

ఎమ్మెల్యేలకు నేను మనవి చేస్తున్నాను, ఏవైతే కాలేజీలకు శాంక్షను అవుతున్నాయో వాటి మీద ఇనీసియేషన్ తీసుకుని, బిల్డింగ్సు శాంక్షను అయినవి శాంక్షను అయినట్లుగా చేయించుకోగలిగితే, నాబార్డు

నుంచి ఇమీడియెట్‌గా రావడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఎమ్మెల్యేలు సహకరిస్తే వచ్చే సంవత్సరంలో వీలైనంతవరకూ ఈ రూ.38 కోట్లతో ప్లాన్ చేయడానికి అవకాశం ఉంటుంది. అట్లాగే డిగ్రీ కాలేజీలకు సంబంధించి, గత సంవత్సరం రూ.19.2 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం రూ.10.2 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇంకో రూ.9 కోట్లు ఈ నెలలో 3, 4 క్వార్టర్సులో రిలీజు కావాలసి ఉన్నాయి. అయితే ఈ సంవత్సరం రూ.9 అవుతుంది. టోటల్‌గా అన్నిటినీ ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్‌గా తీసుకోవడానికి ప్రభుత్వం కృషి చేసుంది. జూనియర్ కాలేజీలలో షిఫ్ట్ పద్ధతి మీద రన్ అవుతున్నవి వాటిని మా గవర్నమెంటు వచ్చేక తగ్గించడం జరిగింది. 388 కాలేజీలలో టాయిలెట్స్ నాబార్డు నుంచి వచ్చే వాటితో కట్టించడం జరిగింది. మొత్తం 245 కాలేజీలలో ఇంతకు ముందు ఎక్కడ బిల్డింగ్సు లేవో వాటిలో షిఫ్ట్ సిస్టం మీద రన్ ఎక్కడ రన్ అవుతున్నాయో వాటిని 84 కాలేజీలకు తగ్గించడం జరిగింది. వాటిలో మౌలిక సదుపాయాల కోసం ఆ విధంగా తగ్గించడం జరిగింది. వీటికి వచ్చే సంవత్సరం నుంచి నాబార్డు నిధులతో బిల్డింగ్సు కట్టి, షిఫ్టు సిస్టం రద్దు చేయడం జరుగుతుంది. అన్ని కాలేజీలకు స్వంత భవనాలను పూర్తిగా ఏర్పాటు చేయడానికి, జూనియర్, డిగ్రీ కాలేజీలకు అన్నిటికీ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## ఎన్.ఆర్.ఐ.ల సమస్యలపై అధ్యయనానికై కమిటి

ప్రశ్న నెం.49(4882)

సర్వశ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని), జె. రత్నాకర రావు(బుగ్గారం) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. ప్రధానంగా సౌదీ అరబ్ దేశాలలోని ఎన్ఆర్ఐ ల సమస్యలను అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమించిన విషయం వాస్తవమేనా ;

ఆ. అయితే, ఆ వివరాలేమిటి;

ఇ. ఆ ఉన్నత స్థాయి కమిటీ చేసిన సిఫారసులు ఏమిటి?

**క్రీడలు, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి( ముఖ్యమంత్రి గారి తరపున) (శ్రీ ఎం. సత్యనారాయణ రావు):**

అ. అవునండీ.

ఆ. సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ ఛైర్మనుగా క్రింద పేర్కొన్న సభ్యులతో ఎన్ఆర్ఐ స్టడీ గ్రూపును ఏర్పాటు చేయడమయింది :

1. శ్రీ లీలాధర్‌రావు, ఎన్ఆర్ఐ, యు.ఎస్.ఎ, పొన్నూరు గ్రామం, గుంటూరు జిల్లా – సభ్యుడు.
2. శ్రీ అఫ్సర్ ఫహీమ్, ఎన్ఆర్ఐ, గల్ఫ్ అండ్ సౌదీ దేశాలు –– సభ్యుడు

3. కీ.శే. సూర్యనారాయణ రాజు కుమారుడు శ్రీ రాజు ఇందుర్తి, 3407, బెల్ మెంట్ టెర్రేస్ (టిఆర్), ఫ్రీమింట్, కాలిఫోర్నియా సత్యం సిటీ సెంటర్, బేగంపేట నివాసి -- సభ్యుడు
4. సాధనా సీలమ్, 4643, మొహర్ ఆవె, ప్లె-సంటెన్, సిఎ - 94566 నివాసి -- సభ్యుడు.

సమావేశాలను నిర్వహించడానికి ప్రధాన పరిపాలన శాఖ ఉప కార్యదర్శి (ప్రొటోకాల్)ను ఎన్ఆర్ఐ కమిటీకి కన్వీనరుగా నామినేట్ చేయడమయింది.

ఇ. ఎన్ఆర్ఐ స్టడీ గ్రూపు కేరళ, సౌదీ అరబ్ దేశాలను సందర్శించి కొన్ని సిఫారసులు చేసింది. ఆ సిఫారసులను దీనికి గల 1వ, 2వ అనుబంధాలలో సభా సమక్షంలో ఉంచడమయింది.

అధ్యక్షా, అన్నీ చదవాలంటే పెద్ద గా ఉంది. కావాలంటే సమాచారం రెడీగా ఉంది. అయితే ఒక్క విషయం. ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటే బాగుంటుంది. ముఖ్యమంత్రి గారు చాలా చక్కగా ఈ కమిటీని వేయడం జరిగింది. ఇది కేరళలో 1996లో చేశారు. అది మోడల్ అయింది. కేరళ వెళ్లి షబ్బీర్ గారు చూసి వచ్చారు. నేను కేరళకి ఇన్‌ఛార్జిగా ఉన్నపుడు పోయి చూశాను. ఏ విధంగా డబ్బు ఖర్చు చేస్తున్నారో చూశాము. దీనికి మీరు అనుమతి ఇస్తే, వేరే రూపంలో డిస్కషను తీసుకువస్తే బాగుంటుందని నా సూచన.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు చెప్పిన విధంగా చాలా సమస్యలతో కూడుకున్న ప్రవాస ఆంధ్రుల గురించిన అంశం ఇది. ఒక అరగంట డిస్కషను ఉంటే అవసరమైన సమాచారం వస్తుంది. కాబట్టి ప్రత్యేక డిస్కషనుకు అవకాశం ఇస్తే బాగుంటుందని వారు ఆలోచన చేశారు. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు తీసుకుంటున్న పలు నిర్ణయాలను కూడా వివరించడానికి వీలుగా ఉంటుంది. If you can allow Half an Hour Discussion on the subject, it would be better in view of the importance of this subject.

శ్రీ ఎం. సత్యనారాయణ రావు : అధ్యక్షా, నా అభిప్రాయమూ అదే. నా వద్ద సమాచారం ఉంది. It will take 15 minutes time.

MR.SPEAKER: He has subscribed your demand and I will fix up the time during the course of the discussion on the Demands.

శ్రీ ఎం. సత్యనారాయణ రావు : కాపీ తయారు కాలేదు. వచ్చేక పంపిస్తాను.

MR.SPEAKER: The relevant information would be provided to the Members concerned.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : ఈ సమస్య మీకు కూడా ప్రత్యక్షంగా తెలుసు అధ్యక్షా. మీ నియోజవర్గం నుంచి చాలా మంది మస్కట్ వంటి గల్ఫ్ దేశాలకు వెడుతున్నారు. అందుకోసం ఈ అంశాన్ని డిమాండ్సులో తీసుకుంటే నాలుగైదు అంశాలు ఉంటాయి కాబట్టి అలాకాకుండా, నెక్స్ట్ వీక్‌లో తీసుకుంటే, so that this subject can be taken-up for discussion.

MR.SPEAKER: I will decide the time and date in consultation with the Floor Leaders.

## కరీంనగర్ జిల్లాలో జూనియర్ కళాశాలల స్థాపన

ప్రశ్న నెం. 50 (4420)

శ్రీ కె. ఈశ్వర్ (మేడారం) – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) కరీంనగరు జిల్లా, మేడారం నియోజకవర్గంలోని జూలపల్లి, ధర్మారం, వెలగటూరు, రామగుండంలోని ఐదు గ్రామీణ మండలాల పరిధిలోపల ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏవీ లేని విషయం వస్తావమేనా ;

ఆ) అయితే, గ్రామీణ విద్యార్థులకు కళాశాల విద్యను అందుబాటులోకి తేవడానికి వీలుగా ఇట్టి గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఏవైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా?

ఇ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు):**

అ) లేదండీ. కరీంనగర్ జిల్లా రామగుండం మండలం, గోదావరి ఖనిలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి వంతున రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి.

ఆ మరియు ఇ) ప్రస్తుతం అట్టి ప్రతిపాదనలు ఏవి లేవు.

ఉ . 10 . 40

శ్రీ కె . ఈశ్వర్ : అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో ఉన్న మేడారం ఎస్ .సి . నియోజకవర్గానికి సంబంధించిన ఈ ప్రశ్న అడగడం జరిగింది . మేడారం నియోజకవర్గంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం దాదాపు 3 లక్షల 50 వేల జనాభాతో కూడి ఉంది . ఇక్కడ కేవలం ఒక బాయిస్ జూనియర్ కాలేజ్, ఒక గరల్స్ జూనియర్ కాలేజ్ మాత్రమే ఉన్నాయి . గోదావరి ఖని పట్టణంలో ఏన్నో ప్రైవేటు కాలేజ్‌లు వున్నాయి . ప్రభుత్వపరంగా ఏర్పాటుచేసిన ఈ కాలేజ్‌లు మా గోదావరిఖని పట్టణానికి సరిపోవడంలేదు . ఇది నేను పర్టిక్యులర్‌గా అడిగిన ప్రశ్న . మేడారం నియోజకవర్గానికి సంబంధించిన 5 మండలాల్లో గ్రామీణ ప్రాంతాలైన ఈ మండలాల్లో ఒక్క జూనియర్ కాలేజ్ కూడా లేదు . గోదావరి ఖని

దగ్గర వున్న కాలేజ్‌కు ఆ గ్రామాలకు దాదాపు 50 కిలోమీటర్ల దూరం ఉంది . కాబట్టి అక్కడనుండి ఇక్కడకు పోవడం, ఇక్కడనుండి అక్కడకు పోవడం బాలురకు గానీ, బాలికలకు గానీ చాలా ఇబ్బందికరంగా ఉంది . ఆ ప్రాంతంలో కొత్త కాలేజ్‌లకు తప్పనిసరిగా ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది . గతంలో ప్రభుత్వం ప్రకటించిన 300 మంది విద్యార్థులకు లేక మండలానికి ఒక జూనియర్ కాలేజ్ ఇవ్వాలనే ప్రతిపాదన గతంలో ఉంది . కరీంనగర్ జిల్లాకు 57 మండలాలు ఉంటే, ప్రభుత్వ కాలేజ్‌లు చూచినపుడు 38 మాత్రమే ఉన్నాయి . చాలా మండలాల్లో గ్రామీణ ప్రాంతాలలో జూనియర్ కాలేజ్‌లు లేవు . ఎయిడెడ్ కాలేజ్‌లు ప్రభుత్వపరంగా లేవు . ఇతర జిల్లాలతో పోలిస్తే కరీంనగర్ జిల్లాకు ఒక ఎయిడెడ్ కాలేజ్ ఉంది . అలాగే తెలంగాణా ప్రాంతంలోని ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క ఎయిడెడ్ కాలేజ్ లేదు .

మిస్టర్ స్పీకర్ : ఈశ్వర్‌గారూ, మేడారంతో మొదలుపెట్టారు . కరీంనగర్, ఆదిలాబాద్ గురించి మాట్లాడుతున్నారు . అయామ్ సారీ, ప్రశ్న స్పెసిఫిక్‌గా అడిగారు . మీ నియోజకవర్గానికి చెందిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెబుతారు .

శ్రీ పి . వెంకటేశ్వర రావు : అధ్యక్షా, మండలానికి ఒక కాలేజ్ శాంక్షన్ చేయాలనే ప్రతిపాదన మీ జూలపల్లిలో ఇన్సెంటివ్ కాలేజ్ ప్రతిపాదన ఉంది . జూలపల్లి,లో 2001-02 లో శాంక్షన్ చేశాము . విద్యార్థుల సంఖ్య 30 కి రావడం వలన 2003-04 లలో ఆ కాలేజ్ మూతపడింది . ప్రస్తుతం రన్ కావడంలేదు . ఇన్సెంటివ్ కాలేజ్ ధర్మారంలో 2003 - 04లో ప్రారంభించితే మొట్టమొదట 113 మంది, రెండవ సంవత్సరం 196 మంది, మూడవ సంవత్సరం లో 258 మంది వచ్చి ఆ కాలేజ్ నడుస్తున్నది . దానికి మూడవ సంవత్సరం నుండి ప్రతి విద్యార్థికి రు . 1000 శాంక్షన్ చేసి మొదటి సంవత్సరం ధర్మారంలో రు . 79 వేలు, రెండవ సంవత్సరం రు . 44 వేలు, మూడవ సంవత్సరం రు . 99,840 లు శాంక్షన్ చేశారు . వెలగటూరు లో 68 మంది విద్యార్థులు ఉన్నారు . ఇన్సెంటివ్ కాలేజ్‌లు లేని మండలాల్లో జూలపల్లి మండలంలో 3 ఏర్పాటుచేశాము . మిగతా రెండు కాలేజ్‌లు రన్ అవుతున్నాయి . ఇందులో ప్రభుత్వ భాగస్వామ్యం ఉంది . కొత్త కాలేజ్‌లు ప్రారంభించే ప్రతిపాదన లేదు కాబట్టి ఈ చర్య తీసుకున్నాము . ఇందులో విద్యార్థులు బాగానే వస్తున్నారు కాబట్టి ఆ రకంగా మెయిన్‌టెయిన్ చేస్తున్నాము .

# స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## ఇసుక, నల్లరాళ్ల అక్రమ రవాణా

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.50–ఎ(5321 హెచ్ )

సర్వశ్రీ ఎ ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్), గాలి ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు), డి . శ్రీధర్‌బాబు, వి సునీతా లక్ష్మా రెడ్డి (నర్సాపూర్), బి సారయ్య (వరంగల్)– గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) కొంతమంది వ్యాపారస్థులు పెద్దఎత్తున గ్రానైటు, ఇసుక తదితర సామగ్రిని అక్రమంగా తరలించుకుపోయి, ప్రభుత్వానికి అధికమొత్తంలో ఆదాయనష్టానికి కారణమవుతున్న విషయం వాస్తవమేనా ?

ఆ) వ్యాపారస్థులు, ట్రాన్‌పోర్టర్లు ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై సెస్సును చెల్లించడం లేని విషయం వాస్తవమేనా ?

ఇ) విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కరీంనగర్, ఆదిలాబాదు, వరంగల్లు, ఖమ్మం, చిత్తూరు, కడప, మెదక్, రాష్ట్రంలో తదితర ప్రాంతాలలో సుమారు 400 కేసులు రిజిస్టరు చేసిన విషయం కూడా వాస్తమేనా ?

ఈ) అయితే, ఈ విషయమై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి పి . సబితా ఇంద్రారెడ్డి):**

అ) లేదండీ, అయితే చెల్లుబాటు అయ్యే పర్మిట్లు లేకుండా గనుల త్రవ్వకం, ఖనిజాల తరలింపు కేసులను బయటపెట్టేందుకోసం శాఖాధికారులు అలాగే విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారులు రెగ్యులర్ తలనిఖీలను నిర్వహిస్తున్నారు . ఇసుక విషయమై, గనుల త్రవ్వకం తరలింపు నిబంధనలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అమలుపరుస్తున్నదని తెలియజేయడమయింది .

ఆ) అవునండీ , సీనరేజ్ ఎగవేసిన కొన్ని కేసులను శాఖ గుర్తించింది .

ఇ) అవునండీ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ 395 కేసులను రిజిస్టరు చేసింది . వాటి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి .

కరీంనగర్ (51 ), ఆదిలాబాద్ (9), వరంగల్లు (47), ఖమ్మం (51), చిత్తూరు (102 ) కడప(30), మెదక్ (28 ), ఇతర జిల్లాలు (77) .

ఈ) శాఖ ఇదివరకే చర్య ప్రారంభించి, 1966, ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా ఖనిజరాయితీ నియమావళి 1960, ఖనిజ రాయితీ నియమావళి క్రింద రు . 1 . 07 కోట్ల ఖనిజ ఆదాయాన్ని వసూలు చేసింది . పై

మొత్తానికి అదనంగా శాఖ అక్రమ రవాణా, గనుల త్రవ్వకందార్ల నుండి రు . 7 .66 కోట్ల ఆదాయాన్ని కూడా వసూలు చేసింది .

శ్రీ ఎ . ఇంద్రకరణ్ రెడ్డి : అధ్యక్షా, ఈ ఇల్లీగల్ ఇసుక ట్రాన్స్‌పోర్టేషన్ భారీగా పర్మిషన్ లేకుండా పెద్దఎత్తున క్వారీలలో పెద్ద వ్యాపారవేత్తలు వెనుక ఉండి తరలించడం మూలంగా అక్కడ వున్న రైతులకు భూగర్భ జలాలు అంతరించి నీటి సమస్య వస్తున్నది . ప్రభుత్వానికి పెద్దఎత్తున ఆదాయం గండిపడుతున్నది . సంవత్సరానికి రు . 30, 35 కోట్ల వరకు ఆదాయం ఉంటే కనీసం రు . 6, 7 కోట్లు తగ్గిపోవడం జరుగుతున్నది . ప్రభుత్వ నోటిఫై చేసిన ఇసుక తీసే ప్రాంతాలు ఉన్నాయి, వీటిలో కొన్నింటికి అనుమతి ఇచ్చారు . మిగిలినవి ఇల్లీగల్‌గా చేసి కోట్లు గడిస్తున్నారు . దీనిని ప్రభుత్వం తక్షణమే అరికట్టి భూగర్భ జలాలు అంతరించి పోకుండా రైతులకు న్యాయం చేయవలసి ఉంది . ఇసుకకు సంబంధించి హైదరాబాద్‌కు ఇండ్ల నిర్మాణం గురించి రోజుకు సుమారు 5, 6 వందల లారీలు గ్రామీణ ప్రాంతాల నుండి రావడం జరుగుతున్నది . ఇసుక బదులు ఇండ్ల నిర్మాణంలో వేరే ఆల్టర్నేటివ్ ఉపయోగించేందుకు ప్రభుత్వం కొత్త టెక్నాలజీ ఉపయోగించేందుకు కృషిచేయాలలనీ, ఇసుక నియంత్రించే విధంగా ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతున్నాను .

శ్రీ జి . ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, గ్రానైట్ చిత్తూరు జిల్లాలో ఎక్కువగా ఉంది . అది మాకు కర్ణాటక, తమిళనాడు బార్డరుగా ఉంది కాబట్టి వైట్, బ్లాక్, కలర్ గ్రానైట్, ఖమ్మం, ఒంగోలు, వరంగల్ జిల్లాల్లో ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ గ్రానైట్ వలన ఇల్లీగల్‌గా కోట్లు గడిస్తున్నారు . విజిలెన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు పది కేసులకు ఒక్కటి గానీ పట్టడంలేదు . కేసులు పెడితే సిబ్బంది , అధికారులు డబ్బులు తీసుకుని అక్కడక్కడ ఒక్క కేసు పెడుతున్నారు . పెట్టిన కేసు సెక్రటేరియట్ దగ్గరకు వచ్చిన తరువాత రాయితీ ఇచ్చి, పెనాల్టీ తగ్గించి 395 కేసులకు రు . 35 కోట్లు వచ్చే విధంగా లీజు హోల్డర్లు ఇష్టారాజ్యంగా నడుపుతున్నారు . దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందా ? ఏ విధంగా కంట్రోల్ చేస్తున్నారు ? సీనరేజ్ ట్యాక్స్ లేకుండా కర్ణాటక, తమిళనాడులకు పోతున్నది . అక్కడ నుండి చెన్నై హార్బరు నుండి ఎక్స్‌పోర్టు అవుతున్నది . దీనిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ?

శ్రీమతి వి . సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో చాలామంది వ్యాపారస్థులు రంగురాళ్ల త్రవ్వకం నిర్వహించి వాటిని అక్రమంగా రవాణా చేయడం జరుగుతున్నది . ఈ విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా ? దీనివలన ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రావడంలేదు . ఇందులో విజిలెన్స్ అధికారులు ఈ అక్రమ రవాణాపై అనేక కేసులు బుక్‌చేస్తున్నా, ప్రభుత్వానికి సీనరేజ్ చార్జీలు రావలసినదానికంటే 5 రెట్లు తక్కువగా వస్తున్నది . ఈ విధంగా ఆదాయం తగ్గుతున్నది అనే విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా ?

ఉ.10.50

వసూలు చేసిన సీనరేజ్ ఛార్జెస్‌ను ఆ జిల్లాలలో డవలప్‌మెంటల్ యాక్టివిటీస్ టేకప్ చేయడానికి వినియోగించే అవకాశం వుందా ?

డా. జి.కుతూహలమ్మ (వేపంజరి): అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో అక్రమ రవాణా జరుగుతోందా అంటే లేదని అన్నారు. కాని చెల్లుబాటయ్యే పర్మిట్‌లు లేకుండా వున్న దానివల్ల ఇట్లా అక్రమ రవాణా జరుగుతోందని ఒప్పుకోకనే ఒప్పుకున్నట్లుగా వుంది మంత్రిగారి జవాబు. చెల్లుబాటు అయ్యేలా ఎందుకు పర్మిషన్లు ఇవ్వకూడదు ? నీటి మట్టం తగ్గిపోయి, తేమ ఇంకిపోవడం వల్ల గ్రౌండ్ వాటర్ లెవెల్ తగ్గిపోతుందని పర్మిషన్లు ఇవ్వలేదని అంటున్నారు. గృహ నిర్మాణాలకు కాని, ప్రభుత్వ భవనాల నిర్మాణానికి కాని ఇసుకను తరలించుకొని పోతూనే వున్నారు. అటువంటపుడు పంచాయతీ స్థాయిలోను, మండల స్థాయిలోనూ వేలం వేసే పద్ధతి గతంలో వుండేది కాబట్టి, అదే విధంగా ఇప్పుడు కూడా చేసినట్లయితే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని తమరి ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

అట్లాగే గనుల గురించి మంత్రి గారు చెబుతూ, అక్రమ క్వారీయింగ్‌గు సంబంధించి చిత్తూరు జిల్లాలోనే 102 కేసులు బుక్ అయ్యాయని చెప్పారు. మా దగ్గర హైవేకు ఇరువైపులా అలంకరణార్థం గ్రానైట్ వేస్టేజ్ రాళ్లను తీసుకొచ్చి పెడుతున్నందువల్ల, హైవే మీద యాక్సిడెంట్లు జరిగినపుడు వారు ఆ రోడ్ల ప్రక్కకు పడినపుడు వారి తలలకు తీవ్ర గాయాలై చనిపోయిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం గురించి గతంలో మంత్రిగారికి లిఖిత పూర్వకంగా వ్రాసి ఇచ్చినా ఇప్పటి వరకూ దాని మీద ఎటువంటి చర్యా తీసుకోలేదు. కాబట్టి ఈ విషయం మీద తగు చర్య తీసుకోవలసిందిగా మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.హనుమంతరావు (మంగళగిరి) : అధ్యక్షా, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో నా నియోజక వర్గానికి ఎగువ, దిగువ ప్రాంతాలలో భూగర్భ జలాలు తగ్గిపోతాయనే నెపంతో, ఇసుక క్వారీయింగ్‌కు అనుమతులను ఇవ్వకపోవడం వల్ల ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. దాని వల్ల ఏదో ఒక లిటిగేషన్ పెట్టి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న మాట వాస్తవం. అసలు ఇసుక త్రవ్వకానికి అనుమతులను ఇవ్వకపోవడం వల్ల, గృహ నిర్మాణానికి మరొక ప్రత్యామ్నాయం లేకపోవడం వల్ల ఈ విధంగా జరుగుతోంది. ఈ సంవత్సరం విపరీతంగా వర్షాలు కురవడం వల్ల భూగర్భ జలాలు బాగా పైకి వచ్చాయి. ఇసుక క్వారీయింగ్‌కు పర్మిషన్ ఇచ్చినట్లయితే పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్తులకు ఆదాయం బాగా వచ్చే అవకాశం వుంటుంది కాబట్టి ఇసుక త్రవ్వకాలకు అనుమతులను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.రంగనాయకులు (హిందూపురం) : అధ్యక్షా, మన దేశంలో రాజస్థాన్‌లోని జెయిసల్మేర్ తరువాత అత్యంత అల్పమైన వర్షపాతం అనంతపురం జిల్లాలోనే వుంటుంది. కొద్ది సంవత్సరాలు గడచినట్లయితే అనంతపురం జిల్లాకు కూడా రాజస్థాన్ పరిస్థితే ఎదురవుతుంది. ఇప్పుడు దానికి తోడు అక్రమ రవాణాదారులు ఇసుకను భూగర్భ జలాలు అడుగంటే విధంగా కర్నాటక రాష్ట్రానికి దొంగతనంగా రాత్రిపూట తరలించుకుపోతున్నారు.

కాబట్టి అనంతపురం జిల్లా రాజస్థాన్‌లాగ మరొక ఎడారి ప్రాంతం కాకుండా, భూగర్భ జలాలు కాపాడడానికి పటిష్టమైన చర్యలను తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. కె. నాగేష్ (ఆలేరు) ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా బాధాకరం. ఎందుకంటే ఇసుక అక్రమ రవాణా జరగడం లేదని చెప్పారు. వారు చెప్పింది నూటికి లక్షపాళ్లు తప్పు. హైదరాబాదు మా నియోజక వర్గానికి 65 కిలోమీటర్ల దూరంలో వుంది. మొన్న కురిసిన భారీ వర్షాలకు చాలా వరకూ ఇసుక కొట్టుకునిపోయింది. మా దగ్గర భూగర్భ జలాలు పెరిగే అవకాశం లేదు. ఏ ఒక్క అధికారీ అక్రమ ఇసుక రవాణాను నిరోధించడానికి రానే రాడు. లారీ టైర్ల తడి ఇసుక గుర్తులు ఎన్ని వుంటే, అన్ని లారీల ఇసుక తరలించుకునిపోయినట్లుగా మనకు తెలిసిపోతుంది. కూకట్‌పల్లి, కుషాయిగూడా వంటి నగర శివారు ప్రదేశాలలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లుగా టి.వి.9 ఛానల్‌లో, 30 మినిట్స్ కార్యక్రమంలో చాలా సార్లు చూపించారు.

మరి మంత్రిగారు తప్పుడు సమాచారం సభకు ఇస్తున్నారంటే, వారికి అధికారులు తప్పుడు సమాచారం ఇస్తున్నారని అర్థం . వారు తప్పుడు సమాచారం ఇస్తున్నారంటే, వారు, వారి క్రింద స్థాయి అధికారులు చేస్తున్న తప్పులకు కొమ్ము కాస్తున్నట్లే అర్థం. మైనింగ్ గురించి మంత్రి గారు చెప్పారు కాని, ఇసుకను గురించి మాత్రం చెప్పలేదు. ఇసుక అక్రమ త్రవ్వకం, రవాణా చేయకూడదని హైకోర్టు ఆర్డర్ కూడా వుంది.

ఇసుక రవాణాకు, త్రవ్వకానికీ ఎవరికీ పర్మిషన్లు ఇవ్వకపోవడం వల్ల తెలంగాణా ప్రాంతంలో, హైదరాబాదు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో అక్రమంగా ఇసుక రవాణా వల్ల ఇక్కడ కట్టే భవనాలు కూడా .....

( మైక్ కట్ చేయబడింది )

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి ః అధ్యక్షా, నేను ముందరే నా సమాధానంలో చెప్పాను. ‘ కొంతమంది వ్యాపారస్థులు పెద్ద ఎత్తున గ్రానైటు, ఇసుక, తదితర సామగ్రిని అక్రమంగా తరలించుకుపోయి, ప్రభుత్వానికి అధిక మొత్తంలో ఆదాయ నష్టానికి కారణమవుతున్న విషయం వాస్తమేనా ’ అని అడిగారు. నేను నా సమాధానంలో ‘ లేదండీ, అయితే చెల్లుబాటు అయ్యే పర్మిట్లు లేకుండా గనుల త్రవ్వకం, ఖనిజాల తరలింపు కేసులను బయట పెట్టేందుకోసం శాఖాధికారులు, అలాగే విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారులు రెగ్యులర్ తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఇసుక విషయమై, గనుల త్రవ్వకం తరలింపు నిబంధనలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అమలు పరుస్తున్నదని తెలియజేయడం జరిగింది ’ అని చెప్పడం జరిగింది.

ఇసుక మా మైనింగ్ డిపార్ట్‌మెంట్ క్రిందకు రాదు, అయనా ఇసుకను గురించి గౌరవ సభ్యులు అడిగారు కాబట్టి చెబుతున్నాను. జిల్లా లెవెల్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ ఆద్వర్యంలో దీనిని కంట్రోల్ చేయడానికి

ఒక కమిటీని వేయడం జరిగింది. జిల్లా పరిషత్ చైర్మన్ దీనికి చైర్మన్‌గా వ్యహరిస్తారు. ఇందులో జాయింట్ కలెక్టర్, మండల ప్రెసిడెంట్, సర్పంచ్, డి.పి.ఒ., మైనింగ్ డిపార్టుమెంట్ వారూ వుంటారు. ఆ విధంగా ఒక కమిటీని వేసి ఇసుక అక్రమ రవాణాను నిరోధించి, భూగర్భ జలాలను పరిరక్షించడం జరుగుతోంది.

ఇక గౌరవ సభ్యులు ముద్దు కృష్ణమ నాయుడు గారు, కుతూహలమ్మ గారు, సునీతా లక్ష్మారెడ్డి గారు గ్రానైట్ గురించి అడిగారు. మన రాష్ట్రంలో ఇంత వరకూ 6000 చిన్న తరహా లీజులూ, 16000 పెద్ద తరహా లీజులూ వున్నాయి. మైనంగ్ అక్రమంగా తరలిపోకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పై వుందని ముద్దుకృ ష్ణమ నాయుడు గారు చెప్పడం జరిగింది. మైన్స్ శాఖ నిఘా విభాగం అక్రమ క్వారీయింగ్ మరియు తరలింపును నిరోధించడానికి గాను తనిఖీలు నిర్వహించి, కేసులు బుక్ చేయడం జరుగుతోంది, దాదాపు 375 కేసులను బుక్ చేయడం జరిగింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా దాదాపు రు.1 కోటి వసూలు చేయడం జరిగింది. గత 2 సంవత్సరాలలో రు.4.20 కోట్లు వసూలు చేయడం జరిగింది. అయితే కొన్ని కేసులు కోర్టులో వుండడం వల్ల వాటిపై ఇంకా యాక్షన్ తీసుకోలేకపోతున్నాము.

ప్రధానంగా ముద్దు కృష్ణమనాయుడు గారు మన రాష్ట్ర బోర్డరు దగ్గర తరలిపోకుండా చూడవలసిన అవసరం వుందని అన్నారు. అయితే బోర్డరు దగ్గర చెక్‌పోస్టులున్నాయి. గతంలో 1975 నుంచీ, అంటే మైనింగ్ డిపార్ట్‌మెంట్‌ను సెపరేట్ చేసినప్పటి నుంచీ మనకు రు.1 కోటి ఆదాయం రాగా ఇటీవలి కాలంలో ఆ ఆదాయాన్ని బాగా పెంచడం జరిగింది. డిపార్ట్‌మెంట్‌ను బాగా స్ట్రెంగ్దెన్ చేయవలసిన అవసరం వుందని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లగా, ఇల్లీగల్ మైనింగ్‌ను అరికట్టేందుకు రు.2 కోట్లను ఇవ్వడం జరిగింది, సిబ్బంది కొరత వుందని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లగా, 65 పోస్టులను మంజూరు చేయడం జరిగింది.

ఉ.11.00

సర్వీస్ కమీషన్ ద్వారా వారిని భర్తీ చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. శ్రీమతి కుతూహలమ్మగారు చెప్పారు. ఇది నిజంగా వాస్తవం. చిత్తూరు జిల్లాలో రోడ్డు ప్రక్కన వేస్ట్ మెటీరియల్ వేస్తున్నారు. గౌరవ సభ్యులు మా దృష్టికి తెచ్చిన తరువాత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏ విధంగా కంట్రోల్ చేయవచ్చుననే ఆలోచన చేస్తున్నాము. ఇది క్వారీల నుండి తీసుకువచ్చింది కాదు. పరిశ్రమల నుండి వచ్చింది. 40 శాతం వరకూ చేస్తున్నాము. మిగతా దానికి సంబంధించి నిర్ధిష్ట మైన నిర్ణయాల కోసం వెళ్లాలని అనుకుంటున్నాము. సునితా లక్ష్మారెడ్డిగారు రంగురాళ్ల గురించి అడిగారు. ఫారెస్ట్ ఏరియాలో ఉండడం వల్ల వాటిని కంట్రోల్ చేయడం మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కి ఇబ్బంది అవుతుంది. ఈమధ్యనే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారితో మాట్లాడిన తరువాత వారు సహకరించిన తరువాత ఫారెస్ట్ ఏరియాలోని ల్యాండ్‌ని కార్పొరేషన్ ద్వారా లీజుకి ఇవ్వడానికి అంగీకరించారు. వీలయినంతవరకు త్వరలోనే సిస్టంని ఏర్పాటు చేసుకొని కంట్రోల్ చేయడం జరుగుతుంది. రంగురాళ్లకు సంబంధించి ప్రత్యేకంగా అక్కడుండే గిరిజన ట్రయికర్ సంస్థల ద్వారా లీజుకి ఇవ్వడం జరిగింది. ఇక ఇసుక గురించి చాలా మంది అడిగారు. హౌజింగ్‌కి సంబంధించి ప్రభుత్వ కట్టడాలు నిర్మించడానికి ఇసుక చాలా అవసరం. ఈ విధంగా ఇసుక తీయండం వల్ల ఒక వైపు వాటర్ పాయింట్‌కి

కూడా సమస్యగా ఉంది. రెండు రకాలుగా కూడా ఇబ్బందులు ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు కూడా రెవ్యూ మీటింగ్‌లలో ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇసుక మీద చర్య తీసుకోవాలంటే కృత్రిమంగా ఇసుకని తయారుచేయడానికి ఎంకరేజ్ చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ విధంగా ముందుకు వచ్చే వారికి డిపార్ట్‌మెంట్‌ఫరంగా ఎంకరేజ్ చేయడానికి సంసిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నాము.

## తూర్పు గోదావరి జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలలో అవకతవకలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.50-బి(5324-జె)

Sri Yanamala Ramakrishnudu(Tuni), Sri Ch. Babu Ramesh, Sri K. Subbarayudu (Narsapur), Smt. P. Sujatha (Achanta), Sri Ch.Satyanarayana Murthy (Palcole) and Sri P. Venkata Krishna Rao (Kovuru) - Will the Minister for Higher Education be pleased to state:

a) Whether it is a fact that the Government has received any complaints on the irregularities that have taken place in the Government Colleges in East Godavari District;
b) Whether it is also a fact that an enquiry has been ordered to investigate into those irregularities; and
c) if so, the action taken so far.

**Minister for Higher Education & Technical Education (Sri Pinnamaneni Venkateswara Rao):**

a) Yes Sir. During the last one year, the Government have received 2 complaints relating to Government Degree College (W), Kakinada and Government Degree College, Tuni.
b) Yes Ir.
c) In the first case no irregularities were found, while in the second case (received on 28.12.2005), Regional Joint Director of Collegiate Education, Rajahmundry is conducting enquiry into the allegations. Action will be taken on receipt of enquiry report.

( అంతరాయం )

శ్రీ పి. కేశవ్ః ' ఇసుక మేత 'అని హెడ్డింగ్ ఉన్న వార్త పేపర్‌ను చూపిస్తూ మాట్లాడసాగారు....

మిస్టర్ స్పీకర్ః ఆ ఇష్యూ పూర్తయింది. ఇంకా దీని మీద మాట్లాడాలంటే వేరే రూపంలో రండి. I will allow. I have given opportunity to Ranganayakulu Garu. వారు అడిగారు. మీ పార్టీ తరపున అడిగించాను. నేను అన్ని పార్టీల వారిని కవర్ చేసాను. రంగనాయకులుగారిని మాట్లాడమన్నాను. మాట్లాడారు. ఇంకా అడగాలంటే మీకు మీ ఆప్షన్స్ ఉన్నాయి. You can come in a different form. I will allow. మీ పార్టీ తరపున రంగనాయకులుగారు మాట్లాడారు. దీని మీద సీరియస్‌నెస్ ఉంది. This SNQ pertains to certain Members. But I have covered all the parties.

(INTERRUPTIONS)

నేను మీకు స్పష్టంగా చెప్పాను. ఇది షార్ట్ నోటీస్ క్వశ్చన్. మీ తరఫున రంగనాయకులుగారు మాట్లాడారు. I have asked Ranganayakulu. Kindly resume your seats. Yes, Ramakrishnudu Garu, that matter is closed. మీకు అవకాశం ఇవ్వబడింది. ఇంకా ఇష్యూస్ లేవనెత్తాలంటే మీరు ఇంకొక రూపంలోరండి. ఆంపిల్ టైమ్ ఇచ్చాను. I have called Ramakrishnudu Garu. All have expressed and the Minister has replied. If you want any further discussion, you come in a different form. You put a different question. Even though you are not signatory, I have given you an opportunity. That is enough.

శ్రీ వై. రామకృష్ణుడుః సభ ఈవిధంగా ఉంటే ఎలా మాట్లాడాలి. సభ ఆర్డర్‌లో ఉంటే మాట్లాడతాను.

MR. SPEAKER : I am trying to enlighten you. వారికి అవకాశం ఇవ్వబడింది. ఆ క్వశ్చన్ క్లోజ్ అవ్వబడింది. I gave whoever wanted. Now, I am sorry. This is not proper. ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. You are all senior Members and you are well versed with rules and regulations. I am sorry. We have gone to the next question. Question No. 5324 has been replied. Now, I have called Ramakrishnudu Garu.....

(INTERRUPTIONS)

Ramakrishnudu Garu, if you do not ask, I will deem it as answered and close the issue. I am calling Ramakrishnudu Garu again.

SRI Y.RAMAKRISHNUDU : I have only one or two supplementaries.

SRI P. KESHAV : He is prepared to forego.

మిస్టర్ స్పీకర్ః రామకృష్ణుడుగారు, మొదటి ప్రశ్నకు ఇప్పుడు అవకాశం ఇవ్వండి, రెండవ ప్రశ్నకు తరువాత అంటే సభ జరగదు. రామకృష్ణుడుగారూ మీరు ఇప్పుడు మాట్లాడండి. Ramakrishnudu Garu, I cannot hold the House like this too long. Please put your supplementaries.

శ్రీ వై. రామకృష్ణుడుః మంత్రిగారు ఆర్.జె.డిని ఎంక్వయిరీ చేయమని చెప్పారు. చాలా సంతోషం చెప్పి ఎన్ని రోజులైనా ఇప్పటివరకూ ఏమీ జరగలేదు. అక్కడ ప్రిన్సిపాల్ లేకపోతే తరువాత సీనియర్ మెంబర్‌ని తీసుకువచ్చి ఇన్‌ఛార్జ్‌గా పెట్టారు. అక్కడ దాదాపు వర్క్స్ అవుతూ ఉన్నాయి. ఒక క్రెడిబిలిటి ఆ ఇన్స్‌ట్యూషన్‌కి వస్తోంది. మంచి రంగంగా వచ్చింది. అటువంటి పరిస్థితిలో అవకతవకలు జరుగుతున్నాయనే ఉద్ధేశ్యంతో స్థానిక శాసనసభ్యులు, నేనూ చెప్పడం జరిగింది. ఇంకా అనేక పత్రికలలో ఇది రావడం జరిగింది. కమీషనర్ నుండి ఒక ఆర్డర్ కూడా వచ్చినప్పటికీ ఎంక్వయిరీ మొదలు పెట్టలేదు. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ కంటిన్యూ చేస్తున్నారు. ఎవరినీ ట్రాన్స్‌ఫర్ చేసే అవసరం లేదు. ఇంకొకరిని ఇన్‌ఛార్జ్‌గా పెడితే ఉన్న ఫండ్స్‌ని ప్రాపర్‌గా ఖర్చు పెట్టడానికి, దానిని మిస్ యూజ్ చేయకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది. ఇన్స్‌టిట్యూషన్‌కి మంచి పేరు తేవచ్చు. నేను అందుకుగాను పర్సనల్‌గా రిప్రజెంట్ చేశాను. పర్సనల్‌గా

మాట్లాడడం జరిగింది. అయినప్పటికీ ఇప్పటివరకూ ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. ఆర్.జె.డి., వాలెంటరీగా డిలే చేస్తున్నట్లు కనబడుతోంది. ఇన్‌ఛార్జ్‌ని మార్చితే కొంతవరకూ సరిదిద్దడానికి అవకాశం ఉంటుంది. ఎంక్వయిరీ రిపోర్ట్ ఎప్పుడు పెడతారో ఎప్పుడు ఇది పూర్తి అవుతుందో, ఆ పూర్తి అయిన తరువాత ఏమి చర్య తీసుకుంటారో చెప్పవలసిన అవసరం ఉంది. ముందుగా ఎంక్వయిరీ రిపోర్ట్ ఎప్పుడు పూర్తి చేస్తారో మంత్రిగారు తెలియచేయాలి. నా రెండవ డిమాండ్ అక్కడున్న ఇన్‌ఛార్జ్ బదులుగా మరొక ఇన్‌ఛార్జ్‌ని పెడితే కొంతవరకూ సరిదిద్దడానికి అవకాశం ఉంటుందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

ఉ.11.10

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు డిసెంబరు 28వ తేదీన ఇచ్చిన అయిదు ఎలిగేషన్స్‌పై యింక్వయిరీ చేయమని చెప్పడం జరిగింది. ఆర్.జె.డి. గార్ని జనవరిలో యింక్వైరీ నివేదికను పంపించమని అడగడం జరిగింది. ఇంక్వైరీ నివేదిక ఆలస్యం కావడానికి కారణం 'నాక్' అక్రిడేషన్‌కి ఆ కాలేజీ వెళ్లింది. కాబట్టి ఆ కాలేజీలోఅవకతవకలు జరుగుతున్నాయని, ఆ కా లేజీ ప్రిన్సిపాల్‌పై ఈ రకమైన చర్యలు ఉన్నాయంటే ఇబ్బంది అవుతుంది. అలాగే, ఆ సమయంలో స్కాలర్‌షిప్స్ కూడా పంపిణీ జరగడంతో ఆర్.జె.డి. నివేదికను ఇవ్వడంలో ఆలస్యం చేశారు. 'నాక్'అక్రిడేషన్ టీమ్ మొన్న వెళ్లిపోవడం జరిగింది. వారం రోజుల్లో రిపోర్టు తీసుకువచ్చి రిపోర్టుపై సమాధానం గౌరవ సభ్యులకు తెలియజేస్తాను.

## జీరో అవర్

MR. SPEAKER: Vijaya Rama Rao garu, this is Zero Hour. Only a brief mention.

డా. జి. విజయరామారావు :- అధ్యక్షా, ఎన్నికల కమీషనర్ తెలంగాణా ఉద్యమాన్ని, తెలంగాణా వాదాన్ని దృష్టిలో పెట్టుకొని, రాజకీయ పక్షాలను, రాజ్యాంగ సంస్థలను కించపరిచే విధంగా అనుచితమైన, అసంబద్ధమైన ఆరోపణలు చేశారు. తెలంగాణా రాష్ట్ర ఉద్యమం ఈనాటిది కాదు. 1956 -1969 నుండి కొనసాగుతోంది. తెలంగాణా ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్దలు వెంకటస్వామి గారు, సత్యనారాయణ రావు గారు లాంటి పెద్ద మనుషులు ప్రధాన పాత్ర వహించారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు ఉద్యమాన్ని శ్రీ వెంకయ్యనాయుడు గారు, చంద్రబాబునాయుడు గారు చేసి, కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రులు అయ్యారు. 2004వ సంవత్సరంలో పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతిగారు మాట్లాడుతూ, తెలంగాణా అంశాన్ని ప్రస్తావించారు. ప్రధానమంత్రి గారు పాత్రికేయులతో మాట్లాడుతూ, తెలంగాణా అంశం పరిశీలనలో ఉందని చెప్పారు. గత ఎన్నికల సందర్భంలో సోనియాగాంధీ గారు, రాజశేఖరరెడ్డి గారు మా తెలంగాణా పార్టీ తరపున కండువా వేసుకొని ఓట్లు అడిగాము. వారిని కించపరిచే విధంగా రాష్ట్ర ఎన్నికల కమీషనర్ గారు 'రాష్ట్రాన్ని ముక్కలు చేసే శక్తులను తరిమి కొట్టండి' అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ గారు తన పరిధి దాటి,

తనకు సంబంధం లేని అంశాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. అన్ని రాజకీయ పక్షాలను కించపరిచే విధంగా మాట్లాడిన ఆయన్ని ఆ పదవి నుండి తక్షణమే తొలగించాలని మా టి.ఆర్.ఎస్. పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వం నుండి స్పష్టమైన చర్యలు తీసుకొనే విధంగా సమాధానం రావాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- అధ్యక్షా, విజయరామారావు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకొన్నాను.

మిస్టర్ స్పీకర్ :- జీరో అవర్‌లో మెన్షన్ చేశారు. The Government has made a note of it. Zero Hour is meant for that only. The Government has noted.

(Interruptions)

what is this? We are in Zero Hour. మిగతా పార్టీలకు రావాల్సిన అవకాశాలను మీరు తగ్గిస్తున్నారు. దయచేసి సహకరించండి. Only a mention can be made. You have made your mention and the Government have made a note of it. Nothing more than this.

(Interruptions)

Please co-operate. విజయరామారావుగారు ఇది జీరో అవర్. మెన్షన్ చేశారు. మీకు ఈ అంశం అత్యంత ప్రాధాన్యత కలదని మీరు భావిస్తే మరో నిబంధన క్రింద రండి. You come under a different rule. జీరో అవర్‌లో చెప్పారు. The Government will make a note and the Government will not react. During Zero Hour it is not allowed. You have to evolve a different rule.

(Interruptions)

(At this stage some Hon'ble Members of TRS entered the Well of the House)

జీరో అవర్‌లో అవకాశం ఇస్తే You want to convert into a debate? We are losing time. This is not proper. There are rules and regulations. If you feel that it is important you come under a different rule. Please take your seats. This is not proper. జీరో అవర్‌లో మాట్లాడి ఈ విధంగా చేయడం ఏమిటి. Is this the way? Just because I have given an opportunity you have been misusing it.

(Interruptions)

మీకు ఇది ప్రాధాన్యత కల అంశం అనుకొంటే You come under a different rule. జీరో అవర్‌లో ప్రభుత్వం will make a note. If you want to continue to come in this way I am sorry. This is not proper. This will not be allowed. మిగతా సభ్యులకు కూడా మాట్లాడడానికి అవకాశాలు రావాలి. Inspite of it I am allowing every political party. How can I enlighten you? ఈ సభను రూల్ అండ్ రెగ్యులేషన్స్‌తో నడుపుకోవాలి. This is not proper. I am not getting into the subject. ఈ విధంగా మాట్లాడడం సరిగాలేదు. జీరో అవర్‌లో స్టేట్‌మెంట్ అడగడం ఏమిటి?

(అంతరాయం)

The House is adjourned for ten minutes for Tea break.

(The House then adjourned at 11.18 A.M for Tea break.)

(The House re-assembled at 11.35 after Tea Break with Hon'ble the Speaker in the Chair)

## ప్రకటన

MR.SPEAKER: I am to announce to the House that cut-motions to the demands for grants for the Budget 2006-2007 will be received up to 5.00 p.m. on 27th February, 2006.

## ప్రభుత్వ బిల్లు

## 2006, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ, ఆంధ్రప్రదేశ్ (స్వదేశీ మద్యం, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ)

## ఆంన్రప్రదేశ్ మద్య నిషేధ చట్టముల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA, MINISTER FOR COMMERCIAL TAXES, PROHIBITION AND EXCISE, LAW AND COURTS: Sir, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise, the Andhra Pradesh (Regulation of Trade in Indian Liquor, Foreign Liquor) and the Andhra Pradesh Prohibition Acts (Amendment) Bill, 2006."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise, the Andhra Pradesh (Regulation of Trade in Indian Liquor, Foreign Liquor) and the Andhra Pradesh Prohibition Acts (Amendment) Bill, 2006."

(Pause)

The motion was carried and the Bill was introduced.

# జీరో అవర్

## (కొనసాగింపు)

MR.SPEAKER: I request all the Hon'ble Members to bear in mind that ఈ రోజు అఫిషియల్ రిజల్యూషన్ ఒకటి మూవ్ చేసేది వుంది as per our agreement with all the Floor Leaders. And after that today is the first day of General Discussion on Budget. I have been appealing to all the members that matters whatever importance they may have, Zero Hour is an hour where matters of immediate happening should be mentioned and in Zero Hour immediate relief will be in the form of Government making a note of it. అంత కంటే జీరో అవర్లో ఏ అంశాన్ని చర్చించడానికి స్కోప్ లేదు If the Hon'ble Members and their party feel that the matter is of utmost importance, they are requested to come in a different form. That is the reason I asked them not to disturb the House standing. Otherwise other party members will be losing their opportunity. I am appealing to all the members once again that in Zero Hour ఇప్పుడు ఆఫిషియల్ రిజల్యూషన్ వున్నది. ఆ తరువాత మళ్లీ There are many political parties who have to be adjusted. In this matter I am requesting the members kindly to be restrained in the Zero Hour from tomorrow. Now we will finish it up in two minutes and close the issue.

శ్రీ చిన్నం బాబూరమేష్: అధ్యక్షా, ఇసుక అక్రమ తరలింపులో భాగంగా ఈ రోజు పేపర్లో కూడా వచ్చింది మంత్రులు, ఎంఎల్ఏల వత్తాసుతో కృష్ణానదీ నుంచి ఇసుక తరిలింపుచేస్తున్నారని దీనివల్ల కోట్లాది రూపాయలు ఇసుక సిండికేట్లు దీని వెనుక ఉన్నాయని చెప్పి రావాడం జరిగింది. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం తూర్పు గోదావరి జిల్లాలో గోకవరం మండలంలోని కామరాజుపేట పంచాయితీ పరిధిలో అక్రమంగా ఇసుక తరిలిస్తున్న ట్రాక్టర్సును అక్కడ సెక్రటరీ పోలీసు స్టేషన్లో అప్పచెప్పి కేసు పెట్టడం జరిగింది. ఆ సందర్భంగా అక్కడకు ఎంఆర్ఒను పిలిపించి పోలీసు స్టేషన్లో మగంపేట శాసన సభ్యులు శ్రీ తోట నరసింహంగారు , సుమారు 30 మంది సిబ్బందితో ఎంఆర్ఒ పైన దాడిచేసి, గాయపర్చి , కులంపేరుతో దూషించి దౌర్జన్యంగా అక్కడ ఉంచిన ఇసుక ట్రాక్టర్సును తీసుకుపోవడం జరిగింది. ఇంతవరకు ఆ విషయంలో ఎటువంటి చర్య తీసుకోలేదు. హాస్పటల్లో ఎంఆర్ఒ గుండె వ్యాధితో బాధపడుతున్నారు. ఆ విధంగా దౌర్జన్యంగా విపత్కర సంఘటనలు జరిగినప్పటికి కూడా యాక్షన్ తీసుకోలేదు. తక్షణమే ఈ యొక్క విషయంలో సంబందిత మంత్రిగారు చర్య తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

ఉ.11.40

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, మా రిక్వెస్ట్ ఏమంటే జీరో అవర్లోనైనా మంత్రులందరూ సభలో ఉంటే మా ఆవేదన, బాధ అర్థమౌతుంది. ఈ అంశం అగ్రికల్చర్ మినిస్టర్కు సంబంధించినది. మా జిల్లాలో పోయిన సంవత్సరం ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలవలన మొత్తం పంట అంతా నాశనం అయినది. ప్రధానమైన వేరుశెనగ

పంటపై రైతులు పెట్టుబడి పెట్టారు. ఆ తరువాత రెండు మాసాలు వరుసగా వర్షాలు కురవటంవలన మొత్తం వేరుశెనగ పంట అంతా నాశనం అయినది. వైరస్‌సోకి పశువుల మేతకు కూడా పనికిరాకుండాపోయింది. వేరుశెనగ మా జిల్లాలో ప్రధానమైన పంట అని తెలిసిన విషయమే. ఆ పంట అంతా నాశనం అయిపోయింది. ప్రొద్దుతిరుగుడు పంట కూడా లక్షల ఎకరాల్లో వేసుకున్నారు. ఇది కూడా చేతికి రాకపోవటంవలన రైతు సర్వనాశనం అయిపోయాడు. ఒక్క పంట కూడా చేతికి రాలేదు. పాదయాత్రలు జరిపినప్పుడు రైతుబాంధవ ప్రభుత్వం మాకు తోడ్పడుతుందా, లేదా అని అడిగారు. రాజశేఖరరెడ్డిగారు ఏదైనా చేస్తారని వారు ఆశతో ఉన్నారు. కనుక నా అభ్యర్ధన ఏమంటే మా జిల్లాలోని ఈ రైతులందరికీ నగదు రూపంలో నష్టపరిహారం చెల్లించాలి. పంట కోల్పోయి నష్టాలలో చిక్కుకుపోయిన రైతులను బ్యాంకులవారు ఒత్తిడిచేస్తున్నారు. ఇదే ఆత్మహత్యలకు కారణభూతమౌతున్నది. ఒత్తిడి చేయవద్దని బ్యాంకులకు చెప్పండి. అదేవిధంగా రైతులకు నగదు రూపంలో నష్టపరిహారం ఇచ్చి ఆదుకోండి. కర్నూలు జిల్లాలో రైతులు పెద్దయెత్తున నష్టపోయారు. వారిని ఆదుకునే విషయం బడ్జెట్ ప్రసంగంలో కన్పించలేదు. కనుక ఇప్పుడైనా వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ పి. వెంకటరెడ్డి (మునుగోడు): అధ్యక్షా, ఈరోజు నల్గొండ జిల్లాలోని నాన్‌ప్రాజెక్ట్ ఏరియాల్లో వ్యవసాయ విద్యుత్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఓవర్‌లోడ్ కావటం, సరఫరా సక్రమంగా లేకపోవటంవలన ఈ పరిస్థితి ఉత్పన్నమౌతోంది. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవటం, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను రిపెయిర్ చేసే రిపెయిర్ సెంటర్లు సక్రమంగా లేకపోవటంవలన రైతులను ఆదుకోలేకపోవటం జరుగుతోంది. ఒక్కొక్క ట్రాన్స్‌ఫార్మర్ రిపెయిర్ చేయటానికి 9, 10 రోజులు తీసుకుంటున్నారు. రోలింగ్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఉన్నట్లయితే చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను తెచ్చి ఇమ్మీడియెట్‌గా రోలింగ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకువెళ్లవచ్చును. ఈనాడు వాస్తవంగా 4% రోలింగ్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఉండాలి. ఆ పద్ధతుల్లో రోలింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు లేకపోవటంవలన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రిపెయిర్ సెంటర్స్‌లో కాంట్రాక్టర్, అధికారుల యొక్క మానిటరింగ్ సరిగా లేదు. డిపార్ట్‌మెంట్‌వారు ఆయిల్ సరఫరాచేయటం లేదు. కాంట్రాక్టర్ మెటీరియల్ ఇవ్వటంలేదు. నా నియోజకవర్గంలోని నాంపల్లి, మునుగోడు సెంటర్స్‌లో సమయం తీసుకుంటున్నారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్ డిమాండ్ మేరకు ఇవ్వటంలేదు. ఎమ్.ఎల్.ఎ. ట్రాన్స్‌ఫార్మర్స్ రికమండ్‌చేస్తే అనేక నియమ నిబంధనలు పెడుతున్నారు. అదే అధికారులు చెబితే ఎటువంటి నిబంధనలు లేకుండా ఇస్తున్నారు. ఈ సిస్టమ్ బాగోలేదు. కెపాసిటర్స్ కావాలని, సర్వీస్ ఛార్జెస్ కట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా ఈనాడు అదనపు ట్రాన్స్‌ఫార్మార్స్ ఎన్ని కావాలో అన్ని ఇవ్వాలి. డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో అడిగాము. దయచేసి డిపార్ట్‌మెంట్‌పరంగా ట్రాన్స్‌ఫార్మర్స్ సప్లైచేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాను. ఈరోజు అసెంబ్లీ అయిపోయిన తరువాత సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి గౌరవసభ్యుల కాన్స్టిట్యుయెన్సీలో రోలింగ్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటుచేయటానికై చర్య తీసుకుంటాము.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, the recent outbreak of bird flu in a few parts of Maharastra has created a havoc in whole of the country. Our State has also held meetings and a task force is also constituted. That is what we have read in the newspapers. I would like to request the Government about two things. One is to give a statement in the House about bird flu and clarify whether there are any such cases detected in Andhra Pradesh or whether the State if free of it. Because of it poultry is getting affected on a large scale. Secondly Sir, yesterday the Health Ministry of Central Government called for a press meeting and the Secretary, Health and all the other officials gave a message that chicken is not dangerous. I request the State Government also to call for a meeting stating that all those who are non-vegetarians can eat chicken and there is no bird flu in the State.

MR.SPEAKER: Do you want a working lunch with chicken?

SRI AKBARUDDIN OWAISI: Yes Sir.

SRI K.ROSAIAH, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS: Noted Sir. We are taking active action. If necessary, we will all meet and discuss it.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోంది. పంపిణీ చాలా లోపభూయిష్టంగా ఉన్నది. 6 నెలలనుండి రేషన్‌కార్డులు ఇస్తున్నప్పటికీ అనేక కేంద్రాలలో రేషన్‌కార్డుల పంపిణీ ఇంకా ప్రారంభం కాలేదు. హైదరాబాద్ సిటీలో కార్డుల పంపిణీ ప్రారంభమై 2 నెలలు దాటుతున్నప్పటికీ డిపార్ట్‌మెంట్‌లో గందరగోళ పరిస్థితి నెలకొని ఉన్నది. కార్డుల పంపిణి విషయంలో వివిధ శాఖల మధ్య సమన్వయం లేదు. ఐరిష్ ఐ మిషన్స్ కోట్ల రూపాయలతో దిగుమతి చేసుకున్నప్పటికీ పర్పస్ నెరవేరటంలేదు. హైదరాబాద్ సిటిలో ఒక డి.పి.ఎల్. సెంటర్‌లో ఫోటో దిగి కార్డు తీసుకున్న వ్యక్తి మరొక డి.పి.ఎల్. సెంటర్‌లో ఇంకొక ఫోటో దిగి కార్డు తీసుకుంటున్నప్పటికీ కనిపెట్టలేకపోతున్నారు. ఇది ఎప్పుడు సమన్వయం చేస్తారు? డూప్లికేట్‌గా ఉన్నవాటిని గుర్తిస్తారా? ఐరిష్ ఐ మెషిన్స్ పెట్టినప్పటికీ ఉపయోగంలేకుండా పోతోంది. ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. కొన్నికొన్ని చోట్ల టి.వి.లు ఉన్నాయని, గ్యాస్ కనెక్షన్ ఉన్నదని, వేలికి బంగారు ఉంగరం ఉందని వైట్ కార్డ్స్ ఇవ్వటంలేదు. ప్రైవేట్ బిల్డింగ్స్‌లో నడిచే డి.పి.ఎల్. సెంటర్స్‌కు రెంట్ ఇవ్వటంలేదని గొడవలు జరుగుతున్నాయి. నా కాన్స్టిట్యుయెన్సీలోని ప్రైవేటువారి అధీనంలోని కమ్యూనిటి సెంటర్‌కు రెంట్ ఇవ్వలేదని సామాన్లుతీసి బయటపడేసే పరిస్థితి వస్తే సెంటర్ ఛేంజ్ చేసే పరిస్థితి వచ్చిందని మీకు తెలియచేస్తున్నాను. కార్డ్స్ పంపిణి కంప్యూటర్ ఆర్గనైజేషన్స్‌కు ఇచ్చారు. ప్రైవేటువారికి డబ్బు ఇవ్వలేదని రెండు నెలలు అయినప్పటికీ 12 కేంద్రాలలో 5 కేంద్రాలు ఇంకా ఓపెన్ కాలేదు. డబ్బు ఇవ్వటంలేదు, ప్రాపర్ అగ్రిమెంట్ చేయటంలేదని చెబుతున్నారు. ఈరోజు మన సిటీలో 140 సెంటర్లు

ఓపెన్ చేయమంటే ప్రారంభమై రెండు నెలలు అవుతున్నప్పటికీ ఇంకా 40 సెంటర్లు ప్రారంభమే కాలేదు. రేషన్ కార్డ్స్ పంపిణి విషయంలో ప్రభుత్వం ఆలోచించి తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను, తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, ఇది రైల్వే లైన్‌కు సంబంధించిన విషయం. రైల్వే బడ్జెట్ వచ్చే లోపు తీసుకోవలసిన చర్యలను ప్రస్తావించదలచాను. నిజామాబాద్-కరీంనగర్ లైన్ విషయంలో తమరు కూడా ఒక్క మాట చెబితే బాగుంటుంది. ఆ లైన్ జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ఆర్మూర్, కమ్మరపల్లి మొదలైన రూట్స్‌ద్వారా వెళ్లాలి. రైల్వే మంత్రిగారికి ముఖ్యమంత్రిగారు ఇంట్రెస్ట్ తీసుకుని లెటర్ వ్రాయాలి. ఇది నోట్ చేసుకుంటే కాదు, తమరు ఇంటర్‌ఫియర్ కావాలి, లెటర్ వ్రాయాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఈ శాఖకు ఇక్కడ మంత్రి ఎవ్వరూ లేరు. వారి ఫీలింగ్స్‌ను ఈ ప్రభుత్వం అర్థంచేసుకున్నది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (పీలేరు): అధ్యక్షా, ఈ ప్రశ్న రోడ్లు, భవనాలశాఖామంత్రిగారికి సంబంధించినది. పీలేరు టౌన్ బాగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో ఒకటి. అక్కడ పాప్యులేషన్ ప్రతి సంవత్సరం 20% పెరుగుతూ పోతున్నది. అక్కడ ఎన్.హెచ్.18 మరియు ఎన్.హెచ్.205 రోడ్లు క్రాస్ అవుతున్నాయి. ఒక్క సంవత్సరం వ్యవధిలో అక్కడ స్కూల్‌కు వెళ్లే పిల్లలు 7 మంది చనిపోయారు. కేవలం జనసమ్మర్దం ఎక్కువగా ఉండటంవలన రోడ్లలో యాక్సిడెంట్లు ఎక్కువగా అవుతున్నాయి. అందుకోసం బైపాస్ రోడ్డును గత సంవత్సరం ప్రపోజ్‌చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లటం జరిగింది. రూ.10 లక్షలు ఇన్‌వెస్టిగేషన్ కొరకు ఎలాట్‌చేయటం కూడా జరిగినది. కాని అది ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. పొడవు 4 కిలోమీటర్ల 200 మీటర్లు, కాస్ట్ రూ.4 కోట్లు మాత్రమే. ప్రభుత్వం తయారుచేసినది కార్యరూపం దాల్చలేదు. దీనిని సత్వరమే చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, రామచంద్రారెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకున్నాను, తగిన చర్య తీసుకుంటాము.
ఉ.11.50

శ్రీమతి కొండా సురేఖ (శాయంపేట): అధ్యక్షా, నేను మాట్లాడే సబ్జెక్ట్ మహిళా కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి సంబంధించింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసే క్రమంలో భాగంగా గౌరవనీయ ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్ రాజశేఖర రెడ్డి అన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఇది చాలా గర్వకారణం. అందులో భాగంగా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు వారు అధిక స్థాయిలో ఉత్పత్తు లను సాధించడం కోసం ప్రాజెక్టులు పూర్తి చేసే కార్యక్రమాలే కాకుండా

కొత్త ప్రాజెక్టుల రూపకల్పన కూడా చేయడం జరుగుతున్నది. అందుకనే ఇందిరమ్మ కన్న కలలు, రాజీవ్ గాంధీ ఆశయ సాధన దృష్టిలో వుంచుకొని పల్లె సీమలను అభివృద్ధి చేసి ఇందిరమ్మ రాజ్యం తెస్తామని ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చే దిశలో ఇందిరమ్మ పథకాన్ని ఈ ప్రభుత్వం ఇంట్రడ్యూస్ చేయడం జరుగుతున్నది. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజల మౌలిక సదుపాయాల కల్పనను ఫుల్‌ఫిల్ చేయడమే కాకుండా ఓల్డేజ్, విడో, హేండికేప్డ్ పెన్షన్స్‌ను అర్హులైన వారందరికీ ఇప్పించడమే కాకుండా రేషన్ కార్డ్స్, ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించి ఇచ్చే కార్యక్రమాలు కూడా ఈ పథకంలో పొందుపరచబడ్డాయి. అయితే ఒక మహిళా శాసనసభ్యురాలిగా డ్వాక్రా మహిళలకు సంబంధించిన సమస్యల గురించి నేను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతున్నది. గత ప్రభుత్వం మహిళా ఓటర్లను రకరకాలుగా ప్రలోభాలకు గురిచేసినప్పటికీ వారు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. అందువల్ల ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి గ్రూపుకు కూడా రివాల్వింగ్ ఫండ్ కాని బ్యాంక్ లింకేజీతో కూడిన లోన్స్ కాని ఇప్పించడమే కాకుండా రెగ్యులర్ పేమెంట్ వున్న ప్రతి గ్రూప్‌కు కూడా పావలా వడ్డీకే రుణ సౌకర్యం కల్పించడం జరిగింది. కాకపోతే నేను సభ దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే ప్రతి గ్రామంలోనూ మండలంలోనూ మహిళా మండల సమాఖ్యలు ప్రతి నెలా మీటింగులు జరిపి తమ సాధకబాధకాలు చర్చించుకుంటున్నారు. ఆ విధంగా మీటింగ్ కావడానికి కాను ప్రతి నెలా నీ ఇంటిలో మీటింగ్ జరపాలా, నా ఇంటిలో మీటింగ్ జరపాలా అని వారు డిస్కస్ చేసుకోవడం జరుగుతున్నది. ఆ విధంగా వాళ్లు ప్రతి నెలా మీటింగులు జరపడానికి ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఈ ఇందిరమ్మ పథకంలో అన్ని కార్యక్రమాలు జోడించడం జరుగుతున్నది కాబట్టి మహిళా గ్రూపుల సమస్యలను దృష్టిలో వుంచుకొని మహిళల కోసం ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క కమ్యూనిటీ హాలు నిర్మించాల్సిన అవసరముందని నేను తెలియజేస్తున్నాను. దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించి వాటి నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అట్లాగే రైతులు తాము పండించిన ఉత్పత్తులను మార్కెట్ యార్డులకు తరలించే లోపు వారు ఈ కమ్యూనిటీ హాళ్లలో తమ ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకుకూడా ఉపయెగించుచవచ్చును. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను.

## అధికార తీర్మానము
## తెలుగును ప్రాచీన భాషగా గుర్తించుట గురించి

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ తీర్మానాన్ని ప్రవేశపెడతారు.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ద్రవిడ భాషల్లో ఏ ఒక్క ఇతర భాషకు లేని విధంగా 2000 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగి ప్రతి విషయంలోనూ గర్వించదగ్గ భాష తెలుగు భాష. దేశ భాషలందు తెలుగు లెస్స అన్నాడు తెలుగు వాడు కాని శ్రీకృష్ణదేవరాయులు. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా

కొనియాడబడుతోంది తెలుగు భాష. భారతదేశంలో హిందీ తరువాత హెచ్చుజనాభా మాట్లాడే రెండవ పెద్ద భాషగా మన భాష గుర్తించబడ్డది. దాదాపు 15 కోట్ల మంది దేశంలో తెలుగుభాష మాట్లాడుతారని చెప్పి అంటారుఅధ్యక్షా . రుగ్వేద కాలంలోని ఐతరేయ బ్రాహ్మణం సహా క్రీ.పూ 800-600 క్రీ.పూ మూడవ శతాబ్ధంలో అశోకుడి ధర్మశిలా శాసనం వరకు ఆంధ్రుల ప్రస్తావన అనేక సందర్భాలలో ఉంది. జాతి వాచకంగానూ, దేశీ వాచకం గానూ ఆంధ్ర శబ్ధం ప్రాచుర్యంలో ఉండడమే కాక భాషా వాచకంగా తెలుగుకు క్రీపు. 200 నుండి క్రీ.శ 5-6 శతాబ్ధం వరకు ప్రాకృతం, సంస్కృత శాసనాలలోను, భాష లోను, వక్తి నామాలు, గ్రామ నామాలు, సంఖ్యా వాచకాలు, విశేషణాలు వగైరా ప్రస్తావనలో ఉంది. ఈ మధ్య విశాఖ జిల్లాలోని కొత్తూరు గ్రామంలో బౌద్ధయుగం నాటి శాసనం ఒకటి బయట పడింది. ఇది క్రీ.పూ రెండవ శతాబ్ధం నాటిది. ఆనాటి ప్రజల భాష అయిన తెలుగు ప్రాకృతంలో తంబయ్య దానం అని ప్రస్ఫుటంగా ఉందని చరిత్రకారులు పేర్కొన్నారు. తెలుగులో మొట్టమొదటి శాసన కడప జిల్లా కమలాపురం తాలూకా ఎర్రగుడిపాడులో క్రీశ 575లో ఎరికల్ ముత్తరాజు వేయించిన శాసనంగా బయటపడింది. తెలుగులో పద్య శాసనం క్రీ.శ 848లో పాండు రంగని అద్ధంకి శాసనం. ఆ తరువాత ప్రసిద్ధమైన శాసనాలలో పేర్కొనదగ్గది క్రీ.శ 898 నాటి యుద్ధమల్లని బెబవాడ తెలుగు శాసనం. కరీంనగర్ కోటి లింగాలలో శాతవాహనుల నాటి నాణేలు చాలా ఎక్కువగా లభించాయి. అందువల్ల తెలుగు భాష సంస్కృతులకు ఉన్న ప్రశస్తి దృష్ట్యా, ప్రాచుర్యం దృష్ట్యా, ప్రాచీనత దృష్ట్యా తెలుగు భాషను ప్రాచీనార్హత గల శ్రేష్టమైన భాషగా, కేంద్రప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉంది. దీనిగురించి డిసెంబర్ చివరిలో మా దృష్టికి వచ్చినప్పుడు జనవరి రెండవ తారీఖున కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాయడం జరిగింది. కేంద్ర మంత్రి శ్రీ అర్జున్ సింగ్ గారినిఈ మధ్య రెండు మూడు వారాల క్రితం పర్సనల్‌గా కూడా కలిసి తప్పనిసరిగా దీనికి సంబంధించి ప్రాచీన భాషగా గుర్తింపు ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. దీనితో పాటు ఈ మధ్యనే తెలుగును ప్రాచీన భాషగా కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపచేయవలసిన ప్రక్రియలో దీనికి సంబంధించిన సమాచారాన్నంతా సేకరించి, క్రోడీకరించడం కోసం మా కేబినెట్‌లో సాంస్కృతిక మరియు క్రీడల శాఖ మంత్రి శ్రీ ఎమ్.సత్య నారాయణ రావు గారి అధ్యక్షతన తెలుగు విశ్వవిద్యాలయానికి చెందిన ఉప కులపతి, తెలుగు అకాడమీ సంచాలకులు, అట్లాగే హిందీ అకాడమీ అధ్యక్షులు సభ్యులుగా వీరు నలుగురితో కూడిన ఒక ప్రత్యేకమైన టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ టాస్క్‌ఫోర్స్ అన్ని రకాలుగా తెలుగును ప్రాచీనభాషగా మార్చడం కోసం బాగా ప్రయత్నం చేయమని ప్రత్యేకంగా ఒక ప్రభుత్వ ఉత్తర్వు కూడా ఇవ్వడం జరిగింది. ఇదేకాకుండా అదృష్టవశాత్తూ బాపట్ల పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి పురంధరేశ్వరి ఈ మధ్యనే కేంద్రంలోని హ్యూమన్ రిసోర్సెస్ డిపార్ట్‌మెంటులో మినిస్టర్ ఆఫ్ స్టేట్‌గా వున్నారు కాబట్టి ఆమె గారు దీని గురించి ప్రత్యేకంగా కృషి చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఏదియేమైనా గవర్నమెంట్ చేస్తున్న ప్రయత్నానికి తోడుటాస్క్ ఫోర్స్ మరియు కేంద్ర మంత్రి శ్రీమతి పురంధరేశ్వరి వీరందరూ చేసే ప్రయత్నాలతో పాటు దీనికి ఊతమిచ్చేటట్లు ఈ అసెంబ్లీ కూడా ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తే బాగుంటుందని అసెంబ్లీ ముందు ఈ తీర్మానాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతున్నది. ఆ తీర్మానం ప్రతి మీ ముందున్నది. ఆ తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

విశిష్టమైన చరిత్ర గల ప్రాచీన భాష(క్లాసికల్ లాంగ్వేజ్) గా, రెండు వేల సంవత్సరాల శాసన, సాహిత్య, చారిత్రక ఆధారాలు గల భాషగా తెలుగును గుర్తించాలని భారత ప్రభుతాన్ని కోరుతూ ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

మ.12.00

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నిన్ననే ప్రపంచమంతా కూడా మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. నిన్న మన అసెంబ్లీ సమావేశం లేదు కాబట్టి మనం ఈ విషయం గురించి మాట్లాడ లేకపోయాం . అయితే ఈరోజు ఏదైతే తీర్మానాన్ని ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టారో దాన్ని మేము మనస్ఫూ ర్తిగా ఆహ్వానిస్తున్నాం . ఈరోజు మనమందరమూ ఆలోచించేదేమంటే, తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని, దాని ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానుకుంటున్నాం . ఇటీవల తమిళభాషను ప్రాచీన భాషగా గుర్తించారు. అలాంటపుడు ఆ భాషకు మనకు వ్యతిరేకం కాదు, తమిళనాడుకు మనం పోటీ కాదు. ఏవిధంగా తమిళ భాషకు గౌరవం ఇవ్వడం జరిగిందో, అదే విధంగా తెలుగు భాషకు కూడా గౌరవం ఇవ్వ వలసిన అవసరం వుంది. తమిళ భాషకు ఏవైతే గైడ్‌లైన్స్ వున్నాయో , అవన్నీ మనకు కూడా వుండే అవకాశం వుందని తెలియజేసుకుంటున్నాను.

భాష అన్నది చాలా ముఖ్యం . మన నాగరికతను కాపాడుకోవాలన్నా, మన సంస్కృతి సంప్రదాయా లను నిలబెట్టుకోవాలన్నా ఈ భాషను పరిరక్షించుకోవలసిన అవసరం వుంది. మన తెలుగు జాతిని సంఘీభా వంగా ముందుకు తీసుకెడుతున్నది తెలుగు భాషే . అలాంటి భాషను మనం ఎప్పటికపుడు కాపాడుకోవాలి. దీన్ని ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలో ఆలోచించవలసిన అవసరం వుంది. తెలుగు భాషకు ఒక ప్రత్యేకత వుంది. భారతదేశంలో హిందీ తర్వాత ఎక్కువ మంది మాట్లాడుతున్న భాష తెలుగు భాష . ఆవిధంగా దీనికి ఒక ప్రత్యేక వుంది. 1983 తర్వాత ఎన్.టి. రామారావుగారు తెలుగు ను పాలనా భాషగా ప్రవేశపెట్టడం, తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం తదితర కార్యక్రమాలను తీసుకుని ఈ భాషను ప్రోత్సహించడా నికి ఆయన ప్రయత్నం చేయడం జరిగింది. ఈ భాషను మనం కాపాడుకోవడం కోసం కేంద్రాన్ని ఒప్పించి ప్రాచీన భాషగా ప్రకటించేలా చేయడం ఒకటి, రెండోది – మనం కూడా చదువు విషయంలో, పాలనలో, శాస నాలలో, చట్టసభలలో గాని వీలైనంత వరకు ఈ భాషను ఉపయోగించవలసిన అవసరం వుంది. మాతృభాషలో బోధిస్తే విద్యార్థుల్లో అవగాహన, చైతన్యం పెరుగుతాయి. ఇటీవల కొన్ని రూమర్స్ కూడా వస్తున్నాయి. ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో కూడా ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు రూమర్స్ వస్తు న్నాయి, అవి వాస్తవమో కాదో ప్రభుత్వం చెప్పాలి. ప్రాథమిక స్థాయిలో బోధనా మాధ్యంగా ఇంగ్లీష్ పెట్టడం సరై నది కాదని నా అభిప్రాయం . కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించాలని తెలియజేసుకుంటున్నాను.

భారతదేశంలో గాని, బయట గాని చూస్తే 15కోట్ల మంది తెలుగు భాషను మాట్లాడుతున్నారని లెక్క లున్నాయి. అదే విధంగా తెలుగు భాషను జాతీయ భాషగా గుర్తించాలని జె.బి.యస్. హెల్డెన్ ఎప్పుడో చెప్పడం జరిగింది. 2001 జనభా లెక్కల ప్రకారం, పేపర్లలో వచ్చిన లెక్కల ప్రకారం గవర్నమెంటు దాన్ని

వెరిఫై చేసుకుని అవసరం వుంది.  తెలుగు భాష మాట్లాడేవారు ఆంధ్రలో 7.5కోట్ల మంది ఉన్నారని, తమిళనాడులో 2.5 కోట్లున్నారని, కర్ణాటకలో 1.7కోట్లు, మహారాష్ట్రలో 1.5కోట్లు, ఒరిస్సాలో 80లక్షలు , కేరళ, పాండిచ్చేరి, ఛత్తీస్‌ఘడ్ లలో 60 లక్షలు, దేశంలోని ఇతర ప్రాంతాలలో మరో పది నుంచి ఇరభై లక్షల మంది వున్నారని, ఆవిధంగా ఓవరాల్‌గా చూస్తే 15కోట్ల మంది వున్నారని లెక్కలున్నాయి. దీన్ని ప్రభుత్వం వెరిఫై చేసుకుని జస్టిఫై చేసుకోవలసిన అవసరం వుంది.  అమెరికా, బ్రిటన్, కెనడా, దక్షిణాఫ్రికా, మారిషస్, ఫిజీ, కువైట్, సౌదరేబియా, గల్ఫ్ కంట్రీస్‌లో కూడా తెలుగు భాషను ఎక్కువ మంది మాట్లాడుతున్నారు.  బయట వేరే ప్రాంతాలలో కూడా తెలుగు భాషను ఎక్కువ మందే మాట్లాడుతున్నారు.  మీరు గాని నేను గాని బయటకు పోయినపుడు చూస్తుంటాం, అక్కడ ఎవరైతే మన వాళ్లు బయట వుంటారో వాళ్లు ఇక్కడి కంటె ఎక్కువగా తెలుగు భాషను కాపాడుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.  ఈ విషయాన్ని మనం గుర్తించుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.  ఈరోజుభాష విషయంలో మనం చూస్తే, మన ప్రాచీన సాహిత్య గ్రంథాలు కాని, వెయ్యి సంవత్సరాల లిఖిత చరిత్ర గాని మన భాష కలిగి వుంది.  క్రీస్తు పూర్వం ఐతరేయ బ్రాహ్మణం, అదే విధంగా అశోకుని శాసనాలలో ఆంధ్రుల ప్రస్తావన వుంది.  క్రీస్తు శకం ప్రారంభంలో రోమన్ చరిత్రలో ఆంధ్రుల గురించి వ్రాశారు.  ఒకటవ శతాబ్దానికి చెందిన అమరావతి స్తూప శిధిలాలలో తెలుగు తొలి పదం కనబడడం జరిగింది.  ఈవిధంగా మనం చూస్తే వేలాది సంవత్సరాల చరిత్ర గల భాషగా, ప్రాచీన భాషకు అవసరమైన అర్హతలన్నీ కూడా తెలుగు భాషకు వున్నాయి.  అలాంటి తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించకపోవడం చాలా బాధాకరం .

ఇప్పుడు ఒక టాస్క్‌ఫోర్స్ ను వేశారు.  ఇంకా ఏమేమి సాక్ష్యాధారాలు కావాలో వాటిని కలెక్ట్ చేయవలసిన అవసరం వుందని విజ్ఞప్తి చేస్తున్నాను.  తెలుగు భాషా చైతన్య సమితి, తెలుగు భాషా వికాస సమితి లాంటి అనేక సంస్థలు , అలాగే తెలుగు మీద అభిమానం ఉన్న వాళ్లందరూ కూడా రాష్ట్రంలో ఉద్యమాలు చేస్తున్నారు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు.  ప్రొటెస్టులు తెలియజేసే పరిస్థితి వచ్చింది.  వాటన్నింటినీ పరిగణలోకి తీసుకోవలసిన అవసరం వుంది.  నిన్న పార్లమెంటులో మాతృభాషా దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో అంబికా సోనీ మాట్లాడుతూ, తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించడం వీలు కాదనే మాటన్నారు.  అది కరెక్టు కాదని నా అభిప్రాయం .  తెలుగువారి మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడడం సరైనది కాదని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఒకసారి ప్రాచీన భాష హోదా వస్తే అనేక లాభాలు వచ్చే అవకాశం వుంది.  దేశ వ్యాప్తంగా తెలుగుకు గుర్తింపు వస్తుంది.  సంస్కృతానికి గౌరవం ఏర్పడే అవకాశం ఉంది.  ప్రతి సంవత్సరమూ రూ. 100 కోట్ల ఆర్థిక సహాయం మనకు వచ్చే అవకాశం ఉంది.  ఇవే గాకుండా కేంద్రీయ విశ్వవిద్యాలయాలన్నింటిలో కూడా తెలుగు పీఠాలను నెలకొల్పుతారు.  తెలుగు భాష పురోగతికి కేంద్ర ప్రభుత్వం బోర్డును కూడా ఏర్పాటు చేస్తుంది.  ప్రతి సంవత్సరం ఎంపిక చేసిన భాషా విద్వాంసులకు లైఫ్ టైమ్ అఛీవ్‌మెంటు అవార్డులు ముగ్గురికి ఇస్తారు.  అందులో ఇద్దరైతే అంతర్జాతీయ స్థాయిలో ఉంటారు.  తెలుగు భాషకు ఉదాత్తమైన సేవలందించే విద్యాంసులకు రూ. 50వేల విలువ గల ఐదు జాతీయ అవార్డులు ఇస్తారు.  ప్రాచీన భాషా పరిశోధ

కులకు పది డాక్టరేట్స్ గాని, ఫెలోషిప్స్ గాని ఇచ్చే అవకాశం ఉంది. ఇవి గాకుండా మైసూరులోని భారతీయ భాషా సంస్థాన్‌లో తెలుగు భాషా పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఆనాడు తెలుగు ప్రముఖులు, పండితులు గాని, తెలుగు వాగ్గేయకారుల విగ్రహాలను ట్యాంక్‌బండ్ పై ఏర్పాటు చేసి మనం ముందుకు పోవడం జరిగింది. తెలుగు భాషకు ఏవిధంగా ప్రాచీన భాషగా గుర్తింపు తెచ్చుకోవాలో మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ఏదో ఇక్కడ ఒక తీర్మానం పాస్ చేసి పంపించినంత మాత్రాన అది అవుతుందని నేను అనుకోవడం లేదు. అవసరమైతే ఆల్ పార్టీ డెలిగేషన్‌ను ఢిల్లీకి తీసుకెళ్ళాలి. మన తెలుగు భాషను పరిరక్షించుకోవడం కోసం ఎవరైతే ఉద్యమాలు చేస్తున్నారో వారిని కూడా కలుపుకుని ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో మనమందరమూ ఢిల్లీకి పోదాం . వీలైనంత తొందరగా తెలుగుకు ప్రాచీన భాష గుర్తింపును తేవడం కోసం ఏమేమి చేయాలో అవన్నీ చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(ఈ సందర్భంగా ట్రెజరీ బెంచెస్ నుంచి ఎవరో – తొమ్మిదేళ్ల పాటు ఏమి చేశారు – అని అన్నారు. )
తొమ్మిది సంవత్సరాలు ఏమి చేశామో గాని, తమిళ భాషను ప్రాచీన భాషగా గుర్తింపు ఇస్తుంటే మీమాదిరిగా మేము అధికారంలో ఉండివుంటే చూస్తూ ఊరుకునే వాళ్లం కాదు, తప్పకుండా ఇప్పటికే తెలుగుకు ప్రాచీన భాషగా గుర్తింపు వచ్చి ఉండేది. నేను ఇక్కడ రాజకీయం చేయడం లేదు. మీరు రాజకీయం చేయాలనుకుంటే, చర్చ చేయాలనుకుంటే నాకెటువంటి ఆబ్జకషన్ లేదు, చర్చ పెడదాం. అయితే ఈ విషయంలో రాజకీయం వద్దని అనుకుంటున్నాం . ఎందుకంటే భాష అన్నది అందరికీ సంబంధించినది. తెలుగు భాషను కాపాడుకోవలసిన అవసరం వుంది. మీ యుపిఏ ప్రభుత్వం వచ్చిన తర్వాతే తమిళ భాషను ప్రాచీన భాషగా ఎనౌన్స్ చేశారు. తమిళ భాషను ప్రాచీన భాషగా అక్కడ ఎనౌన్స్ చేస్తుంటే, మీరు ఇక్కడ గాని అక్కడ గాని గవర్నమెంటులో ఉన్నారు కాబట్టి , మా సహకారం కూడా తీసుకుని తెలుగు భాషను కూడా ప్రాచీన భాషగా ఎనౌన్స్ చేసి వుంటే మేము పూర్తిగా ఆనందించేవాళ్లం గాని మీరు తిరిగి ఈవిధంగా క్వశ్చన్ చేయడం మంచిది కాదు. మేము తొమ్మిదేళ్లలో ఏమి చేశాం, మీరు 25, 30 ఏళ్లలో ఏమి చేశారో చర్చిద్దామంటే నాకు అభ్యంతరమేమీ లేదు. చర్చకు సిద్ధంగా ఉన్నాం . దయచేసి రాజకీయాలకు అతీతంగా ఈ విషయాన్ని మాట్లాడండి. మేము పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం . ఆ రకంగా మీరు ఆలోచించుకుని ముందుకు పోవలసిన అవసరం ఉందని తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, తెలుగు భాషకు సంబంధించి మన రాష్ట్రంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రాథమిక స్థాయిలో తెలుగును కంపల్సరీ చేయాలి. ఇంగ్లీష్ మీడియంలో ఒక్కొక్క దగ్గర హిందీ గాని, ఇంగ్లీష్ ను గాను రెండో భాష క్రింద పెడుతున్నారు. వీలైనంత వరకు తెలుగును రెండో భాష క్రింద పెట్టవలసిన అవసరం వుంది. సెంట్రల్ రిక్రూట్‌మెంటులో మన రాష్ట్రానికి చాలా అన్యాయం జరుగుతోంది. అక్కడ హిందీ గానీ ఇంగ్లీష్‌గాని పెట్టారు. దాని వల్ల మనం నష్టం జరుగుతోంది. సెంట్రల్ రిక్రూట్‌మెంటులో జరిగే వ్రాత పరీక్షలను తెలుగులో కూడా వ్రాయడానికి అనుమతించేలా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఎవరైనా ఇతర రాష్ట్రాల వాళ్లుగాని, విదేశీయులు గాని తెలుగు నేర్చుకోవాలనుకుంటే, వారి కోసం ఒక ఇనిస్టిట్యూట్ పెడితే బాగుంటుంది.

అది కూడా ఆలోచించాలని కోరుతున్నాను. రేషన్ కార్డులపై తెలుగు ప్రింట్ చేస్తే బాగుంటుంది. వీలైనంతవరకు తెలుగు పెడితే బాగుంటుంది. మన రాష్ట్రం కాకుండా ప్రక్క రాష్ట్రాలలో తెలుగు మాట్లాడే వారున్నారు. వారంతా తెలుగు పాఠశాల కావాలని అంటున్నారు. కాబట్టి ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి తెలుగు పాఠశాలలు పెట్టడం కోసం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అసెంబ్లీలోనూ, గవర్నమెంట్‌లోనూ ,జి.ఒ.లు వీలైనంత వరకు తెలుగులో వస్తే బాగుంటుంది. ఆ విధంగా ప్రయత్నం చేయాలి. మీరు కేంద్రంతో మాట్లాడండి. అందరం కలిసి వెళ్లి తెలుగును ప్రాచీన భాషగా గుర్తించడం కోసం కేంద్రంతో మాట్లాడుదాము. తెలుగుదేశం పార్టీ దీనికి పూర్తిగా సహకరిస్తుంది.

డా. జి.విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): స్పీకర్ సర్, సభాధ్యక్షులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ తరపున మేము బలపరుస్తున్నాము. తెలుగు భాషకు విశిష్టమైన చరిత్ర ఉంది. రెండు వేల సంవత్సరాల శాసన సాహిత్య చారిత్రక ఆధారాలు కలిగిన భాషగా జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి. ఇది అత్యంత ఆవశ్యకము. జాతీయ స్థాయిలో దేశం మొత్తం మీద తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్య రెండవ స్థాయిలో ఉంది. హిందీ తరువాత అత్యంత ఎక్కువ మంది మాట్లాడగలిగే భాష తెలుగు . దక్షిణ భారత దేశంలో తమిళ భాషను ప్రాచీన భాషగా గుర్తించి తెలుగును గుర్తించకపోవడం విచారకరము. గత ప్రభుత్వాలు కాని ఇప్పుడున్న ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం ప్రధానంగా తెలుగు భాష ప్రాథమిక స్థాయిలో విద్యను అభ్యసించడానికి మనం దృష్టి కేంద్రీకరించవలసిన అవసరం ఉంది. ప్రాథమిక స్థాయిలో తెలుగుకు అత్యంత ఆవశ్యకత ఉండాలని చాలా సందర్భాలలో మేధావి వర్గాలలో, యూనివర్సిటీలలో పనిచేసే వారు గ్రామీణ స్థాయి నుండి అందరూ అడుగుతున్నారు, డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ దేశంలో మొదటి నుండి సంస్కృత భాష ఉంది. సంస్కృతం నుండి ఉద్భవించిన అనే దక్షిణాది ప్రాంతాల భాషలు తెలుగు, కన్నడం, తమిళం . ఈనాడు మన ప్రాంతీయ తెలుగు భాషలలో ప్రాథమిక విద్య అభ్యసించిన తరువాత ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ జరుగుతుంది. అందులో అత్యున్నత వర్గాలవారు కాన్వెంట్ స్కూల్సులో, పేదవారు తెలుగు మీడియం స్కూల్సుకు వెళుతున్నారు. ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ ద్వారా వస్తున్న మార్పుల కారణంగా ఆ పోటీలు తట్టుకునే అవకాశాలు తక్కువ ఉన్నాయి. కాబట్టి సంస్కృత భాషను ఎవరైతే మాట్లాడగలరో, వ్రాయగలరో తద్వారా తెలుగు భాష ప్రావీణ్యాన్ని సాధించిన వర్గాల అందరి కంటే ముందు ఇంగ్లీషు నేర్చుకున్నారు. అందరి కంటే ముందు ఆంగ్లీకరణ చెందారు. తద్వారా రెండు వర్గాల వారికి సామాజిక పరిజ్ఞానం, శాస్త్రీయ పరిజ్ఞానం, సాంకేతిక రంగాలలో పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల వారితో సమాన స్థాయిలో ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు కాలేకపోయారు . కొన్ని వర్గాల వారు దీనిని దృష్టిలో పెట్టుకొని తెలుగు భాషను ప్రోత్సహిస్తూ జాతీయ భాషను ప్రాచీన భాషగా గౌరవిస్తే గ్రామీణ స్థాయిలో ప్రాథమిక స్థాయిలో ఇంగ్లీషు విద్యను ఇంగ్లీషు మీడియమ్‌ను ప్రోత్సహించవలసిన బాధ్యత భావితరాలు గ్లోబలైజేషన్‌లో భాగస్వాములు, ప్రపంచీకరణలో భాగస్వాములు కావాలంటే తెలుగు భాషను , ఇంగ్లీషు భాషను కూడా సమాన స్థాయిలో గౌరవించవలసిన అవసరం ఉందని టిఆర్ఎస్ పక్షాన మేము భావిస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, సభా నాయకుల వారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ ఇంకొక చిన్న అంశం ఏమిటంటే ఇది కేంద్ర ప్రభుత్వాన్ని మనం కోరే తీర్మానం . మా వైపు నుండి మేము కోరేది ముఖ్యమంత్రిగారు తెలుగు అమలు విషయంలో ఒక స్పష్టమైన ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. తెలుగు భాషకు సంబంధించి ఒక విశిష్టమైన అనుభవం ఉంది. చాలామంది తెలుగు కవులు, ప్రాచీన కవులు వ్రాసిన అనేక రకాల ఆధారాలు మనముందున్నాయి. దేశ భాషలందు తెలుగులెస్స . ప్రపంచంలో మూడు వేల భాషలుంటే అంతరించి పోయే భాషలలో తెలుగు కూడా ఒకటి. దీనికి కారణమేమిటి? ఇంట్లో గెలిస్తే బయట గెలవడం చాలా సులువు. తెలుగు భాషకు మన రాష్ట్రంలోనే తగిన ప్రాధాన్యత లేకపోవడం ఇందులో ప్రధానమైన అంశంగా ఉంది. ప్రాచీన భాషగా గుర్తించాలనే ఆందోళన ఎంతో కాలం నుండి ఉన్నప్పటికి ఇప్పుడు భాషకు సంబంధించి ఉత్సవాలు జరుగుతున్న తరుణంలో పార్లమెంటులో భాష మీద మమకారం ఉన్న వారు మాది, మా సంస్కృతి అనడంలో వారు గుర్తింపు కోరడంలో తప్పులేదు. ఆ విధంగా తెలుగు భాష గురించి కూడా అనేక రకాలుగా అనేక చారిత్రక ఆధారాలున్నాయి. వాటన్నిటిని కేంద్రప్రభుత్వాన్ని సంబంధించి ఖచ్చితంగా ఆలోచింప చేసి ఇది ప్రాచీన భాషగా నూటికి నూరు శాతం అవుతుందని నచ్చచెప్పడంలో సఫలీకృతులం అవ్వవలసి ఉందని ఆ విధంగా కేంద్రంతో అనేక రకాలుగా ఒత్తిడులు తేవాలి. రెండు వేల సంవత్సరాల తెలుగు భాషకు సంబంధించి ఇటీవల వరకు లిఖిత వాఙ్మయం లేకపోవడం కొంత వెనుకబాటు తనానికి కారణమైంది. తెలుగు బయటకు వస్తుంది. దాని జననం కంటే ముందు శక్తులు లాంటివి అనేక భాషలున్నాయి. ఆచరణలో అనేక భాషలున్నాయి. ప్రధానమైన వలస వాదులు పెట్టిన ఇంగ్లీషు. పరిపాలన చేసిన ఉర్దూ . ఇవన్నీ ఉండడం వల్ల దీనికి ప్రాధాన్యత రాలేదు. తుపాకీ చూపిస్తూ తుపాకీతో మన శరీరాన్ని స్వాధీనం చేసుకోగలము. కాని భాషా ప్రావీణ్యంతో మనిషి ఆత్మను కూడా స్వాధీనం చేసుకోవచ్చు . భాష చాలా విశిష్టమైనది. దీనికి ప్రాచీన స్టేటస్ ఇవ్వడంలో ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వం మనకు తోడ్పడాలని అందుకోసం అఖిలపక్షంతో ఒక డెలిగేషన్ ఇచ్చి మన భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని తెలియచేస్తున్నాను. మనకు తెలిసిన భాషలో మనం వాడుతున్న భాషలో పరిపాలన సాగాలి. గౌరవనీయులైన ఎన్.టి.రామారావుగారు తెలుగు కోసం కొంత ప్రయత్నం చేసినా దాని తరువాత అంతగా జరగలేదు. అంతకుముందు భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పొట్టి శ్రీరాములు తమ ప్రాణాన్ని బలిదానం చేసినా భాషకు కావలసినంత ప్రాధాన్యత రాలేదు. ఇది అత్యంత బాధాకరము. ఎవరెవరు పరిపాలన చేశారో ఆ పాలక పక్షాల మీద ఈ భాద్యత ఉంది. ఇది ప్రక్షాళన కావాలంటేదీనిని అన్ని రకాలుగా వాడుకలోకి తేవాలి. భాషా ప్రయుక్త రాష్ట్రాలలో అన్ని రాష్ట్రాలు తమ ప్రాంతీయ భాషలో అన్ని రకాల అంశాలు బయట పెడుతున్నారు. దురదృష్టమేమిటంటే మన తెలుగు వాళ్లిద్దరు కలిస్తే ఏదో ఒక పరాయి భాషలో మాట్లాడుతున్నారు. తెలుగు భాష మాట్లాడితే ఎంతో నామోషీగా ఉంటుంది. తెలుగు భాష గురించి మనం ఆలోచించాలి. కాబట్టి సభలో ఉన్న వారందరం విజ్ఞులుగా ప్రపంచ వ్యాపారం కోసం తహతహలాడుతున్న దేశాలలో మన సంస్కృతి నాశనం అవుతుంది. ప్రపంచీకరణ పేరుతో మన సంస్కృతి, సాహిత్యం, తెలుగు పాటలు ఖాళీ అవుతున్నాయి. తెలుగుకు సంబంధించిన ప్రాధాన్యత పోతోంది. పాశ్చాత్య దేశాల నాగరికత పెరిగిపోతుంది.

మ. 12.20

దీనికోసం ప్రజా నాట్య మండలి వాళ్లు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున జాతర నిర్వహించారు. దీనికి ఉన్న ప్రాముఖ్యతను తెలియజేసారు. రాఘవరెడ్డి గారు మేము తెలుగుకు సంబంధించి, అధికారులను అడిగాము. ముఖ్యంగా ఐ.ఎ.ఎస్ అధికారులలో తెలుగు మీద మమకారం ఏర్పడితే ఈ భాష ఖచ్చితంగా అమలులోకి వస్తుంది. తల్లిని, తండ్రిని చంపేసి న్యాయస్థానం వారు ముద్దాయిని శిక్షవేసే ముందు ఏమి కోరుకుంటావని అడిగితే, అయ్య, అమ్మ లేనివాడిని నన్ను రక్షించు అన్నట్లు ఉంది, తెలుగు భాషను అమలు చేసే విషయంలో పాలక పక్షాల పరిస్థితి. ఇప్పుడైనా సరే ముందుకు వెళ్లాలి. ఆ తీర్మానంతో చేతులు దులుపుకోవద్దు. ఖచ్చితమైన ఆలోచన ఉండాలి. ఇంట్లో ఈగల మోత, బయట పల్లకీల మోత కావాలంటే ఉండదు. అందుకని అటువైపు నుండి ఆలోచించాలి. ఇప్పటికైనాసరే, అందరి జిల్లా కలెక్టర్లకు తెలుగును ఖచ్చితంగా అమలు చెయ్యాలని ఆదేశాలివ్వాలి. అమలు చెయ్యకపోతే, తగిన విధమైన చర్యలుంటాయని చెప్పండి. ఒకొక్క నెల ఒకొక్క డిపార్ట్‌మెంట్ వారీగా తెలుగుకు సంబంధించి ఖచ్చితమైన పద్ధతులలో అమలుచెయ్యాలని చెప్పండి. మన ప్రభుత్వం ఖచ్చితమైన విశ్వాశంతో ఉంటే తెలుగు వస్తుంది. తెలుగు అనేది ఇప్పటికే అవమానానికి గురయ్యింది. ఏది ఏమైనా సరే, తెలుగుకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి దానిని గుర్తించాలని డిమాండ్ చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తలియజేస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మా పార్టీ పూర్తిగా బలపరుస్తుంది. అయితే, తెలుగు భాషని ఎందుకు ఇప్పటివరకూ ప్రాచీన భాషగా గుర్తించలేదో, దానికి సంబంధించి మన ప్రయత్నంలో లోపాలున్నాయా తెలియజెయ్యాలి. మనిషి అనేటువంటి వాడు అన్ని పనులు చేయగలడు. ప్రధానంగా హావభావాలను వ్యక్తం చేయడానికి భాష అనేటువంటిది చాలా ముఖ్యమైనది. భాష లేకపోతే భావాలను వ్యక్తం చేయలేము. భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలకు సంబంధించి పెద్దఎత్తున ఆందోళన జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి విడివడిగా ఉన్నటువంటి తరుణంలో మనమంతా కూడా ఒకే రాష్ట్రం ఏర్పాడాలని పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగిందని ఈ సందర్బంగా తెలియజేస్తున్నాను. తెలుగుభాషకు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. సాహిత్య చరిత్ర ఉంది. సంస్కృతి నుండి ఈ భాష ఉద్భవించిన సంగతి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. తమిళ, కన్నడ భాషలతో సమతూగినటువంటిది మన తెలుగు భాష. ఆంధ్ర దేశంలో కూడా తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టబడినప్పటికీ ఈ మధ్యకాలంలో ఇంగ్లీష్ ముందుకు వస్తుంది. దీనికి సంబంధించి ప్రతి చోటా అన్ని లెటర్స్ ఇంగ్లీషులోనే వస్తున్నాయి. మన రాష్ట్రంలో మూడవ తరగతి నుండి ఇంగ్లీషు ప్రవేశపెట్టాలనే ఆకాంక్ష పెరుగుతుంది. మన పిల్లలలో కూడా పాఠ్యాంశాలన్నీ ఇంగ్లీషులోనే నేర్చుకోవాలనే ఆకాంక్ష వల్ల తెలుగు భాష ఇంగ్లీషుగా మరిపోతుంది. దీనిగురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. బ్రిటీష్ వారు కూడా విధి లేక గతి లేక 1943వ సంవత్సరంలో న్గాజు మీద ముద్రించన భాషలలో , ఇంగ్లీష్ , బెంగాలీతోబాటు తెలుగును కూడా ముద్రించారని తెలియజేస్తున్నాను. ప్రపంచ బ్యాంకుకు సంబంధించి స్టివెన్షన్ అనే బృందం కృష్ణా జిల్లాకు వచ్చినప్పుడు సమాచార శాఖ వారు విజ్ఞాపన పత్రాన్ని ఇంగ్లీషులో ఇచ్చారు. ఇది చాలా బాధాకరం. ఈ రకంగా తెలుగు భాషను చిన్న చూపు చూస్తున్నారు. చాలా మంది ఈ విషయమై ఆవేదన వ్యక్తపరస్తున్నారు. తెలుగును తప్పనిసరిగా గౌరవించాలని, తెలుగును అధికార భాషగా గుర్తించిన మనం

అమలుపరచడంలో ఎందుకు వైఫల్యం చెందుతున్నామని అడుగుతున్నాను. తమిళ భాషను కేంద్రప్రభుత్వం ప్రాచీన భాషగా గుర్తించింది. తెలుగును కూడా ప్రాచీన భాషగా గుర్తించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. చాలా సంతోషం. కేంద్రంలో మా ప్రభుత్వం ఉంది తప్పనిసరిగా తీసుకొస్తామని నమ్మకం ఉండొచ్చు, నేను కాదనడం లేదు. ఆల్ పార్టీ డెలిగేషన్‌ని కూడా తీసుకెళ్లండి. తెలుగును ప్రాచీన భాషగా గుర్తించడం మంచిదని మా పార్టీ తరపున తమరి ద్వారా గౌరవముఖ్యమంత్రి గారికి తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker sir, I wish I could have spoken in Telugu but my Telugu language is not perfect enough to speak.

(At this juncture, the Hon'ble Members belonging to treasury benches demanded Sri Akbaruddin Owaisi to speak in Telugu language)

Sir, about this resolution, all the Members are insisting me to speak in Telugu. I wish I could have spoken Telugu. I am learning Telugu, probably by the next session I would be in a position to speak in Telugu. And after trying to learn Telugu language, I have come to know so much about the Telugu language and it is a very beautiful language. The sweetness of poetry, which is found in Urdu language, is also found in Telugu language. But it is sad that the Telugu language was not given ancient language status, which it should have been given. I know that some historians might not agree, which I am now going to say. In epic Mahabharata, it has been mentioned that Telugu speaking people also had taken part in the war of Mahabharata. So Telugu language is very ancient and it should be given the ancient language status. Even in Quli Qutub Shahi dynasty time also many Quli Qutub Shahi rulers have given due honour to Telugu poets. And even the rulers of Asfi Jahi dynasty also gave importance to the Telugu language and accorded its due share.

I would also like to bring to the notice of this august House that I have studied Medicine in Gulbargha, situated in Karnataka. I was very surprised to see that the people living in Karnataka were forced to learn Kanada. I have learnt Kanada language there and after learning Kanada language only it has become very easy for me to learn Telugu language. The way, in which Karanataka Government is implementing the

Kanada language, the same way should be adopted in the State of Andhra Pradesh also.

ము .12.30

because it is a very sad but crude reality that Telugu language is gradually dying in the State of Andhra Pradesh. నేను నా పార్టీ తరఫున ఈ రిజల్యూషన్‌ను సపోర్టు చేస్తున్నాను. Thank you.

శ్రీ జి. కిషన్ రెడ్డి:-అధ్యక్షా, తెలుగు ఎంత ప్రాచీన భాష అంటే ఇంతకు ముందు చెప్పినట్లు మహాభారత కాలంలోఆ యుద్ధంలో తెలుగు వారు పాల్గొన్నట్లు ఆధారాలు ఉన్నాయి. అదే కాలంలో కంసునికి మరియు శ్రీకృష్ణునికి, బలరామునికి యుద్ధం జరిగినప్పుడు వారికి మద్దతుగా చాణూరుడు, ముష్టికుడు కూడా పాల్గొన్నారని ఆంధ్ర మల్లులను కూడా అందులో మద్దతు గా తీసుకువెళ్లారని అధారాలు ఉన్నాయి. క్రీస్తు పూర్వం 300 కు ముందు అశోకుని సామ్రాజ్యంలో కూడా మౌర్యుల కాలంలో ఆంధ్ర రాజులైన శాతవాహనులు సామంతులుగా ఉన్న విషయం కూడా మనకు తెలుసు. అశోకుని తరువాత మౌర్య సామ్రాజ్యం బలహీనపడడం ఆ రోజు శాతవాహనులు స్వతంత్ర రాజ్యంగా డిక్లేర్ చేసుకున్న విషయం మనకు తెలుసినదే. ఇంగ్లీషు భాష నేర్చుకోవడం మంచిదే కానీ మాతృభాషను కించపరచే విధంగా వ్యవహారం జరుగుతోంది. అది నేరం అని చెప్పి కోరుతున్నాను. వివిధ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగు అమలులో అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో కూడా తెలుగు మాతృ భాషగా ఒక అంశాన్ని విధిగా బోధించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ అది అమలు కావడం లేదు. ఇంతకు ముందు చెప్పినట్లు ప్రపంచంలో ఉన్నటువంటి ఆరు వేల భాషలలో ఇప్పటికే మూడు వేల భాషలు మృత భాషలుగా మారిపోయే పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా తెలుగు భాషను మృత భాషలో చేరకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. పాలనా భాష అయిన బోధనా భాషగా తెలుగును అమలు చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజు ఫ్రాన్స్ వెళ్లినా అక్కడ దిగగానే వారికి ఇంగ్లీషు వచ్చినప్పటికీ ఫ్రెంచ్‌లోనే మాట్లాడతారు. మనం చైనాలో బీజింగ్‌లో దిగగానే అక్కడి అధికారులు కానీ మంత్రులు కానీ వారికి ఇంగ్లీషు వచ్చినప్పటికీ కూడా తప్పకుండా చైనీస్ మాట్లాడతారు. మన పక్కన ఉన్న కర్ణాటక కానీ, తమిళనాడు కానీ ఏ రకంగా తెలుగును ప్రోత్సహిస్తున్న విషయం మనం చెప్పవలసిన అవసరం లేదు. తెలుగును అవమానం చేసే పరిస్థితి ఈ రోజున ఆలోచన చేస్తున్నారు. గతంలో కూడా నేను ఈ యొక్క పద్మా వతీ మహిళా విశ్వవిద్యాలయాన్ని పద్మావతీ వుమన్ యూనివర్శిటీగా మార్చాలని అన్నప్పుడు నేను దాని కారణంగానే వ్యతిరేకించిన విషయం కూడా నేను పునరుద్ఘాటిస్తున్నాను. ఈ రోజు అదే రకంగా తెలుగు భాష లిపి ఒకటే అయినప్పటికీ కూడా అనేక భాషలలో ఎంతో మృదుమధురమైన, తేనె అయిన భాష తెలుగు అని ఈ సందర్భంగా సవినయంగా మనవి చేస్తున్నాను. తేనెకంటే తీయనైన భాష తెలుగు భాష అని చెప్పి కవులు తెలుగు భాషను పొగడిన విషయం గుర్తుచేస్తున్నాను. అధికారులు ఎక్కడ వీలైతే, ఎంత మేరకు వీలైతే అంత మేరకు తెలుగు భాషను, తెలుగు భాష ప్రాముఖ్యతను అవమానం చేయడం పాలనా వ్యవస్థలో జరుగుతున్న విషయం. ఈ రోజు తీర్మానం కూడా తెలుగు భాష ప్రాముఖ్యతను గురించి పెట్టుకుంటూ బ్రాకెట్స్‌లో **classical language** అని పెట్టారు. అది అవసరమా?

ఒక చాలా ప్రాముఖ్యత గల తెలుగు భాష గురించి మాట్లాడుతూ, తెలుగు భాష ప్రాచీన భాష అని చెప్పుకుంటూ మరొక పక్కన బ్రాకెట్స్‌లో **classical language** అంటే తెలుగు భాష మనుగడ పరభాషతో మన యొక్క మనుగడ ఉందని పరోక్షంగా అధికారులు ఏ రకంగా మనతో పొరపాట్లు చేయిస్తున్నారు అన్న విషయం మీ ద్వారా చెబుతూ అధికార భాష పక్కన బ్రాకెట్స్‌లో క్లాసికల్ లాంగ్వేజ్ అని పెట్టిన దానిని ముఖ్యమంత్రి గారు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ఈ తెలుగు భాషను ఎంత మేరకు వీలైతే అంత మేరకు ప్రాముఖ్యతను ఇవ్వాలని, ప్రోత్సహించాలని కోరుతున్నాను. ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

*శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ):- అధ్యక్షా, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు విశిష్టమైన చరిత్ర గల ప్రాచీన భాషగా రెండు వేల సంవత్సరాల చరిత్ర ఆధారాలు గల ప్రాచీన భాషగా తెలుగును గుర్తించాలని కోరుతూ ఈరోజు తీర్మానాన్ని ప్రవేశ పెట్టినందుకు వారికి హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ తీర్మానానికి నేను సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నాను. ఇది 2004 అక్టోబరు, 12 న తమిళ భాషను ప్రాచీన భాషగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. అప్పుడు 1000 సంవత్సరాలు మించి చరిత్ర ఉంటే చాలని ఒక నోటిఫికేషన్ విడుదల చేసి తమిళాన్ని ఆ రోజున ప్రాచీన భాషగా గుర్తించారు. అప్పుడు కొంతమంది భాషా ప్రియులు ఇదే తీర్మానాన్ని శాసన సభ సమావేశాలు డిసెంబరులో జరుగుతున్నప్పుడు అన్ని రాజకీయ పక్షాలు ముందుకు తెచ్చి తెలుగును ప్రాచీన భాషగా గుర్తించడానికి ఈ శాసన సభలోతీర్మానం చేస్తే బాగుంటుందని విజ్ఞాపనలు అందించడం జరిగింది. ఆ విజ్ఞాపన పత్రం వివిధ పక్షాలతోబాటు మాకు కూడా ఇచ్చారు. ఇచ్చినప్పుడు నేను గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు ఇద్దరమూ ఇదే అంశాన్ని అనధికార తీర్మానంగా ఇక్కడ నోటీసు ఇవ్వడం, అది 2004 డిసెంబరు 17 న అజెండాలో కూడా రావడం జరిగింది. అయితే అది శాసన సభలో చర్చకు రాకుండానే వాయిదా పడింది. అయితే మొదటి నోటిఫికేషన్ విడుదుదల చేసిన తరువాత మళ్లీ నవంబరు 25 న రెండవ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. దానిలో 1500, 2000 సంవత్సరాల చరిత్ర ఉంటే తప్ప ప్రాచీన భాషగా మరి ఏ భాషనూ గుర్తించడానికి వీలు లేదని నోటిఫికేషన్ విడుదల చేశారు అలా విడుదల చేసిన మీదట తమిళ భాష తప్ప మరి ఏ భాష కూడా ప్రాచీన భాషగా గుర్తించడానికి వీలు లేకుండా కొన్ని నియమనిబంధనలు కూడా పెట్టడం జరిగింది. కొంతమంది తమిళ భాషా వేత్తలు, తమిళనాడుకు చెందిన కేంద్ర మంత్రుల యొక్క కుట్ర ఫలితంగా జరిగిందని చెప్పక తప్పదు. ఈ విషయం కొంతమంది ప్రొఫెసర్స్ నా దృష్టికి తెచ్చినప్పుడు నేను ఢిల్లీలో ఆచార్య కస్తూరి విశ్వనాథం గారిని తీసుకు వెళ్లి ఈ జరుగుతున్న విషయాన్ని గౌరవ సాంస్కృతిక వ్యవహారల మంత్రి జైపాల్ రెడ్డిగారి దృష్టికి తీసుకు వెళ్లి ఈ రకంగా మన తెలుగు భాషకు అన్యాయం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. దీనిని అడ్డుకోవాలని నేను కోరడం జరిగింది. తెలుగు భాషకు చాలా ప్రాచీనమైన చరిత్ర ఉంది. మూడు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. రెండు వేల సంవత్సరాల శాసన ఆధారాలు ఉన్నాయి కనుక మన భాషకు నష్టం జరగకూడదన్న భావనను అయన వెలిబుచ్చడం జరిగింది. మనకు వేల సంవత్సరాల చరిత్ర ఉన్న మాట వాస్తవమే. కానీ ఒక భాషకు వెయ్యి సంవత్సరాల ప్రాతిపదిక మీద గుర్తింపు ఇచ్చి మరొక భాషకు వచ్చే సరికి 1500, 2000 సంవత్సరాలు ఉండాలని నిబంధన పెట్టడం ఆ భాషలో అన్యపదాలు చేరకూడదని ఒక

* An asterisk before the name indicates confirmation by the Member.

మెలిక పెట్టడం అంత సమంజసం కాదని, సహేతుకంగా లేదని చెప్పక తప్పదు. రెండవ నోటిఫికేషన్ విడుదల అయిన తరువాత ఇటీవల కాలంలో రాష్ట్రం అంతా కూడా చాలా పెద్ద ఎత్తున ఆందోళన రావడం మన అందరికీ తెలిసిన విషయమే.. ప్రత్యేకించి ఈ సందర్భంలో ఇవ్వాళ ప్రభుత్వం తరపున ఉన్న సంస్థలు మన అధికార భాషా కమిషన్, తెలుగు విశ్వ విద్యాలయం ఈ రెండు సంస్థలు ఈ విషయం మీద ప్రజల మధ్యకు వెళ్లారు. ప్రజలకు వివరించారు. ప్రజల మద్దతు కూడగట్టుకోవడానికి ప్రయత్నం చేశారని చెప్పక తప్పదు. అందుకని ప్రత్యేకంగా అధికార తెలుగు భాషా కమిషన్ అధ్యక్షుడు ఎ.బి.కె.. ప్రసాద్‌గారు అలాగే తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆవుల మంజులత గారు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేసి తెలుగు భాషకు ప్రాచీన హోదా లభింప చేయాలని ప్రభుత్వ పక్షాన ప్రజలలో కొంత జాగరూకత, చైతన్యం కలిగించడానికి వారు ఎంతో కృషి చేయడం జరిగింది. తెలుగు భాష ఉద్యమ సమాఖ్య పెద్ద ఎత్తున చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టుకున్న దాని మీదట ముఖ్యమంత్రి గారు ఈ విషయం కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం ఒక టాస్క్‌ఫోర్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఏది ఏమైనా ఇవ్వాళ శాసన సభ ద్వారా కొంతబలం చేకూరుతున్నది. అయితే ఈ తీర్మానంతొ సరిపుచ్చుకుండా మనం కేంద్ర ప్రభుత్వం మీద తీవ్రమైన వత్తిడి తీసుకు రావలసిన బాధ్యత అన్ని పక్షాల మీద ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు తెలుగు భాష అధికారులు చాలా శ్రద్ధాసక్తులతో దీనికి ఎంతో కృషి చేస్తున్నారు. గతంలో ఇదే శాసన సభలో చాలా పర్యాయాలు నేను తెలుగు భాషకు సంబంధించి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక పర్యాయాలు మాట్లాడడం జరిగింది.

మ. 1240

ఈరోజు తెలుగు భాష పట్ల అపారమైన ప్రేమను ప్రదర్శించినందుకు చంద్రబాబునాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రత్యేకించి మాతృభాషలో బోధనను గురించి ఆయన మాట్లాడడం జరిగింది. గతంలో ప్రత్యేకించి తెలుగు నేర్చుకోకుండానే, ' అ, ఆ ' లు దిద్దకుండానే పట్టభద్రులు అవుతున్నది ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మరెక్కడా కాదు. వేరే రాష్ట్రాలలో ఈ పరిస్థితి లేదు. అందువల్ల తెలుగు మాధ్యమంగా ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశపెట్టబడాలని ఒక అనధికార తీర్మానాన్ని నేను శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగింది. అప్పటి విద్యామంత్రి మండవ వెంకటేశ్వరరావు ప్రభుత్వ పక్షాన జీవో జారీ చేస్తామని చెప్పడమే కాకుండా జీవో జారీ చేశారు. అనేక విధాలుగా తెలుగుకు చాలా అన్యాయం జరుగుతోంది. అధికార భాషగా తెలుగు అని చెప్పుకుంటూనే ఆంధ్రప్రదేశ్ సచివాలయం ముందు, ప్రవేశ ద్వారం దగ్గర తాటికాయలంత అక్షరాలతో ఇంగ్లీషులో 'సెక్రటేరియట్' అని వ్రాసి, క్రింద తెలుగులో వ్రాయడం జరిగింది. నేను తెలుగు భాషోద్యమ సమాఖ్య పెద్దలతో కలిసి ఆందోళన చేయగా అరెస్టులు చేయడం కూడా జరిగింది. తరువాత ప్రభుత్వం తెలుగులో వ్రాసింది. తెలుగును గురించి పట్టించుకోని పరిస్థితి వుంది. అధికార భాష అయిన తెలుగు బోధనా భాషగా విఫలం కావడానికి కారణం ఆనాటి తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో తెలుగు భాష పట్ల శ్రద్ధ వహించకపోవడం . ఆనాడు, ఈనాడు, ఏనాడు కూడా తెలుగు భాషా మాధ్యమంగా విద్యా బోధన జరగాలని, అందుకు తగిన విధంగా కార్యక్రమం తీసుకోవాలని నేను కోరుతూ వచ్చిన విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రాథమిక విద్య తెలుగు మాధ్యమంలో జరిగే విధంగా చర్యలు చేపట్టవలసిన అవసరం వుంది. అధికార భాష అమలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా

కోరుతున్నాను. సంతోషకరమైన విషయం ఏమంటే రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వచ్చిన వెంటనే ప్రసిద్ధ పాత్రికేయుడు ఎ.బి.కె. ప్రసాదును అధికార భాషా కమిషనర్‌గా చేశారు. అంతకుముందు చాలా సంవత్సరాలు అధికార భాషా అధ్యక్షుడు ఆ పదవి ఖాళీగా వుండడం జరిగింది. అనేక సంవత్సరాలు నియామకాలు జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నియామకాలు చేయడం, అప్పటి నుండి అధికార భాషా కమిషన్ శ్రద్ధాసక్తులతో పనిచేస్తూ రావడం జరిగింది. అన్నిటికంటే ప్రత్యేకించి సంతోషకరమైన విషయం, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు చెప్పవలసిన విషయం ఏమంటే వారు అధికార భాషా కమిషన్‌కు రు. 80 లక్షలు కేటాయించారు. గతంలో వారు అక్కడి నుండి, యిక్కడి నుండి తెచ్చి వాడుకోవడం తప్ప వారికి నిధులు కేటాయించబడలేదు. అధికార భాషగా తెలుగు రాష్ట్రంలో అమలయ్యే విధంగా చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. మన శాసనసభకు సంబంధించి కూడా , మనకు యిస్తున్న బిల్స్‌లో తెలుగు చదువుతూ వుంటే కృతకంగా వుంటోంది. వాడుక భాషలో పదాలు వుండే విధంగా తర్జుమా చేసి యివ్వవలసిన అవసరం వుంది. తెలుగులో వున్న బిల్స్ చదువుతే అర్థం కాని భాషను వాడడం జరుగుతోంది. అర్థం కాని తెలుగు పదానికి అర్థం ఇంగ్లీషులో చూసుకోవలసి వస్తోంది. ఈనాడు తెలుగులో వాడుకలో వున్న పదాలను యిక్కడ వుపయోగించే విధంగా జాగ్రత్తపడవలసిన అవసరం వుందని గౌరవ అధ్యక్షుల వారికి మనవి చేస్తున్నాను. అధికార భాషా కమిషన్ వారిని సంప్రదించి చక్కటి తెలుగు పదాలు వాడుకలోకి తీసుకురావలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. నేటి ప్రజా జీవన రంగంలో తెలుగు ప్రాముఖ్యత రోజురోజుకు తగ్గుతూ రావడం అనేది ప్రమాదకరమైన విషయమని మనవి చేస్తున్నాను. ఈనాడు ' యునెస్కో' వారు 30 శాతం మంది వరకు ఎవరైతే తమ భాషను మాట్లాడకుండా పోతారో ఆ భాష మృత భాష అవుతుందని పేర్కొనడం జరిగింది. నేడు 15 కోట్ల మంది తెలుగు వారు వున్నారని చెబుతున్నాము. అందులో 9 కోట్ల మంది విద్యావంతులు అవుతే , ఆ తొమ్మిది కోట్ల మందిలో తెలుగు చదవడం , వ్రాయడం తెలిసిన వారు 5 కోట్ల మంది మాత్రమే వున్నట్లుగా కొన్ని లెక్కలు చెబుతున్నాయి. అంటే నాలుగు కోట్ల మంది వేరే భాషలో విద్యనభ్యసించారు. తెలుగు జనాభాలో తెలుగు చదవగలిగిన వారు 33 శాతం మంది మాత్రమే వున్నారని చెబుతున్నారు. ఈ పరిస్థితులను గమనించి తెలుగును నేర్చుకున్న వారికి మనం తగు ఉద్యోగ కల్పన చేయడానికి చర్యలను చేపట్టవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

( బెల్ )

ఈనాడు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని చారిత్రక తీర్మానంగా భావిస్తూ, ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈనాడు ద్రవిడ భాషల్లో తెలుగు అతి మధురమైనదని , ప్రాచీనమైనదని రాబర్ట్ కాల్‌వెల్ 1857 వ సంవత్సరంలో చెప్పారు. ద్రవిడ భాషల్లో కెల్ల తెలుగు భాష అతి మృదువైన భాష అని, ప్రతి పదం అజంతమని, అందుకే అది ' ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ ' అనిపించుకుందని జి.ఎ. గారిసన్ 1906వ సంవత్సరంలో అన్నారు. జె.బి.యస్. హల్దేన్ ప్రముఖ భాషావాది. జాతీయ భాషకు కావలసిన అన్ని లక్షణాలు తెలుగు భాషకు వున్నాయని ఆయన 1958లో చెప్పారు. అలాంటి మధురమైన భాష, హిందీ తరువాత ఈ దేశంలో అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు భాష. తెలుగును ప్రాచీన భాషగా గుర్తించడానికి కావలసిన అన్ని శాసనాలు, ఆధారాలు వున్నాయి. అటువంటి తెలుగు భాషను

ప్రాచీన భాషగా గుర్తించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద వుంది. తెలుగును ప్రాచీన భాషగా గుర్తించే విషయంలో తెలుగు వారం అందరం ఐక్యంగా పోరాడవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. తెలుగు భాషలో మాట్లాడుతున్నందుకు నాకెంతో ఆనందంగా వుంది. తెలుగు భాషను ముందుకు తీసుకుపోవడానికి, తెలుగు భాష మృత భాషగా కాకుండా చూడడానికి , తెలుగు భాషకు అంతర్జాతీయ గౌరవం లభింపజేయడానికి మనమంతా కలిసికట్టుగా కృషి చేద్దామని మనవి చేస్తూ , ముఖ్యమంత్రిగారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ తీర్మానాన్ని సమర్థిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈరోజు ఒక వైపు సంతోషంగా వుంది. ఎందుకంటే చాలా రోజుల తరువాత మనం ఒక ప్రాచీన భాషగా తెలుగును గుర్తించాము. ఈ శాసనసభలో తీర్మానం పెట్టాము. మరొకవైపు బాధగా కూడా వుంది. ఎందుకంటే ఒక భాషను ప్రాచీన భాషగా గుర్తించడానికి సంబంధించినటువంటి చారిత్రక ఆధారాలున్నప్పటికీ , వాటిని జాగ్రత్తగా పరిశీలించి కేంద్రం గుర్తించలేదు. ఎవరూ ఈ భాషను గురించి రికమండ్ చేయవలిసన అవసరం లేదు అధ్యక్షా. ఏదయినా రాజకీయ ఒత్తిడి వుంటే తప్ప కనీసం భాషలను కూడా ప్రాచీనమా, కాదా అని నిర్ధారించే పరిస్థితి కేంద్రంలో లేదు అనే వాస్తవం గుర్తించిన తరువాతే ఈనాడు ఈ తీర్మానం పెట్టవలసిన పరిస్థితి ఏర్పడిందని నేను అనుకుంటున్నాను. అధ్యక్షా, ఈమధ్య కాలంలో తెలుగు విశ్వవిద్యాలయం కులపతి గారు అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించినప్పుడు ఆయన చాలా విషయాలు ప్రస్తావించారు అధ్యక్షా. తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించడానికి అక్కడున్న అన్ని పార్టీల వారు రాజకీయాలకు అతీతంగా ఏ విధమైన ఒత్తిడి తెచ్చారో వారు వివరించారు. మనం ఆ పని చేయలేకపోయినాము. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ తెలుగు భాషను ప్రాచీన భాషగా యిన్ని సంవత్సరాలుగా పరిరక్షించుకుంటూ వచ్చాము. ఆనాటి రాజకీయ వ్యవస్థలో , వారి ప్రోత్సాహం లేకుండా భాష అనేది వికసించదు. ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను యిచ్చి తెలుగు భాషను పరిరక్షించడానికి ప్రయత్నం చేయకపోతే అనేక యిబ్బందులు ఏర్పడతాయి. ముందుగా మన శాసనసభ్యులం, శాసనకర్తలం ఆలోచించవలసింది ఈ భాషకు మనం ఎంత ప్రాధాన్యం యిస్తున్నామనేది. ముందుగా మనం ప్రాధాన్యత యిచ్చి, ఆ తరువాత కేంద్రంపై ఒత్తిడి చేయడానికి అవకాశం వుంటుందేమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇంకా ఆలశ్యం చేయకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా , తెలుగును ప్రాచీన భాషగా గుర్తించడానికి కృషి చేయాలని నా అభిప్రాయం తెలియజేస్తున్నాను. అంతే కాకుండా అన్ని పాఠశాలల్లో ఈనాడు విద్యాభ్యాసం రెండు రకాలుగా జరుగుతోంది. కొంతమంది పూర్తిగా ఆంగ్ల భాషలోను, మరికొందరు పూర్తిగా తెలుగు భాషలోను చదువుకోవడం జరుగుతోంది. ఆంగ్లమాధ్యమం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తెలుగు అంటే ప్రాథమికంగా కూడా తెలియకపోవడం మిక్కిలి బాధాకరం .

మ.12.50

కాబట్టి ప్రభుత్వపరంగా తీర్మానం తీసుకుని, ఖచ్చితంగా తెలుగును సెకండ్ ల్యాంగ్వేజ్‌గా అన్ని పాఠశాలల్లో కంపల్సరీగా తెలుగును నేర్పే విధంగా చర్య తీసుకున్నట్లయితే, మన యొక్క సంస్కృతి,

సాంప్రదాయాలు కాపాడబడతాయి. ఎందుకంటే అవే ఒక జాతికి గుర్తింపునిచ్చేవి. ప్రస్తుతం ప్రపంచీకరణ పేరుతో ఆధునిక పరికరాలు, టి.వి.లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అందుబాటులోకి వచ్చిన తరువాత భాషే అంతరించిపోతున్నది. కాబట్టి ప్రస్తుత సమయంలో భాషను నిలబెట్టుకోవడమే చాలా కష్టంగా ఉంది. అటువంటి పరిస్థితులు భవిష్యత్తులో రాబోతున్నాయి. కాబట్టి ఈ విషయమై మన ప్రభుత్వం కూడా గట్టి చర్యలు తీసుకుంటే తప్ప తెలుగు భాష నిలబడదు అనే అభిప్రాయం వ్యక్తం చేస్తూ, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం, అక్కడ కేంద్రం కూడా తెలుగుభాషను ప్రాచీన భాషగా గుర్తింపు ఇచ్చే విధంగా ఒత్తిడి తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నాను. అయితే మీ ద్వారా హౌజ్‌కు రెండు, మూడు విషయాలు చెప్పదలచుకున్నాను. మనం ఇక్కడ మూడవ తరగతి నుండే తెలుగును మాధ్యమ భాషగా చేయాలని, తెలుగును ప్రాచీన భాషగా గుర్తించాలని ఇక్కడ కూర్చొన్న అందరూ చెపుతున్నారు. ఇది ఎట్లా ఉందంటే, మన ఇంటిలో నుండి ఎవరూ భగత్‌సింగ్ కావద్దు, ఉరి ఎక్కొద్దు, ప్రక్క ఇంటి నుండి భగత్‌సింగ్ కావాలి, వాడే ఉరి ఎక్కాలి అన్నట్లుగా ఉంది. మనం ఇక్కడ ఈ తీర్మానం ప్రవేశపెడుతున్నాము, కాని మన పిల్లలు మాత్రం ఐఏఎస్‌లు కావాలి, అమెరికాకు వెళ్లాలి, కంప్యూటర్ యుగంలోకి ప్రవేశించాలి. కాబట్టి శాసనసభ్యులందరూ ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇంటికిపోయిన తరువాత మనం మన పిల్లలు, మనమలు, మనవరాళ్లతో మాట్లాడితే, దీనిని చూసి నవ్వుతారు. ఈనాడు ఆంగ్లభాష విషయంలో ఎంతో వెనుకబడిపోయామని చెప్పి రష్యా, చైనా వాళ్లు ఇంగ్లీష్ మీడియం స్కూళ్లు స్టార్ట్ చేశారు. రాబోయే 20 సంవత్సరాలు మొత్తం ప్రపంచాన్నే టేకోవర్ చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మన దేశంలో కూడా బీహార్ ఈ విషయంలో పూర్తిగా వెనుకబడి ఉంది. కాబట్టి వారు కూడా ఇంగ్లీష్ స్కూల్స్ స్టార్ట్ చేస్తున్నారు. అయితే మన రాష్ట్రంలో డ్యూయల్ పాలసీ అమలు చేస్తున్నాము. రూరల్ ఆంధ్రప్రదేశ్‌లోనేమో పూర్తిగా తెలుగు మీడియంలో విద్య నేర్పుతూ, అర్బన్ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇంగ్లీష్ మీడియం స్కూళ్లు పెడుతున్నారు. దీని వల్ల ఏమవుతున్నదంటే, ఊర్ల నుండి వచ్చిన వారు కేవలం చప్రాసీ, వార్డు బాయ్ ఉద్యోగాలకే పరిమితమవుతూ, ఇంగ్లీష్ మీడియంలో చదివిన వారు దేశాన్ని పరిపాలించమని చెప్పడం మంచిది కాదు. కామ్రేడ్ నోములనర్సింహయ్యగారు చెప్పారు తెలుగు భాష గురించి. ఒకవేళ సీతారాం ఏచూరి కనుక కేవలం తెలుగు భాషనే నేర్చుకుని, మాట్లాడి ఉంటే, సిపిఎం పార్టీ స్పోక్స్ పర్సన్ అయ్యేవాడా? ఇక్కడే ఉండేటోడు. వెంకయ్యనాయుడు కేవలం తెలుగు భాషనే నేర్చుకుని ఉండి ఉంటే ఆయన కూడా ఇక్కడే ఉండే వాడు, కేంద్రంలో ఉండకపోతుండే. అదే విధంగా జైపాల్‌రెడ్డి కూడా. కాబట్టి రూరల్ ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇంగ్లీష్‌ను బోధనా భాషను అమలు చేయండి. అదే సమయంలో తెలుగుభాషను ప్రాచీన భాషగా కేంద్రం గుర్తించే విధంగా చర్యలు తీసుకోవలసిన బాధ్యత అందరి మీద ఉంది......

మిస్టర్ స్పీకర్ : మీరు మీ అభిప్రాయం వ్యక్తం చేశారు. కూర్చోండి....

శ్రీ కొమిరెడ్డి రాములు : కాబట్టి అధ్యక్షా, ఈ తీర్మానానికి మద్ధతు తెలుపుతూ, తప్పనిసరిగా రూరల్ ఆంధ్రప్రదేశ్‌లోని స్కూళ్లో కూడా ఇంగ్లీష్ భాషను బోధించేందుకు ఏర్పాట్లు చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే, ప్రభుత్వం ఏమో తెలుగును ప్రాచీన భాషగా గుర్తించేందుకు తీర్మానాన్ని సభ ముందు ఉంచింది. రాములుగారేమో ఊరంతా ఒక దార్లైతే ఉలిపి కట్టెది ఒక దారన్నట్లు ఈయనది మరో పద్ధతి అన్నట్లుగా సీతారాం ఏచూరి మీద, జైపాల్‌రెడ్డి మీద పడుతున్నారు. నేను అనేది ఏమిటంటే, సుప్రీంకోర్టు న్యాయవాది, నా సహచర న్యాయవాది అయిన రాములుగారిని కాస్త ఆలోచించి మాట్లాడమని చెపుతున్నాను. వారు చెప్పినవన్నీ అవసరం లేదనేది నా అభిప్రాయం.

శ్రీమతి ఎస్.స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, మనిషి...మనిషితో మాట్లాడాలంటే భాష ఉండాలి. ఒక జాతి ఉందంటే, దానికి భాష తప్పకుండా ఉంటుంది. భాష అనేది ఆ జాతి సజీవ సంస్కృతికి దర్పణం. ఇంకా చెప్పాలంటే అది ఆ జాతి పతాకం కూడ. అధ్యక్షా, ఎంతో పురాతనమైన జాతి మనది. అటువంటి తెలుగు భాష జాతీయతపై ఈనాడు మీమాంస ఏర్పడటం ఎంతో విచారకరం. ఇంకా చెప్పాలంటే ప్రాచీన భాషగా తెలుగు భాష గుర్తింపు కోసం ఈనాడు పోరాటం చేయవలసి రావడం ఎంతో దయనీయం. క్రీస్తు పూర్వం కొన్ని వందల ఏళ్ల క్రితమే మగథ రాజ్యాన్ని తెలుగువారైన శాతవాహనులు పరిపాలించారు. రామాయణ, మహాభారతాల కంటే పూర్వం నుండే తెలుగు జాతి అవతరించింది. క్రీస్తుపూర్వం నుండే తెలుగు భాష వాడుకలో ఉందనడానికి ప్రత్యక్ష నిదర్శనం అప్పుడు రాజులు ముద్రించిన నాణాలు. భారత పురావస్తు శాఖ కూడా తన పరిశోధనలో ఈ విషయం నిర్ధారించింది. కొత్తూరు శిలా శాసనం రెండవ శతాబ్దానికి చెందినదిగా పురావస్తు శాఖ వెల్లడించింది. ఆ శాసనంలో తంబయ్యదానం అనే తెలుగు పదం స్పష్టంగా లిఖించబడింది. తెలుగు భాష ప్రాచీన భాష అని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అధ్యక్షా, వేమన దగ్గర నుంచి శ్రీ శ్రీ ....జాషువా వరకు చేసిన కావ్యసృష్టి ఏ క్లాసిక్ ప్రమాణాలకూ తీసిపోవు. చరిత్రను తిరగవేస్తే, కవిత్రయం యొక్క మహాభారతం, శ్రీకృష్ణ దేవరాయుల ఆముక్తమాల్యద, గురజాడ వారి కన్యాశుల్కం ఈ విధంగా ఎన్నో ప్రబంధనలూ, రచనలూ అన్నీ క్లాసిక్సే ! 50 ఏళ్ల క్రితమే మన తెలుగు భాష మీద నేలటూరి, మల్లంపలి, చిలుకూరి, ఖండవల్లిలో చేసిన పరిశోధనలు తెలుగు భాష ప్రాచీనత్వానికి ప్రత్యక్ష సాక్ష్యాలు. ప్రాచీన భాషగా గుర్తింపు పొందడానికి కావలసిన ఆధారాలన్నీ తెలుగు భాషకు ఉన్నాయి. 2000 ఏళ్ల చరిత్ర కల్గిన తెలుగు భాష ఔన్నత్యాన్ని మరెవరో కొత్తగా గుర్తించాల్సిన అవసరం లేదు. అయితే, మన భాష ఔన్నత్యాన్ని గూర్చి మరెవరో ప్రశ్నించి అడ్డు తగులుతుంటే మౌనంగా చూస్తూ ఉండటం జన్మనిచ్చిన తల్లికే ద్రోహం చేసినట్లౌతుంది. ఇప్పటికైనా తెలుగు జాతి అంతా ఏకత్రాటిపై ముక్త కంఠంతో మన భాష ప్రాచీనత్వాన్ని పరిరక్షించడానికి ఉద్యమించికపోతే మున్ముందు మన జాతి ఔన్నత్యమే ప్రశ్నార్థకమయ్యే ప్రమాదముంది. ఇప్పటికైనా అంతా మేల్కొనాలి. ఇంగ్లీషు అవసరమే, కానీ తెలుగు కూడా అంతకన్నా ఎక్కువ అవసరమన్న విషయం గుర్తించాలి. ఈ విషయంలో అంతా రాజకీయ విభేదాలు విడనాడాలి. తమిళలూ, కన్నడులులా మనమంతా మేల్కొనాలి.

ప్రాచీన భాషగా తెలుగు గుర్తింపు విషయమై భాషా సంఘం చేసిన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు వెంటనే స్పందించి తీర్మానంపై ప్రతిపాదనకు తన సంసిద్ధత వ్యక్తం చేయడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం. తెలుగు భాషా సంఘం కూడా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. రెండవ జాతీయ భాషగా తెలుగు భాషను గుర్తించాలి. " తెలుగు జాతి మనది నిండుగ వెలుగు జాతి మనదీ " అని ప్రతి తెలుగువాడి గుండె నినదించే రోజు ముఖ్యమంత్రిగారి కృషితో త్వరలోనే వస్తుందని ఆశిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని ఈ సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇప్పుడు బడ్జెట్‌పైన జనరల్ డిస్‌కషన్. నాగం జనార్దనరెడ్డిగారు మొదలుపెడతారు.

మ.1.00

మిస్టర్ స్పీకర్ : జనార్దన రెడ్డి గారూ, బడ్జెట్ మీద డిస్‌కషను స్టార్టు చేయండి. ఈ రోజు పూర్తి కాకపోతే రేపు కంటిన్యూ చేద్దురు గాని.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీ ద్వారా మా అభిప్రాయాలు చెప్పాము. ముఖ్యమంత్రి గారున్నారు. వారు ఏ విధంగా కేంద్రం పైన వత్తిడి తెస్తారు? తెలుగును ప్రాచీన భాషగా గుర్తించడానికి ఏ విధంగా కృషి చేస్తారు? మేము పూర్తిగా సహకరిస్తామని చెప్పాము. అవసరమైతే ఆల్ పార్టీలు మరియు రాష్ట్రంలో ఉద్యమంలో భాగస్వాములైన వాళ్లు రావడానికి సిద్ధంగా ఉన్నారు. తీర్మానం పాస్ చేశాము. దీనిని ఏ విధంగా సాధించుకుంటాము? రాష్ట్రంలో ప్రజలు వాచ్ చేస్తున్నారు, ఈ రోజు అసెంబ్లీలో చర్చకు వస్తుందని, ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారు. ఏ విధంగా చొరవ తీసుకుంటారు? ఢిల్లీ వెడదామా లేక మీరే సాధిస్తారా? ఎట్లా చేస్తారని అడుగుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, పెద్దలు సత్యనారాయణ రావు గారి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేయడం జరిగింది. వారు అన్ని కోణాల నుంచి ఆలోచన చేసి, to achieve the result, what strategy has to be decided, దానిని చూడటం కోసం టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేయడం జరిగింది and in accordance with the advise of this Task Force Committee, we will go ahead. అన్ని విషయాలూ కూలంకషంగా పరిశీలన చేసి, ఏం చేయాలో అనేది ప్రభుత్వం చేస్తుంది. ప్రతిపక్షాల అవసరం ఉందనుకుంటే తప్పకుండా ఆ కార్యక్రమం కూడా చేద్దాము. Let the Task Force Committee decide the issue.

## 2006-07సం.పు ఆదాయ,వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ

(మొదటిరోజు)

మిస్టర్ స్పీకర్ : జనార్దన రెడ్డి గారూ, ఇప్పుడు ఒంటిగంట అయింది. ప్రతి పార్టీకి ప్రపోర్షనేట్‌గా సమయం కేటాయించడం జరిగింది. మీరు స్టార్టు చేయండి. పూర్తి కాకపోతే, tomorrow you can continue.

డా. ఎన్. జనార్దన రెడ్డి : మినిమం రెండు, రెండున్నర గంటలు కావాలి సార్.

మిస్టర్ స్పీకర్ : జనరల్‌గా డిస్కషనుకు 10 గంటలు కేటాయించడం జరిగింది. ఈ 10 గంటలలో 2 గం.50 నిమిషాలు కాంగ్రెసుకు; 2 గంటలు తెలుగుదేశం పార్టీ వారికి, 1.10 గం.లు టిఆర్ఎస్ వారికి; 1 గంట సిపిఎం వారికి, ఎంఐఎం 30 నిముషాలు, బిజెపికి 20 నిముషాలు , జనతా పార్టీ వారికి 20 నిముషాలు, బిఎస్‌పి వారికి 15 నిముషాలు, ఎస్‌పి వారికి 15 నిమిషాలు, సిపిఐ కి కూడా సేమ్ టైమ్, ఇండిపెండెంట్సుకి 20 నిముషాలు మొత్తం 10 గంటలు. చర్చ తర్వాత the Minister for Finance has to reply, therefore, I request you to kindly finish speech within the scope of the time allocated to your party. మీరు ఇనీషియేట్ చేస్తున్నారు, తర్వాత వైండింగ్ అప్ ఉంటుంది. ఆ విధంగా మీరు ఎలొకేట్ చేసుకోండి.

డా. ఎన్. జనార్దన రెడ్డి : గతంలో ప్రిసిడెంట్సు ఉన్నాయి సార్. కాస్త అటూ ఇటూగా పొండి సార్.

రోశయ్య గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటు అంకెలు చూడటానికి లంకె బిందెల మాదిరిగా బాగున్నాయి. 1994 ఫిబ్రవరి 21న ఇదే రాష్ట్ర విధాన సభలో ఆర్థిక మంత్రి రోశయ్య గారు అన్న మాటలు జ్ఞాపకం చేసుకుంటే, " భగవంతుడు నాకు బట్టతల ఇచ్చాడు గాని అల్లావుద్దీన్ అద్భుత దీపం ఇవ్వలేదు. భగవంతుడు ఇంకా ఎక్కువ దయ చూపి, ఒక మినీ అల్లావుద్దీన్ అద్భుత దీపాన్ని అనుగ్రహించి ఉంటే, ఈ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో మేలు చేసేవాడిని " అని ఆ రోజు అసెంబ్లీలో చెప్పడం జరిగింది. ఈ కేటాయింపులు చూస్తే చిన్న దీపం ఏదో సంపాదించినట్లున్నారు. చాలా ఆదర్శంగా ఉంది బడ్జెటు. రోశయ్య గారు మాటల గారడీతో అంకెల గారడీ కూడా చేస్తున్నారు.

వారి అంకెల గారడీ బంగారం. ఖర్చు విషయం పరిశీలిస్తే చతికిలబడినట్లు విశదం అవుతోంది. ఖర్చు విషయానికి వస్తే 2003-04లో బడ్జెట్ ఎస్టిమేట్ రూ.43,480 కోట్లు ఉంటే యాక్చ్యువల్‌గా ఖర్చు చేసింది రూ.48,855 కోట్లు. అంటే రూ.5375 కోట్లు అధికంగా ఖర్చు చేయడం జరిగింది. 2004-05లో ఈ ప్రభుత్వం రూ.51,142 కోట్లు బడ్జెట్ ఎస్టిమేట్ ఉంటే, రూ.45,747 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రూ.5395 కోట్లు తక్కువ ఖర్చు చేశారు. 2005-06లో రూ.55,331 కోట్లు బడ్జెట్ ఎస్టిమేట్ ఉంటే ఈ నాడు అది రివైజ్డ్ ఎస్టిమేట్ రూ.49,624 కోట్లకు కుదించారు. అంటే రూ.5707 కోట్లు తక్కువ చూపిస్తున్నారు. యాక్చ్యువల్‌కి వస్తే ఏ విధంగా ఉంటుందో చూడాలి.

రోశయ్య గారి మాయాజాలం. మీరిచ్చిన సర్క్యులర్‌లో మెమో 44/A/22/A1, BGJ 2005 తేది 9-1-06లో చూస్తే, దీనిలో in respect of other detailed heads under non-plan other than the issues mentioned above, the Director of Treasuries & Accounts, Pay & Accounts officer and the Director of Works & Accounts is authorised only 10% of the provisions in BE 2005-06. అంటే పూర్తిగా కోత విధించడం జరిగిందని చెప్పి మనవి చేస్తున్నాను. అది కూడా ఎక్కువ పేదలకు సంబంధించిన, సంక్షేమానికి సంబంధించింది రిలీజు చేయలేదని మనవి చేస్తున్నాను. సంక్షేమంలో ప్రస్తావిస్తాను. ఓవర్‌డ్రాఫ్ట్ లేదని గట్టిగా చెబుతున్నారు రోశయ్య గారు ఈ రోజు. అసలు ఖర్చు కాకపోతే ఓవర్ డ్రాఫ్టు అవసరం ఏం వస్తుంది? వేస్ అండ్ మీన్స్ అవసరం ఏం వస్తుందని రోశయ్య గారిని అడుగుతున్నాను.

రెవెన్యూ డెఫిసిట్ తగ్గించాము అంటున్నారు. బడ్జెట్ అంచనా ప్రకారం రూ.905 కోట్లు తగ్గించామంటున్నారు. 2000-01లో ఆనాడు మేము మీడియం టెర్మ్ ఫిస్కల్ పోలసీ ఒక పద్ధతి ఆచరించడం వల్ల రెవెన్యూ డెఫిసిట్ ఈ రోజుకు సర్‌ప్లస్ అయి వుండాలి. 2006-07 కే. కాని ఒక సంవత్సరం పొడిగించారు. అదే డెఫిసిట్ అలాగే ఉంది. కొనసాగుతోంది. అయినా ఒక వాస్తవాన్ని మీరు గుర్తిస్తారని అనుకుంటున్నాను రోశయ్య గారూ.

2003-04లో రూ.7450 కోట్లు ఫిస్కల్ డెఫిసిట్ ఉంటే రూ.8147 కోట్లకు అది పెరిగింది. అప్పులు క్లియర్‌గా పెరిగినట్లు స్పష్టం అవుతోంది. ఇది అర్థం కాదా?

యాన్యువల్ ప్లాను ఒక మారు చూడమని రోశయ్య గారిని విజ్ఞప్తి చేస్తున్నాను. 2003-04లో రూ.10,970 కోట్లు ఉంటే యాక్చ్యువల్ రూ.10,776 కోట్లు. రూ.194 కోట్లు తగ్గింది. 2004-05లో రూ.13,291 కోట్ల బడ్జెటు ఎస్టిమేట్ ఉంటే కేవలం రూ.11,456 కోట్లు మాత్రమే ఖర్చు చేసి, రూ.1835 కోట్లు తక్కువ ఖర్చు చేశారు. 2005-06 లో బడ్జెటు ఎస్టిమేట్ రూ.15,650 కోట్లు ఉంటే రివైజ్డ్ ఎస్టిమేట్ రూ.13,530 కోట్లు. అంటే రూ.2,120 కోట్లు తక్కువ చేశారు. అదే విధంగా 2006-07 లో రూ.9,551 కోట్లు చూపించారు. అది మీ చేతిలో ఏమవుతుందో మరి యాన్యువల్ ప్లాన్ ఖర్చు చేశాక గాని తెలియదు.

అధ్యక్షా, ఈనాడు ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అంటున్నారు. వ్యవసాయం మీద 2 శాతం తగ్గింది. పవర్ మీద 3 శాతం తగ్గింది. రూరల్ డెవలప్‌మెంట్ 2 శాతం, ట్రాన్సుపోర్టు 2 శాతం, మెడికల్ అండ్ హెల్త్ 2 శాతం, ఎడ్యుకేషన్ 3 శాతం, సోషల్ సెక్యూరిటీ 1 శాతం తగ్గింది.
మ.1.10

ఈ విధంగా ఈ ప్రభుత్వం ఏ సెక్టారుకు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, సోషల్ సెక్యూరిటీ గాని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుంది . మా ప్రభుత్వం ఉన్నపుడు రుణాంధ్రప్రదేశ్ అని కేకలు వేసిన రోశయ్యగారు 9 సంవత్సరాలలో రు . 40 వేల కోట్ల అప్పుతెస్తే ఈ రెండు సంవత్సరాలలో రు . 16 వేల

కోట్లు సంవత్సరానికి రు . 8 వేల కోట్లు ఇప్పుడు ఖర్చుచేస్తున్నారు . ఈ అప్పు చేయడానికి ఏ ప్రయత్నం చేయలేదు . ఓపెన్‌మార్కెట్ లోన్స్, కేంద్రప్రభుత్వం నుండి తెచ్చిన అప్పులు, స్మాల్ సేవింగ్స్, పోస్టాఫీసులో జమ చేసుకున్న డబ్బు తప్ప ఒక అదనపు వనరు, అదనపు ప్రాజెక్టు గానీ ఈ తెచ్చిన అప్పులలో సాధించగలిగారా చెప్పాలని కోరుతున్నాను . మొట్టమొదట అర్బన్ డెవలప్‌మెంట్‌కు రు . 1385 కోట్లు తెస్తామని అన్నారు . అది మునిసిపాలిటీ పద్దులలో చర్చిస్తాను . ఆస్ట్రియా ప్రభుత్వం నుండి వేల కోట్లు తెస్తామని అన్నారు . బ్యాంకుల నుండి కోట్లు తెస్తామని అన్నారు . రోశయ్యగారు ఎన్నికోట్లు తెచ్చారో చెప్పాలని కోరుతున్నాను .

మా సమయంలో ఎక్స్‌టర్నల్ ఎయిడ్ ప్రాజెక్టులు తెచ్చాము . ఇవన్నీ విద్య, వైద్యం, ఇరిగేషన్, వెలుగు, ఇంద్రిరాక్రాంతి పథకం, అంగన్‌వాడి, రోడ్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వాటికి ఆనాడు మేము డబ్బు తెచ్చాము . రోశయ్యగారు అన్నారు ఈ డబ్బు అంతా పౌడర్లు, స్నోలకు ఖర్చుచేశారని అన్నారు . విద్య, వైద్యం అవసరం లేదా అని అడుగుతున్నాను . హాస్పిటల్స్ ఈ నాడు పనిచేయడంలేదు, చేయకపోతే అది మీ బాధ్యత . వెలుగు ద్వారా పావలా వడ్డీ అంటున్నారు . మేము తెచ్చిన డబ్బు లేకపోతే చేయగలుగుతారా ? అంగన్‌వాడి అంటున్నారు, రోడ్స్ మేము చేసినవే . అది అనుత్పాదకమా ? మీరు ఈ రెండు సంవత్సరాలలో రు . 16 వేల కోట్లు అప్పుతెచ్చారు ? దానిని ఏమిచేశారు ? ఒకసారి ధైర్యం ఉంటే వైట్‌పేపర్ పెట్టమనండి . ఈ 10 వేల కోట్లు దేనిమీద ఖర్చుచేశారో చెప్పండి, పౌడర్లకు, స్నోలకు ఖర్చుచేశారా చెప్పాలని కోరుతున్నాను . అది చెప్పకుండా

( కాంగ్రెస్‌పార్టీ నుండి కల్వకుర్తికి పెట్టాము అని కొందరు గౌరవసభ్యులు అన్నారు )

కల్వకుర్తికి పెట్టామని అంటున్నారు . అది కూడా చెబుతాను . జిఎస్‌డిపి విషయానికి వస్తే వర్షాలు బాగా పడ్డాయి . వ్యవసాయానికి ఎలైడ్ వాటిద్వారా అభివృద్ధి వచ్చింది . అంతేగానీ ఇతర సెక్టారుల ద్వారా ఎలాంటి కంట్రిబ్యూషన్ ఈ జిఎస్‌డిపి కి అందలేదని తెలియజేస్తున్నాను .

సర్వీస్‌ట్యాక్స్ విషయానికి వస్తే దాదాపు 100 ఐటమ్స్ , దేనిని విడిచి పెట్టలేదు . ఏ ఒక్క అంశం వదిలిపెట్టలేదు . మ్యాన్‌పవర్, రిక్రూట్‌మెంట్, టెలిగ్రాఫ్, వీడియో టేప్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, కేబుల్ ఆపరేటర్స్, రిపేర్స్, అవుట్‌డోర్ క్యాటరింగ్ సర్వీసు, బిజినెస్ ఎక్స్‌పెండిచర్, రియల్ ఎస్టేట్, ప్రతిదాని మీద విపరీతంగా ట్యాక్సులు వేస్తున్నారు . స్టేట్, యూనియన్ ఒకేసారి రు . 44 వేల కోట్లు ఎట్లా వచ్చింది అర్థం చేసుకోండి . అక్కడ మీరే వున్నారు, ఇక్కడ మీరే వున్నారు .

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, జనార్థన రెడ్డిగారు చాలా వివరాలు ఇస్తున్నారు . సర్వీస్‌ట్యాక్స్ అనేది మనం విధిస్తున్న ట్యాక్స్ కాదు . కేంద్రప్రభుత్వం వారు రాష్ట్రాలతో , వ్యాట్ కనవర్షన్, జనరల్ సేల్స్‌ట్యాక్స్ నుండి వారు అంగీకరించి చేసుకున్న ఒప్పందం . కేంద్రప్రభుత్వం సర్వీసు ట్యాక్స్ పెడితే, వసూలుచేసిన దాంట్లో మన షేర్ మనకు వస్తుంది . మన రాష్ట్రం గానీ, మిగిలిన రాష్ట్రాలు గానీ అడిగేది

మేజర్ సర్వీసులు మీ దగ్గర పెట్టుకుని ఆదాయం ఇచ్చే మార్గాలు మాకు ఇవ్వండి అంటున్నాము . మన బడ్జెట్‌లో రాష్ట్రప్రభుత్వానికి సంబంధించి ఒక్క రూపాయి కొత్తపన్ను విధించేదానికి ప్రయత్నం చేయలేదు . పెంచే ప్రయత్నం చేయలేదు . కేంద్రప్రభుత్వం విధిస్తున్న సర్వీసు ట్యాక్స్ ఎందుకు వేస్తున్నారు అంటున్నారు . కేంద్రప్రభుత్వం వాటిని మనకు డిస్‌పర్స్ చేసి మన వాటా ఇస్తుంది . వాటా పెంచడానికి మనం చేసే ప్రయత్నం వారు అంగీకరిస్తారు అనుకుంటాను .

డా ఎన్ జనార్ధన రెడ్డి : అధ్యక్షా, కేంద్రప్రభుత్వం వసూలు చేసినదాంట్లో మనకు వాటా రావడంలేదా ? కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది . ఈ రోజు గతంలో పెట్రోలు, డీజిల్ విషయంలో మేము అధికారంలో ఉన్నపుడు ఏమి చెప్పారు . కేంద్రం విధిస్తుంది, మీరు సేల్స్‌ట్యాక్స్ రూపంలో వసూలు చేసుకుంటున్నారు . కానీ ఇప్పుడు పెట్రోలు, డీజిల్ ధరలు వారి ఇష్టం వచ్చినట్లుగా పెంచుతున్నారు, మీరు సేల్స్‌ట్యాక్స్ ఎక్కడికక్కడ వసూలు చేయడంలేదా రోశయ్యా .

శ్రీ కె . వెంకట రెడ్డి (నల్గొండ): మర్యాదలేదా ? ఆ విధంగా సంబోధించవచ్చా ?

డా ఎన్ . జనార్ధన రెడ్డి : నీ దగ్గరకు కూడా వస్తాను వెంకట రెడ్డిగారూ, నోటీసు ఇచ్చి వస్తాను . సరే రోశయ్యగారు అంటున్నాను . అది పొరబాటయితే విత్‌డ్రా చేసుకుంటున్నాను . మళ్లీ ఒక సారి ' రోశయ్యగారు ' ప్రజల మీద వాతలు, మీ హస్తలాఘవం , నైపుణ్యంతో పెట్టారు . కొత్తపన్నులు విధించలేదని అన్నారు . చాలా సంతోషం . మీరు చెప్పినదానికి జోహార్లు . సూటిగా రోశయ్యగారిని అడుగుతున్నాను . 2003 –04 లో రు . 13805 కోట్లు సేల్స్‌ట్యాక్స్ ఉంటే ఈనాడు ఎంతకు వచ్చింది అంటే రు . 23867 కోట్లకు చేరింది . అంటే రు . 10060 కోట్లు అదనంగా ఈ రెండు సంవత్సరాలలో వాతలు పెట్టిన ఘనత ఫైనాన్స్ మినిస్టరు రోశయ్యగారికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలియజేస్తున్నాను . రెండు సంవత్సరాలలో రు . 10 వేల కోట్లు ఏమిచేశారు ? ఎవరెవరి దగ్గర వసూలుచేస్తున్నారు చెప్పండి . ఇందులో మద్యనిషేధం గురించి రోశయ్యగారు గతంలో అపోజిషన్‌లో ఉన్నపుడు ఏమేమి మాట్లాడారు ?

( కాంగ్రెస్‌పార్టీ నుండి అంతరాయం )

ఇది బాగాలేదు సార్. ఇట్లా అయితే మూడు గంటలకు తక్కువ కాకుండా సమయం పడుతుంది . సార్, మద్యనిషేధం కాంగ్రెస్ మ్యానిఫెస్టో మర్చిపోయారు . రోశయ్యగారు వారికి గుర్తు ఉందో లేదోగానీ పత్రికలలో చాలాసార్లు చెప్పినట్లు ఉన్నారు . అంచెలవారీగా మద్యనిషేధం అమలుచేస్తామని అన్నారు . మద్యనిషేధం ద్వారా వసూలుచేస్తున్నారు . 2003 – 04 లో రు . 1914 కోట్లు రాబడి ఉంటే, ఇది టిడిపి మనషుల నోళ్లు చీల్చి గొట్టాలు పెట్టి తాగిస్తున్నారు అని చెప్పారు .

మ.1.20

ఈ రోజు మీరు వడ్డించింది రు.3250 కోట్లు. అదనంగా 2 సంవత్సరాలలో మద్యం మీద రాబడిని ఎక్కువగా పెంచుకున్నారంటే ప్రజలకు ఎక్కడెక్కడ గొట్టాలు పెట్టి త్రాగించి మీరు ఆదాయాన్ని రాబట్టుకున్నారో చెప్పాలని రోశయ్య గారిని మీ ద్వారా అడుగుతున్నాను. మమ్మల్ని ఆ రోజు రోశయ్య గారు విమర్శించారు, మరి ఈ రోజు ఏమి సమాధానం చెబుతారో చెప్పమని తమరి ద్వారా అడుగుతున్నాను. అధ్యక్షా, రోశయ్య గారు నవ్వుతున్నారు, కాని నవ్వితే సరిపోదు, మాకు సరియైన సమాధానం కావాలి.

ఇక సేల్స్ టాక్స్ విషయానికి వస్తే, 2003-04 సంవత్సరంలో రు.9,186 కోట్లు రెవిన్యూ వుంది. ఇప్పుడది రు.15,665 కోట్లకు చేరుకుంది. 2 సంవత్సరాలలో దాదాపు రు.6500 కోట్ల మేరకు సేల్స్ టాక్స్ పెంచారు. అదే విధంగా మీ ప్రభుత్వ మద్యం విధానాన్ని హైకోర్టు తప్పు పట్టింది. నిజంగా అందరు సిగ్గుతో తల వంచుకునే విధంగా ప్రభుత్వ విధానాలు వున్నాయి. ఈనాడు కేంద్ర సహాయం, కేంద్ర వాటా, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం మొత్తం అంతా కలిపి పన్నుల రూపంలో రు.44,331 కోట్ల ఆదాయం వస్తోంది. అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్క వ్యక్తి మీద రు.5000 భారం మోపుతున్నారు. ఇందులో ఎక్కువ భాగం కట్టేది ఎవరు ? పేద ప్రజలు.

ఇది కేవలం ఖద్దరు, గాంధీ టోపీ, చీపురు కట్టలు, మట్టి కుండలు, కుంకుమ, గాజులు తప్ప మరి దేనినీ వదిలి పెట్టడం లేదు. అన్నిటి మీదా టాక్స్ వసూలు చేస్తున్నారు. పేదవారు ఎక్కువగా టాక్స్ కడుతున్నారు. నలుగురు సభ్యులున్న ఒక కుటుంబం మీద రు.20,000 టాక్స్ భారం పడుతోంది. తరువాత నేను సంక్షేమ రంగం విషయం ప్రస్తావిస్తాను, మీరు దానికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. మీరు 90 శాతం జనాభా నుంచి ఈ విధంగా టాక్సులు వసూలు చేస్తూ వుంటే, వారికి నోట్లోకి ముద్ద పోవడం లేదు. మరి అటువంటి ప్రజల సంక్షేమం గురించి ఆలోచించాలి. మన జనాభాలో 84 శాతం మంది ఎస్.సి./ఎస్.టి.,/బి.సి., మైనారిటీ వర్గాల వారు వున్నారు. వారి గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. ధరల పెరుగుదల చూస్తే విపరీతంగా వుంది. రైతు పండించిన పంటలకు ధరల విషయానికొస్తే, అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్నట్లుగా వుంది.

ఈనాడు మార్కెట్‌లో చూస్తే, ఒక్క టొమాటోల ధర మాత్రమే తక్కువగా వుంది కాని, పప్పుదినుసులు, నూనెలు, సబ్బు బిళ్లలు, అగ్గిపెట్టెలు, బీడీ – వీటన్నిటి ధరలూ పెరిగాయి. ప్రతి దాని మీదా టాక్స్ వేసి, ధరల పెరుగుదలకు పరోక్ష కారకులై పేద వర్గాల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలనే చూడండి, ముఖ్యమంత్రి గారు పాద యాత్ర చేసిన సందర్భంలో ' మా ప్రభుత్వం వస్తే, పెట్రోలు, డీజిలు, వంట గ్యాసు ధరలు పెరగవ' ని అన్నారు. మరి కనీసం మీరు పెంచుతున్న పన్నులైనా తగ్గిస్తారా అని ముఖ్యమంత్రి గారికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు రేషన్ షాపుల్లో కిరసనాయలు దొరకడం లేదు. గ్యాస్ కూడా దొరకని పరిస్థితి వచ్చింది. చక్కెర దొరకని పరిస్థితి వచ్చింది. ప్రతి వస్తువు ధరకూ రెక్కలు వచ్చేసాయి, అందుబాటులో వుండడం లేదు.

ఇక సంక్షేమ రంగానికి వస్తే, ఆ రంగం చాలా నిర్లక్ష్యానికి గురవుతోంది. రాష్ట్ర మొత్తం జనాభాలో షెడ్యూల్డు కులాలు, తెగలు, మైనారిటీలు, బి.సి.లు 84 శాతం మంది వున్నారు. అయినా వారికి న్యాయంగా, సామాజికంగా రావలసిన వాటా లభించడం లేదు. ప్రభుత్వం వారిని సామాజికంగా అణగదొక్కుతోంది. దాదాపు ఈ 2 సంవత్సరాలలో రు.10,000 కోట్లు ప్రజల మీద భారం వేసి, ఒక కుటుంబం మీద రు.20000 భారం వేసి వసూలు చేస్తున్నపుడు, అదే రీతిలో ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ వర్గాల వారి సంక్షేమాన్ని గురించి పట్టించుకోవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద వుంది. ఆ విషయం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. సమాజంలో వ్యత్యాసాలు పెరిగిపోతున్నాయి. సంపన్నులు మరింత సంపన్నులై పోతున్నారు, పేదవారు మరింత పేదలైపోతున్నారు. అందువల్ల అణగారిన వర్గాల వారిని ఆదుకోవలసిన అవసరం వుంది. దానికి ప్రభుత్వం సిద్ధం కావాలి. మరి వారికి నిధుల కేటాయింపులను అరకొరగా పెంచారు. ఈ రోజు ఈ బడ్జెట్‌లో అన్ని రంగాలకు పెంచుతున్నట్లు గానే సంక్షేమ రంగానికి కేటాయింపులను పెంచాల్సి వుండగా, మీరు తగ్గిస్తున్నారు.

అట్లాగే కేటాయించే నిధులను కూడా సక్రమంగా ఖర్చు పెట్టడం లేదు. 2006-07 సంవత్సరంలో రు.63,527.74 కోట్లకు బడ్జెట్ పెంచారు. మరి మన రాష్ట్ర జనాభాలో 84 శాతంగా వున్న ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ వర్గాలకు రు.2670.68 కోట్లకు మాత్రమే పెంచారు. అంటే కేవలం 3.62 శాతం మాత్రమే. పెరుగుతున్న జనాభాను, ధరల సూచిని పరిగణనలోకి తీసుకున్నట్లయితే వారికి పెంచింది ఏమీ లేనట్లే. మరి గతంలోవున్న అనుభవం చూస్తే, సంక్షేమ రంగంలో 2005-06 సంవత్సరంలో ప్రణాళిక క్రింద రు.116.56 కోట్లు కత్తెర విధించారు. ఎస్.సి.లకు సంబంధించిన స్పెషల్ కంపోనెంట్ ప్లాన్ నిధులు, ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులను నియోజక వర్గ అభివృద్ధి నిధులుగా మారుస్తూ జి.ఒ.లు విడుదల చేస్తుంటె, ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి ? ఎందుకు అట్లా చేసారు ?

శాసన సభ్యులకు నియోజక వర్గాల అభివృద్ధికి నిధులను ఇవ్వమంటే సామాజిక వర్గాల వారికి అందవలసిన డబ్బులను జి.ఒ. నెం.26 ద్వారా మార్చేసారు. మీకు ఆ జి.ఒ. కాపీలను పంపుతాను. ఈ ప్రభుత్వం సెపరేట్‌గా నిధులను ఇస్తోందని అనుకున్నాను. దొడ్డిదారిన ఈ జి.ఒ. విడుదలయింది. మా ప్రభుత్వ హయాంలో మేము అన్ని జి.ఒ.లనూ ఇంటర్నెట్‌లో పెట్టే వారము. కాని ఈ ప్రభుత్వంలో అసలు ట్రాన్స్‌పరెన్సీ లేకుండా పోయింది. మరి మన గౌరవ ముఖ్యమంత్రి గారేమో మొట్టమొదటిసారిగా సమాచార హక్కును కల్పించాము, మీకు ఎటువంటి సమాచారం కావాలన్నా పొందవచ్చుని అంటారు. కాని శాసన సభ్యులమైన మాకే ఏమి జరుగుతోందో తెలియడం లేదు. మేము ఈ ప్రభుత్వంలో సమాచారం పొందలేని దౌర్భాగ్య పరిస్థితులలో వున్నామని తమద్వారా సభకు, గౌరవ సభ్యులకూ తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఇందులో క్లియర్‌గా చెప్పారు. The amount sanctioned above shall be debited to 5,475 MH 789 Special Component Plan for SC State Plan, Assembly Constituency Development Programme, 310/312 other grant-in-aid.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మీరు ఆ నిధులను ఉపయోగించుకుంటున్నారా లేక రిజక్ట్ చేస్తున్నారా అనేది ముందర చెప్పండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : నేను తరువాత చెబుతాను, ముందు మీరు ఈ జి.ఒ.లను చూసిన తరువాత మాట్లాడండి. అదే విధంగా కేంద్రం నుంచి రావలసిన నిధులను రాబట్టడంలో కూడా ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోంది. 2005-06 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి స్కాలర్‌షిప్‌ల కోసం మనకు రు.170 కోట్లు రావలసి వుండగా ఇప్పటి వరకూ కేవలం రు.31.70 కోట్లు మాత్రమే వచ్చింది, ఇంకా రు.143.30 కోట్లు రావలసి వుంది. ఎందుకింత నిర్లక్ష్యం ? ఆ నిధులు ఇతర రాష్ట్రాలకు తరలించేసారు. వీరి నిర్లక్ష్య ఫలితంగా ఇతర రాష్ట్రాలకు నిధులు మళ్లిపోతే మరి మన రాష్ట్రంలో వున్న ఎస్.సి. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఎట్లా ఇస్తారని సూటిగా అడుగుతున్నాను.

మ.1.30

ఈ ప్రభుత్వం షెడ్యూలు కులాల సంక్షేమం కోసం పోయిన సంవత్సరం 2004-05లో రు.910.33 కోట్లు పెట్టారు. ఖర్చు చేసింది రు.744.55 కోట్లు. దాదాపు రు.165.78 కోట్లు తగ్గించారు. ఎస్.సిలకు కేటాయించిన బడ్జట్‌ని రు.910 కోట్లు ఎస్టిమేట్‌లో చూపించారు. రు.744 కోట్లు ఖర్చు చేశారు. రు.165 కోట్లకు చేశారంటే ఈనాడు వారికి ఎస్.సిల మీద ఉన్న ప్రేమ అర్థమవుతోంది. ఈ సంవత్సరం 2005-06లో రు.1,020.09 కోట్లు పెడితే, రివైజ్డ్ ఎస్టిమేట్ క్రింద చూపించింది రు.915 కోట్లు. దాదాపు రు.104 కోట్లు ఈ సంవత్సరం తగ్గించారు. 2006-07లో అంటే ఇప్పటి బడ్జట్‌లో 1553 కోట్లు అన్నారు. నిజంగా రోశయ్యగారు చాలా లిబరల్‌గా గతంలో తగ్గించింది ఇప్పుడు పెట్టారని అనుకున్నాను. దానిలోచూస్తే, గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ల స్థలాలకు కేటాయించింది రు.400 కోట్లు. పట్టణ ప్రాంతాలలో రు.100 కోట్లు అంటే, రు.500 కోట్లు కేవలం ఇళ్ల స్థలాల కోసం. ఇళ్ల స్థలాల కోసం ఈడబ్బు ఎంత ఖర్చు పెడతారు. ఇది కేవలం కంటి దుడుపు కోసం ఎస్.సిలకు చూపించినట్లు, అధిక మొత్తం చూపించి మోసం చేయడం కాదాఅని సూటిగా అడుగుతున్నాను.

పోస్ట్ మ్యాట్రిక్ స్కాలర్‌షిప్స్ గురించి, షెడ్యూలు కులాల విద్యార్థుల కోసం 2005-06లో రు.309.2 కోట్లు కేటాయించారు. ఇప్పటివరకు ఇచ్చింది రు.132.48 కోట్లు, విడుదల చేయవలసినది రు.176.54 కోట్లు. ఎప్పుడు చేస్తారు? ఇంకా 20 రోజులు మాత్రమే ఉంది. చేయకపోతే పోయినట్లే. ఇప్పటికి రు.143 కోట్లు ఇతర రాష్ట్రాల సాంఘిక సంక్షేమ పద్దులకు మళ్లించారు. ట్యూషన్ ఫీజు ఎస్.సిలకు ఇంతవరకూ చెల్లించలేదు. ప్రస్తుతం ఈ విషయంలోచాలా తీవ్రమైన పరిస్థితి ఉంది. రు.140 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి రాబట్టాలి. వీరైనా చెల్లించవలసిందిగా కోరుతున్నాను.

పరీక్షా ఫలితాల విషయానికి వచ్చినట్లయితే ఈనాడు ఈ బడ్జట్‌లో రోశయ్యగారు చెప్పారు. మా ప్రభుత్వ హయాంలో ఫలితాలు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయన్నారు. ఇక్కడ సభను తప్పుదోవ పట్టించి ఉన్న

వాస్తవాలను చెప్పలేని పరిస్థితి ఉందంటే ఎలా? 2003-04లో రాష్ట్ర సగటు 84 శాతం ఉంటే ఎస్.సి వెల్ఫేర్ హాస్టల్స్‌లో 85.04 శాతం ఉండింది. ఆ రోజు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు ఎస్.సి హాస్టల్స్‌లో ఫలితాలు 85.04 శాతం ఉంటే, పాఠశాలల్లో 95.30 శాతం ఉత్తీర్ణత సాధించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని మనవిచేస్తున్నాను. ఎస్.టి. వెల్ఫేర్ హాస్టల్స్‌లో 83 శాతం ఆ రోజు ఉత్తీర్ణత ఉంటే 1992-02 శాతం రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఉంది. బి.సి. హాస్టల్స్‌కి సంబంధించి 88.22 శాతం ఉంటే, పాఠశాలలకు సంబంధించి 99.40 శాతం ఉంది. ఈనాడు 2004-05లో రాష్ట్ర సగటు తగ్గిపోయింది 72.42 శాతానికి వచ్చింది. ఎస్.సి హాస్టల్స్‌లో గతంలో 85 శాతం ఉంటే, ఇప్పుడు 74 శాతానికి వచ్చింది. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 95 శాతం అప్పుడు ఉంటే, ఇప్పుడు 91 శాతానికి వచ్చింది ఎస్.సి., ఎస్.టి వెల్ఫేర్ హాస్టల్స్‌లో ఆ రోజు 83 శాతం ఉంటే ఈ రోజు 68 శాతానికి వచ్చింది. ఎస్.సి., విద్యార్థులు 114 మంది రోగాలపాలుబడి హాస్టల్స్‌లో చనిపోతే పలకరించే దిక్కు లేకుండా ఉంది. ఈ రోజు ఎస్.సిల పరిస్థితి దీనంగా ఉంది.

విద్యార్థులు హాస్టల్స్‌కి, స్కూల్స్‌కి వెళ్లాలంటే భయపడుతున్నారు. ఒక విధంగా ఆ భయాన్ని ప్రభుత్వం క్రియేట్ చేస్తోంది. గతంలో ఎస్.సిల ఉత్తీర్ణతా శాతం 92 శాతం ఉంటే ఈనాడు 72 శాతానికి పడిపోయింది. 20 శాతం తగ్గింది. బి.సి. వెల్ఫేర్ హాస్టల్స్‌లో 88 శాతం ఉంటే, 77 శాతానికి పడిపోయింది. రెసిడెన్షియల్ స్కూల్స్‌లోమాత్రం ఆ నాడు 99.40 శాతం ఉంటే, ఈనాడు 99.07 శాతానికి పడిపోయింది. ఈనాడు ఈ విధంగా విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం తగ్గిందని ఒక్కసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వం హాస్టల్స్‌కి, స్కూల్స్‌కి ముఖ్యంగా బి.సి., ఎస్.సి., ఎస్.టి.,లకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులు విద్యను అభ్యసించడంలో, సకాలంలో స్కాలర్‌షిప్స్, భోజన విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

MR. SPEAKER: Now, it is five minutes past 1.30 P.M. Janardhan Reddy garu, tomorrow you can continue. Now, the House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 1.36 P.M to meet again at 8.30 A.M on Wednesday, the 23rd February, 2006.)